గత వారం వెలువడిన ...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 169 పేజీలు : 10+4 వెల : 6.50



పిసిసి చీఫ్ రేవంత్‌తో తీగల కృష్ణారెడ్డి భేటీ 6లో

బిజెపి, జనసేన, టిడిపి కలిసే పోటీ: పవన్ 7లో





# విరిసిన 'ఇండియా'

### 26 పార్టీలతో సమైక్య కూటమి ఆవిర్భావం
### పలువురు సిఎంలు, పార్టీ అధినేతలు సహా బెంగళూరు సమావేశానికి 50 మంది ప్రతినిధులు హాజరు
### తదుపరి భేటీ ముంబయిలో.. వచ్చే సమావేశంలో ప్రధాని అభ్యర్థి ప్రకటన?

**11 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు**

**'ఇండియా'కు ఎప్పుడూ విజయమే: రాహుల్**

ఎన్‌డిఎ ఇండియాను సవాల్ చేయగలదా?: మమత

**విపక్షాలను చూసి బెదరుతున్న మోడీ: ఖర్గే**

**బెంగళూరు, జులై 18:** సార్వత్రిక ఎన్నికల్లో బీజెపికి గుణపాఠం చెప్పేందుకు ఏకంకావాలని పిలుపునిస్తూ బెంగళూరులో సమావేశం అయిన విపక్ష కూటమికి ఇండియా అన్న పేరును ఖరారుచేసారు. భారతజాతీయప్రజాస్వామ్య సమ్మిళిత కూటమి (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూసివ్ అలయెన్స్) అన్న పేరు వచ్చే విధంగా ఇండియా అన్న పేరును ఖరారుచేయడంతో ఇపుడు కూటమికి మరింత ఉత్తేజం వచ్చినట్లయింది. మొత్తం 26 పార్టీలకు చెందిన ≫2

**లోక్‌సభ ఎన్నికలకు అధికార, విపక్ష కూటములు శంఖారావం చేశాయి. 26 విపక్షాలు ఒకచోట చేరి 'ఇండియా'గా ఏర్పడ్డాయి. అదే సమయంలో ఎన్డీయేలోకి జనసేన, అజిత్ ఎన్సీపి, షిండే శివసేనవంటి పార్టీలు చేరడంతో అధికార కూటమి మరింత బలపడింది. బిజెపి నాయకత్వంలో ఎన్డీయేను అధికారం నుంచి తొలగించాలన్నదే 'ఇండియా' లక్ష్యం కాగా, నిరంతరం దేశాభివృద్ధే తమ లక్ష్యమంటూ ప్రధాని మోడీ ఎన్డీయే సమావేశంలో ప్రకటించారు.**

# మెరిసిన ఎన్‌డిఎ

### కుట్రలతో వచ్చిన కూటములన్నీ కాలగర్భంలో కలిసాయి
### 2024లో ఎన్డీఏ ఓటుబ్యాంకు 50%పైగా ఉండాలన్నదే లక్ష్యంగా కదలాలి
### దేశాభివృద్ధి ఏకైక అజెండా

### అవినీతి, కుటుంబ పాలన, బంధుప్రీతి విపక్షాల లక్ష్యం
### కూటమిలోకి జనసేన, షిండే సేన, అజిత్ ఎన్సీపిలు కూడా..
### పేదరికాన్ని పారద్రోలాలంటే ఎన్డీయేకు మాత్రమే సాధ్యం
### ఎన్డీయే కూటమి పక్షాల సమావేశంలో ప్రధాని మోడీ
### 38 పార్టీల నేతలు హాజరు

**న్యూఢిల్లీ,జులై 18:** ప్రతికూల దృక్పథాలతో ఏర్పడిన కూటములు భారత చరిత్రలో మనుగడ సాధించిన దాఖలాలు ఎక్కడా లేవని ప్రధాని నరేంద్రమోడీపేర్కొన్నారు. ఇలాంటిప్రతికూల ఆలోచనలతో వచ్చిన కూటములు నిరంతరం విఫలం అయ్యాయన్నారు. బెంగళూరులో 26 విపక్ష పార్టీల సమావేశం పూర్తయిన వెనువెంటనే ఢిల్లీలో అందుకు ధీటుగా ఏర్పాటయిన జాతీయ ప్రజాస్వామ్యకూటమి(ఎన్డీయే) సమావేశంలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. బంధుప్రీతి, కుటుంబ పాలన, వంశపారంపర్య పాలనా వ్యవస్థలపై ఏర్పడిన పార్టీలపునాదులు కదిలిపోయాయని, భారత రాజకీయాల్లో అదే రుజువయిందని ప్రధానిపేర్కొన్నారు. ఈ వైఖరులు, ధోరణులు దేశానికి ≫2

## దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి
బెంగళూరు భేటీలో 'ఇండియా' తీర్మానం

7లో

## కుటుంబ రాజకీయాలే విపక్ష కూటమి
ఎన్డీయే పక్షాల భేటీలో ప్రధాని మోడీ

# 5 జిల్లాలకు 'రెడ్ అలర్ట్'

### తెలంగాణలో జోరందుకున్న వర్షాలు
### పలు గ్రామాలకు రాకపోకలు బంద్
### సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, నైరుతిరుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల మంగళవారం తెల్లవారు జాము నుండి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. రెండు రోజుల పాటు ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్టైను ప్రకటించింది. ఝార్ఖండ్ దక్షిణ ప్రాంతంపై 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకూ ఉపరితల ఆవర్తనం ఉంది. వీటి ప్రభావంతో నైరుతి రుతు పవనాలు చురుగ్గా కదులుతున్నందు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. దీనికి తగినట్లుగా బుధవారం లోగా బంగాళాఖాతం వాయువ్య ప్రాతంపై గాలులతో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని అంచనా. మరోపక్క ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు చోట్ల జన జీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రహదారులు చెరువులనుతలపించాయి.చెరువులు,కుంటలుసైతంనీటితో కళకళలాడుతున్నాయి. ≫2


మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో జోరుగా వర్షం



# ఆరోగ్యశ్రీ పరిమితి 5లక్షలకు పెంపు

### త్వరలో ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు జారీ
### హరీష్‌రావు ఆధ్వర్యంలో బోర్డు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై18:** ఆరోగ్య శ్రీ సేవలు పరిమితిని సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను రూపొందించి జిల్లాల్లోని లబ్దిదారులకు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా త్వరలో అంజేయనుంది.ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలో ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను రూపొందించి,స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా జిల్లాలోని లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఇందుకు లబ్దిదారుల ఈ-కేవైసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిమ్స్ స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా ఆరోగ్యశ్రీ కేసుల మెడికల్ అడిట్ నిర్వహించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ రోగులకు బయోమెట్రిక్ విధానంతో కొంత ఇబ్బంది ఎదురవుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, ఈ నేపథ్యంలో ఫేస్ రికగ్నైజేషన్ సాఫ్ట్‌వేర్ వినియోగానికి అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా బోర్డు మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించేందుకు డిజిటల్ కార్డుల విధానం తేవాలని బోర్డు నిర్ణయించింది. మరింత నాణ్యంగా డయాలసిస్ సేవలు అందించేందుకు ఆన్‌లైన్ పర్యవేక్షణ జరిపేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, వినియోగించడానికి బోర్డు అనుమతి ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో 3 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం వాటి సంఖ్యను 103కు పెంచింది,. ఫలితంగా డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నియోజకవర్గ కేంద్రంలోని డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. కిడ్నీ బాధితులకు ఇవి వరంగా మారాయి. కరోనా సమయంలో రికార్డు స్థాయిలో 856 బ్లాక్ ఫంగస్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించి,ప్రజల ప్రణాలు కాపాడిన కోటీ ఈఎన్టీ ఆసుపత్రికి రూ.1.30 కోట్లు అదనపు ప్రోత్సాహకం ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు కోటీలోని ఈఎన్టీ ఆసుపత్రిలో ప్రభుత్వం ఉచితంగా ≫2

# కక్ష సాధింపు చర్యలకు బిఆర్ఎస్

### తెలంగాణలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేదు
### గాంధీభవన్‌లో రేవంత్‌ను కలిసిన పొంగులేటి


మంగళవారం గాంధీభవన్‌లో రేవంత్, పొంగులేటి

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త:** కండువాలు మార్చుకున్నాక ఎవరికీ ఎంత భూమి వచ్చిందో బయటపడుతున్నదని బిఆర్ఎస్‌లో వుంటే ఒక న్యాయం వేరే పార్టీకి వెళ్తే మరొక న్యాయమా అంటూ టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. ఖమ్మంలో పొంగులేటటి ఆయన సోదరుడు ప్రసాదరెడ్డికి చెందిన ఎస్ఆర్ గార్డెన్ పడగొట్టాలని చూశారని ఆయన ఆరోపించారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ నేను 20గుంటల భూమి ఎన్ఎస్‌పి ఖబ్జా చేశాననే అంశంలో వాస్తవంలేదని అన్నారు. నాపై బురుదజల్లే ప్రయత్నం చేస్తే న్యాయస్థానం ఆశ్రయిస్తానని హెచ్చరించారు. ఎస్ఆర్ గార్డెన్ కట్టి 13 సంవత్సరాలు అయిందని అపుడు ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. రాజకీయ కక్షసాధింపు చర్యలకు బిఆర్ఎస్ దిగుతుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌పై బి ఆర్ఎస్ విమర్శల దాడి పెరిగిందంటే కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగినట్లే అని ఆయన సూత్రీకరణ చేశారు. తెలంగాణలో కల్వకుంట్ల రాజులు పరిపాలిస్తుండటంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ప్రచార కమిటీ బాధ్యతలు చేపట్టిన తరువాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం గాంధీభవన్‌కు తొలిసారి వచ్చారు. ఈ సందర్భగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొని రావడానికి కష్టపడి పనిచేస్తానని చెప్పారు.తెలంగాణ ప్రజలకు కెసిఆర్ పాలనవల్ల ఒరిగింది ≫2

## కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీ కన్నుమూత



5లో

# గోదావరి కళకళ.. కృష్ణమ్మ వెలవెల!





### తాలిపేరు ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తివేత
### 9వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల
### ఎస్సారెస్పీకి రివర్స్‌పంపింగ్ నిలిపేసిన నీటిపారుదల అధికారులు
### భద్రాచలంలో 16 అడుగుల ఎత్తులో గోదావరి పరుగులు
### నాగార్జున సాగర్‌లో డెడ్‌స్టోరేజిలో నీరు
### మిడ్ మానేరు మినహా అన్ని ప్రాజెక్టులలో ప్రమాద ఘంటికలు

**హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త:** గోదావరి నదికి వరద రావడం ప్రారంభం కావడంతో ఉత్తర తెలంగాణ ప్రజలు సేదతీరుతున్నారు. నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడంతో కృష్ణా గోదావరి నదుల పరివాహక ప్రాంతాలలో ప్రాజెక్టులు నీరులేక కళతప్పినాయి. 2016 నుంచి వరుసగా ప్రతి యేటా ఈ పాటికి ప్రాజెక్టులకు పుష్కలంగా నీరువచ్చి చేరడంతో అవినిండుగా వుండేవి. జులై రెండో వారం వరకు గోదావరి కృష్ణానదులలో నీటి వరద జాడలు కపడలేదు. దీనితో కాళేశ్వరం నుంచి ఎస్సా రెస్పిని రివర్స్ పంపింగ్ ద్వారా నింపేందుకు ప్రభత్వం ప్రయత్నం మొదలు పెట్టింది. ఇపుడు గోదావరిలోకి స్వల్పంగా వరదనీరు రావడం ప్రారంభంకావడంతో నిలిపివేశారు.శ్రీరామ సాగర్ ప్రాజెక్టులోకి 14761 క్యూసెక్కుల వరద ≫2



న్యూఢిల్లీలో మంగళవారం ఎన్డీయే సమావేశానికి వచ్చిన మిత్రులకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# మెరిసిన ఎన్‌డిఎ

≫ ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని వెల్లడించారు. సంకీర్ణ రాజకీయాలకు భారత్‌లో సుదీర్ఘ చరిత్ర ఉందని, అయితే అభివృద్ధి, అధికారపక్షంపై ప్రతికూలత ఆధారంగా ఏర్పడినవి విజయవంతం కాలేదని ప్రధాని పదేపదే విపక్ష కూటమి సదస్సును ఆసరాగాచేసుకుని ప్రసంగించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూలదోసేందుకు కాంగ్రెస్ పార్టీ సంకీర్ణాలను సాకుగా తీసుకున్నదన్నారు. 1990 కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అస్థిరతను పెంపొందించేందుకే సంకీర్ణఆలను తెచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడిచోట కూడా కాంగ్రెస్ కుట్రలుచేసిందని, ప్రాంతీయ సంకీర్ణాలతోప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. ఆసమయంలోనే 1998లో ఎన్‌డిఎ ఆవిర్భవించిందని మోడీ స్పష్టంచేసారు. అధికారనుంచి ఎవరినో బహిష్కరించేందుకు లేదా సస్పెండ్‌చేసేందుకు ఎన్డీయే ఆవిర్భవించలేదని, దేశంలో సుస్థిర పాలన అందించే లక్ష్యంతోనే ఏర్పడిందన్నారు. ఏఒక్కరికోసంమోప్రతిపక్షంగా ఎన్డీయే రాలేదన్నారు. ఎన్డీయే ఆవిర్భావానికి లాల్‌కృష్ణ అధ్వాని, బాలాసాహెబ్, అటల్‌బిహారీ వాజ్‌పేయి వంటివారి అవిరళ కృషివల్లనే ఆవిర్భవించిందన్నారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, రాజ్యాంగ ఉల్లంఘనలకు తావులేని రీతిలో ఎన్‌డిఎ వ్యవహరిస్తున్నదన్నారు. ఎనీఅ్డయేపరంగా నిరంతరం నిర్మాణాత్మక పాలనా వ్యవస్థలపైనే ఆధారపడిందని అన్నారు. ప్రజల సాధికారతకే ఎన్డీయే ముందు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కొన్ని తప్పులు జరిగి ఉండవచ్చుని, అయితే ఎన్డీయే పరంగా ఏనాడూ చెడు సకల్పం, దురాలోచనలతో లేదని ఆయన స్పష్టంచేసారు. ఇపుడు ఇంత హడావిడిగా ప్రతిపక్షాలన్నీ ఒకేచోట చేరడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. దేశంలో పేదరికం నిర్మూలించే లక్ష్యంతోనే ఎన్డీయే పనిచేస్తోందన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీని కూడా చిన్నపార్టీగా పరిగణించలేమని చెప్పిన మోడీ అన్నివర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకువెళ్లిందన్నారు. 2014 ముందువరకూ వంశపారంపర్యపాలన, అవినీతిపాలనతో దేశం ఎంతో నష్టపోయిందన్నారు. ప్రతి ఒక్క పార్టీకి కూడా సొంత దురాశ పెరిగిపోయిందని అందువల్లనే ఇపుడు కూటమి కడుతున్నాయన్నారు. ఎన్డీయే ఫోకస్ మొత్తం దేశం అభివృద్ధిపైనే ఉందని ఆదిశగానే ముందుకు కదిలామన్నారు. ఎన్డీయే పాలనలోనే కోట్లాదిమంది భారతీయులు పేదరికంనుంచి విముక్తిపొందారని అన్నారు. విపక్షాల తప్పులను ప్రశ్నిస్తే మమ్మల్ని విమర్శిస్తారని మోడీ విపక్ష కూటమిని ధనుమాడారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే ఓటుబ్యాంకు వాటా 50శాతానికి పైబడి ఉండాలన్నదిశగా ముందుకు కదలాలని అన్నారు. ఎన్డీయే ఇప్పటికీ నవీనభారతావని అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. దేశంలో సుస్థిరపాలన అందించేందుకే తమకూటమి ఏర్పడిందన్నారు.ముందు దేశం అని, దేశభద్రత ముఖ్యమని, ప్రగతికి తొలిప్రాధాన్యం అని, ప్రజల సాధికారతకే ముందు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అభివృద్ధికారక రాజకీయాలకే ఎన్డీయే కట్టుబడి ఉందనిసానుకూల రాజకీయాలు ఎన్డీయే అజెండా అని ఆయన అన్నారు. ప్రభుత్వాలను వ్యతిరేకించేందుకు తాము ఎప్పుడూ కూడా విదేశీ సహకారం తీసుకోలేదని దేశ అభివృద్ధికి ఎన్నడూ ప్రతిబంధకంకాలేదన్నారు. సుమారు 38కిపైగా రాజకీయ పార్టీలనుంచి హాజరయిన ప్రతినిధులతో జరిగిన ఎన్డీయే కూటమికి సుమారు వందమందివరకూ ప్రతినిధులు హాజరయ్యారు. ఈకూటమిలో ఈసారి జనసేన, ఏక్‌నాథ్‌షిండేవర్గం శివసేన, అజిత్‌పవార్ వర్గంఎన్సీపీలు హాజరుకావడంతోపాటు రామ్‌విలాస్‌పాశ్వాన్ ఎల్జేపి, ఎస్‌బిఎస్‌పి వంటి పార్టీలు కూడావచ్చాయి. బీహార్ మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝీ కూడా హాజరయ్యారు. సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే,తమిళనాడు మాజీ సిఎంఎఐఎడిఎంకెనేత పళనిస్వామి, నాగాలాండ్ సిఎం నైఫ్యూరియోతదితరులు ప్రధాని మోడీకి స్వాగతం పలికారు.

# బఫర్ స్టాక్‌గా 3 లక్షల టన్నుల ఉల్లి

## రేడియేషన్‌తో ఉల్లి లైఫ్‌ను పెంచేందుకు కేంద్రం యత్నం

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** డిమాండ్ పెరిగి, సరఫరా లేని లీన్ సమయంలో ఉల్లి రేట్లు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం మరో 20 శాతం ఉల్లిపాయలను 3 లక్షల టన్నుల మేర బఫర్ స్టాక్‌ను అందుబాటులో ఉంచింది. గత ఏడాదికి సంబంధించి 2.51 లక్షల టన్నుల ఉల్లిని కొనుగోలు చేసి ఇప్పటికే బఫర్ స్టాక్‌ను నిర్వహిస్తోంది. ఈ బఫర్ స్టాక్ ధర స్థిరీకరణ నిధి కింద నిర్వహించబడుతుంది. ఉల్లి పంట దెబ్బతిన్న సమయంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బఫర్ స్టాకును సిద్ధం చేసింది. బఫర్ స్టాక్ కోసం సేకరించిన ఉల్లిపాయ పూర్తిగా రబీ సీజన్‌కు సంబంధించిన పంటగా అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ ఉల్లియాల సాగు దశలో సాగుతోంది. సాధారణంగా రిటైల్ మార్కెట్లలో ఉల్లిపాయల ధరలు 20 రోజుల పాటు డిమాండ్ పెరిగి, సరఫరా తగ్గి ఒత్తిడికి లోనవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఖరీఫ్ పంట మార్కెట్‌లోకి వచ్చేంత వరకూ ఉల్లి ధరలు పెరగడం సర్వసాధారణమని చెబుతున్నారు. మరోపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉల్లిపాయల నిల్వకు సంబంధించి లైఫ్‌ను మరికొంత కాలం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌తో సంప్రదింపులు జరుపుతోంది. పైలెట్ ప్రాతిపదికన మహారాష్ట్రలోని లాసల్గావ్‌లో కోబాల్ట్ నుండి గామా రేడియేషన్‌తో ఉల్లిపాయపై ప్రయోగాలు చేస్తున్నట్లు కేంద్ర అధికారవర్గాలు వెల్లడించాయి.

# కక్ష సాధింపు చర్యలకు బిఆర్ఎస్

≫ ఏమిలేదని అన్నారు. పథకాలు ప్రారంభించడం వదిలివేయడం హామీలు ఇవ్వడం గాలికి వదిలివేయడం తెలంగాణ పాలకుల తీరని ఆయన దుయ్యబట్టారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుంటే కల్వకుంట్ల కుటుంబం ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ దీక్షచేస్తేనే రాష్ట్రం రాలేదని తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ వల్లే దశాబ్దాల కల సాకారం అయిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంను అప్పుల రాష్ట్రంగా మార్చినకెసిఆర్ అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నేతలు అధికార మదంతో మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు.

# ఆరోగ్యశ్రీ పరిమితి 5లక్షలకు పెంపు

≫ నిర్వహిస్తున్నది. ఈ తరహా సేవలను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో కూడా అందుబాటులోకి తేవాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి, సిఎం ఓస్డీ గంగాధర్, డిఎంఈ రమేశ్‌రెడ్డి, డిపిహెచ్ శ్రీనివాస్‌రావు, టీవీపీపి కమిషనర్ అజయ్‌కుమార్,నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# విరిసిన 'ఇండియా'

≫ అధినేతలు, మాజీ సిఎంలు, ప్రస్తుత ముఖ్యమంత్రులు పార్టీ చీఫ్‌లు ఈసమావేశంలో పాల్గొన్నారు. సుమారు 50 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో కూటమి పేరును ఖరారుచేయడంద్వారా తొలి అడుగు పడింది. సార్వత్రిక ఎన్నికలేకాదు ఇక రానున్న ఎన్నికలనుంచి కూడా ఎన్‌డిఎ, ఇండియాలమధ్యనే ప్రధానపోటీ ఉంటుందని కూటమి నేతలుప్రకటించారు. ఇక జరిగే పోరాటం ఎన్డీయే, ఇండియా, మోడీ ఇండియాలమధ్యనే ఉంటుందని, ఆయన సిద్ధాంతాలపై ఇండియా పోరాటంచేస్తుందని, ఇండియా నిరంతరం అన్ని పోరాటాల్లోను విజయం సాధిస్తుందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. మాకుమేం ఈ సమావేశంలో ప్రశ్నించుకుని పునరాలోచన చేసుకున్నామని, ప్రస్తుతం జరిగే పోటీ ప్రతిపక్షం, బిజెపి మధ్యకాదని, దేశంలో రెండు విభిన్న ఆలోచనలపైనే జరుగుతున్నదన్నారు. ఇపుడు నిర్వహించేపోరాటం దేశంకోసం మా వాణిని బలంగా వినిపిస్తామని, అందువల్లనే ఇండియా అన్న పేరును ఖరారుచేసినట్లు రాహుల్ వెల్లడించారు. ఈసందర్భంగా టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ చక్‌దే ఇండియా అంటూ ట్వీట్‌చేసారు. ఎన్‌డిఎ నువ్వు ఇండియాను సవాల్‌చేయగలవా, బిజెపి నువ్వు ఇండియాను సవాల్‌చేయగలవా అంటూ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ట్వీట్‌చేసారు. రెండురోజులపాటు విస్తృతస్థాయి చర్చల అనంతరరీ ఇండియా' పేరును ఖరారుచేసారు. వామపక్ష పార్టీలు అలయన్స్ అన్న పదాన్ని ఫ్రంట్‌గా మార్చాలనిసూచించాయి. కొన్ని పార్టీలయితే ఎన్‌డిఎ పదాలు రాకుండా చూడాలని సూచించాయి. శివసేన యుబిటి చీఫ్ ఉద్ధవ్‌థాకరే ఒకపేరును సూచించారు. ఈపేరులో ప్రతిపక్షం అన్న అర్థం కూడా స్ఫురణకు రాదు. రాహుల్‌గాంధీ చివరకు ఇండియా పేరును సూచించారు. ఆయన సృజనాత్మకతకు అందరూ జేజేలు పలికారు. ఎన్సీపీ నాయకుడు జితేంద్ర అహ్వాద్ రాహుల్ కూటమిపేరును సూచించారని ట్వీట్‌చేసారు. సమావేశం అనంతరం ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తోందని, రాజ్యాంగాన్ని కాలరాస్తోందని, సిబిఐ, ఇడి, విజిలెన్స్ వంటి అన్ని స్వతంత్ర సంస్థలను తన చెప్పుచేతల్లో ఉంచుకుని ప్రతిపక్ష నేతలపై ప్రయోగిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతంప్రమాదక రపరిస్థితిలో ప్రజాస్వామ్యం ఉందని, ఈపరిస్థితినుంచి భారత్‌ను రక్షించేందుకే అందరునేతలు ఒక్కటయ్యామని అన్నారు. ప్రస్తుతం దేశప్రజలను ఎలా రక్షించాలి, దేశాన్ని ఎలా కాపాడుకోవాలన్నదే మాముందున్న తక్షణ కర్తవ్యమని ఖర్గే అన్నారు. ఎవరు ఈ కూటమికి సారథ్యం వహిస్తారన్న అంశంపై ఖర్గే స్పందిస్తూ 11 మందితో సమన్వయకమిటీ ఏర్పాటుచేస్తున్నామని, ముంబయిలో జరిగే ఈసమావేశంలో 11 మంది బృందం ఇచ్చే సిఫారసుల ఆధారంగానే ఇండియా చీఫ్ ఎవరన్నది నిర్ణయిస్తామని ఇండియాకు కన్వీనర్‌ను కూడా నిర్ణయిస్తామని ఇకపై జరిగేవన్నీ చిన్నసమావేశాలే అయినా కీలక సమావేశాలుగా ఉంటాయన్నారు. బెంగాల్ సిఎం మమతా మాట్లాడుతూ మంగళవారం నాటి సమావేశం ఫలవంతంగాను, నిర్మాణాత్మకంగా జరిగిందని, ముంబయిలో జరిగే సమావేశంలో కనీస ఉమ్మడి ప్రణాళికపైచర్చలుంటాయన్నారు. మొదటిరోజు విందు సమావేశంజరిగింద.ఇ కొన్ని అంశాలు మాత్రమే చర్చించగా రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం అయి సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. బిజెపి నిర్వహించేఎన్డీయే సమావేశంపై ఖర్గే మాట్లాడుతూ అంతకుముందు ఎప్పుడూ ఖాతరుచేసేవారుకాదని, ఎప్పుడూ విపక్షం అంటే బెదురే ఉండేది కాదని, ఇపుడు ఎన్డీయే ముక్కలు చెక్కలయింది, ఇపుడు ప్రధాని వారందరినీ ఒక్కటిచేసేందుకు తాపత్రయపడుతున్నారని, దీన్నిబట్టిచూస్తే విపక్షాలంటే ప్రధానికి భయం పట్టుకుందని తెలుస్తోందని అన్నారు. ఎన్డీయే సమావేశానికి హాజరయిన పార్టీలపై స్పందిస్తూ ఆ పార్టీలు ఎక్కడున్నాయో కూడా తెలియదని, రిజిస్టరు అయ్యాయా అన్నది కూడా ఎవ్వరికీ తెలియదని, భారత్‌లో అనేక పార్టీలు కొనసాగుతున్నాయన్న అంశం ఇపుడే ఎన్డీయే భేటీతో తెలిసిందని ఎద్దేవాచేసారు.

## వారం - వర్జ్యం

**19-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పునర్వసు
విదియ రా.01-52; పుష్యమి ఉ.06-46
వర్జ్యం రా.08-58 ల 10-44
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఉంటాయి. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తిని స్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనస్సు:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మకరం:** మొండి బకాయిలు వసూలవు తాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆదాయానికి తగిన ఖర్చులు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మంగళవారం బెంగళూరులో 'ఇండియా' భేటీలో ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, స్టాలిన్, అఖిలేష్ తదితరులు

# 'రెడ్ అలర్ట్'

≫ ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం వల్ల నగరంలోని పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా సింగరేణి గనుల్లో బొగ్గు తీతకు ఆటంకం ఏర్పడింది. భూపాలపల్లి జిల్లాలోని ఉపరితల గని-2, ఉపరితల గని-3లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బొగ్గు తీసే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోగా, అధికారులు నీటిని మోటార్ల సహాయంతో ఎప్పటికప్పుడు బయటకు పంపిస్తున్నారు. మొత్తం భూపాలపల్లి వ్యాప్తంగా 503.8 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలతో తీగల ఒర్రె రోడ్డు తెగిపోవడంతో బెజ్జూర్ రూట్‌లో ఆర్టీసీ బస్‌లు బంద్ అయ్యాయి. కాగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పెద్దపల్లి జిల్లాలో ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో రామగుండం సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. రామగుండం ఏరియాలోని నాలుగు ఓపెన్ కాస్ట్ గనుల్లో మూడు షిఫ్టులకు ఆటంకం కలిగింది. దీనికితోడు ప్రాజెక్టు ఆవరణలో అధిక శాతం బురదతో యంత్రాలు కదలే పరిస్థితి లేకుండ పోయింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో వర్షపు నీరు భారీగా చేరడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే జిల్లాలోని సంగెంలో మత్తడి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపులా పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేసింది. మెండోరా మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు స్వల్ప వరద కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులలోకి వరద వచ్చి చేరుతోంది. దీంతో రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని మళ్లించడాన్ని అధికారులు తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భువనగిరి జిల్లాలో జోరుగా వర్షం పడుతోంది. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు, జిల్లాలోని బిక్కనూరు, దోమకుండ, తడ్వాయి, సదాశివనగర్, బీబీపేట్, మాచారెడ్డి మండలాల్లో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో లో తట్టు ప్రాంతలన్నీ జలమయమయ్యాయి. వర్షం నీరు రోడ్లపై చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బతుకమ్మ కుంట, రుక్మిణకుంట, గాంధీనగర్, అయ్యప్పనగర్ కాలనీల్లో వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చి చేరడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద నీటితో గోదావరి నీటి మట్టం పెరుగుతోంది. సోమవారం వరకూ 13 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం మంగళవారం నాటికి 16 అడుగుల వద్దకు చేరి ప్రవహిస్తోంది. గోదావరి ఎగువన ఉన్న చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతంలో ఉన్న చత్తీస్‌ఘడ్ నుండి వరద నీరు వచ్చి తాలిపేరు ప్రాజెక్టులోకి చేరుతున్నాయి. ప్రాజెక్టు 15 గేట్లను ఎత్తి 9 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువున ఉన్న గోదావరి నదిలోకి వదులుతున్నారు. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిలోకి పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. బుధవారం ఉదయం నాటికి గోదావరి నీటి మట్టం మరో 10 అడుగుల వరకూ పెరిగే వీలుందని స్పష్టం చేస్తున్నారు.

# కృష్ణమ్మ వెలవెల!

≫ వస్తున్నది. ఎగువన మహారాష్ట్రలో, అదే విధంగా నిజామాబాద్ లో కూడా వర్షాలు పడటంతో గోదావరి, మంజీరా నదులకు నీరు చేరుతున్నది. ఎస్సారెస్పీలో 1070.91 అడుగులలో 30.780 టిఎంసి నీరు ఉంది. జులై 7 నుంచి సోమవారం వరకు ముప్కాల్ పంపు హౌజ్ నుంచి 2.55 టి ఎం సి నీరు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో ఎత్తి పోశారు. బాబ్లీ ప్రాజెక్టును దాటుకొని వరద స్వల్పంగా రావడంతో తాత్కాలికంగా నీటిని లిఫ్ట్ చేయడం నిలిపి వేశారు. రాష్ట్రంలో సగటు వర్షాపాతం నమోదకాకపోయినా గోదావరి వరద మొదలైంది. భద్రాచలం వద్ద క్రమంగా వరద నీటి మట్టం పెరుగుతున్నది.

నిన్నటి వరకు 13 అడుగుల ఎత్తున ఉండేది. ఇపుడు భద్రాచలంలో 16 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహిస్తున్నది. ఛత్తీస్‌ఘడ్ నుంచి వరద వస్తుండటంతో భద్రాద్రి ఎగువన చెర్లమండలం తాళిపేరు జలాశయంకు వరద పోటెత్తు తున్నది. తాళిపేరు ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 9వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదులు తున్నారు. భద్రాచలంలో మరో పదకొండు అడుగుల నీటి ప్రవాహం బుధవారంపెరిగే అవకాశం వుందని సిడబ్ల్యుసి అధికారులు అంచనా వేస్తున్నారు. దక్షిణ తెలంగాణకు వరప్రదాయిని కృష్ణా నది గత సంవత్సరం బిరబిర పరుగులు తీయగా ఇపుడు నీటిధారలు కానరావడంలేదు. పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా అంతటికి జీవనాధారంగా వుండే ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ రెండు రాష్ట్రాల నుంచి వరద రావడంలేదు.ప్రియదర్శిని జూరాలా ప్రాజెక్టులో 9.6 టిఎంసి గరిష్ట నీటి నిలువ ఉండాల్సి వుండగా అందులో 3 టిఎంసిల నీరు మాత్రమే ఉంది. కోయిల్‌సాగర్, నెట్టంపాడుకు జూరాల నుంచి నీరు చేరుతుతుంది. ప్రస్తుతం కోయిల్‌సాగర్‌కు 315 క్యూసెకుల వరద వస్తున్నది. శ్రీశైలంలో 885 అడుగుల నీటి మట్టం వుండాలి కాని ఇపుడు 808.9 అడుగుల నీటి మట్టం మాత్రమే వుంది. 215.81 టిఎంసి నీటి సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టులో 33.67టిఎంసి నీరు వుంది. నాగార్జునసాగర్‌లో నీరు డెడ్ స్టోరేజి వుంది.590 అడుగుల గరిష్ట నీటి మట్టం వుండాల్సి వుండగా 518 అడుగులు మాత్రమే వుంది.312 టిఎంసిల గరిష్ట నీటి నిల్వసామర్థ్యం వున్న ఎస్‌ఎస్‌పి 145.29 టి ఎం సి నీరు వుంది. పులిచింతలో 18.73 కృష్ణా డెల్టా సిస్టెమ్‌లో 3.07 టిఎంసి నీరు వుంది. మిడ్‌మానేరులో 1043.31 అడుగుల నీరు నిల్వచేసుకొనే సామర్థ్యం వుండగా అందులో 1025 అడుగులలో 15.72 టిఎంసిల నీరు వుంది. దీని గరిష్ట నీటి నిల్వసామర్థ్యం 27.50 టిఎంసిలు. కృష్ణానదిలోకి నీరు రాకపోవడంతో నాగార్జున సాగర్ పరధిలోని సాగుభూమి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన 23లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు సాగునీరు అందిస్తుంది. తాగు నీటిని అందిస్తుంది. హైదరాబాద్‌కు 13500 కూసెక్కుల నీరు తాగడానికి ఈ ప్రాజెక్టునుంచి ప్రస్తుతంసరఫరాచేస్తున్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:18/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 364597
2nd Prize Rs.7000/- 70973
3rd Prize Rs.3500/-
01902 11466 12286 30686 43022
49547 77459 79498 81042 98437
4th Prize Rs.200/-
0875 0982 2161 2923 3268 6431 6442
8112 8914 9100
5th Prize Rs.100/-
0658 0699 1354 2223 3053 5701 5743
5925 6176 6653
6th Prize Rs.50/-
0178 1493 3079 4699 6103 7200 8430
0188 1559 3359 4708 6114 7301 8640
0205 1684 3381 4886 6172 7329 8678
0215 1721 3401 5036 6210 7399 8734
0228 1904 3526 5117 6249 7485 8896
0377 1921 3576 5206 6399 7540 9067
0497 2141 3673 5221 6404 7608 9117
0952 2232 3928 5233 6602 7617 9249
0961 2358 3989 5320 6606 7825 9363
1205 2438 4086 5367 6661 8072 9824
1279 2458 4324 5538 6677 8093
1308 2467 4428 5586 6752 8180
1326 2495 4491 5601 6973 8196
1408 2567 4622 5659 6979 8271
1482 2599 4686 6024 7027 8392

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 152739
2nd Prize Rs.7000/- 79152
3rd Prize Rs.3500/-
02065 03858 05374 13072 13078
22355 23618 27191 27497 53116
4th Prize Rs.200/-
1635 1652 2730 3071 3624 5618 5773
5929 6169 7436
5th Prize Rs.100/-
0513 1324 1747 2183 3661 4460 5500
8412 9054 9636
6th Prize Rs.50/-
0260 1951 3734 4726 6174 7845 8813
0501 1953 3764 4773 6194 7919 8883
0602 1963 3826 4885 6226 8088 8941
0687 2021 3861 5175 6411 8145 9107
0775 2094 3886 5222 6453 8153 9316
0821 2120 3939 5229 6614 8162 9523
0840 2160 4018 5243 6768 8239 9628
0875 2315 4080 5340 6798 8329 9688
0879 2416 4128 5459 7125 8372 9784
0895 2598 4145 5639 7284 8627 9940
1032 3019 4459 5659 7423 8673
1266 3027 4477 5800 7532 8693
1286 3094 4564 5877 7590 8745
1830 3125 4577 5908 7732 8773
1846 3716 4636 6037 7802 8779

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:18/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 234708
2nd Prize Rs.7000/- 21095
3rd Prize Rs.3500/-
07574 20203 23947 29120 36710
40296 54037 63523 93035 94039
4th Prize Rs.200/-
0354 1191 1213 2057 4223 5366 5462
6341 7342 9390
5th Prize Rs.100/-
1292 1324 1823 1983 2905 4617 5310
5880 8285 8894
6th Prize Rs.50/-
0006 0882 2832 4199 5932 7777 9174
0061 1031 2899 4366 6051 7806 9291
0114 1305 2915 4420 6374 7949 9351
0288 1392 2989 4450 6556 8149 9412
0378 1466 3078 4534 6564 8154 9424
0383 1514 3291 4608 6672 8355 9439
0468 1535 3307 4640 6704 8386 9444
0469 1729 3384 4816 6791 8392 9473
0470 1832 3522 4838 6830 8461 9624
0571 1877 3546 5093 7182 8661 9803
0713 1882 3567 5156 7190 8711
0745 2001 3760 5197 7200 8751
0756 2314 3983 5274 7311 8803
0776 2464 4052 5625 7657 8804
0812 2775 4197 5630 7750 9131

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 893992
2nd Prize Rs.7000/- 28331
3rd Prize Rs.3500/-
14059 15338 22251 48863 52759
69394 87640 89942 92189 98079
4th Prize Rs.200/-
1303 2726 3910 4658 5282 7133 7675
7750 8192 8714
5th Prize Rs.100/-
0015 1495 4506 4619 6371 6676 7484
8037 8128 9731
6th Prize Rs.50/-
0175 1695 3133 4696 5398 6631 8365
0272 1714 3273 4725 5407 6768 8646
0354 1773 3348 4731 5555 6819 8659
0390 1935 3548 4739 5579 6840 8665
0547 2322 3692 4825 5625 6901 8860
0572 2384 4049 4868 5668 7068 8933
0622 2405 4051 4909 5673 7279 8948
0712 2744 4114 4925 5681 7366 9377
1026 2770 4189 5038 6029 7534 9757
1188 2844 4321 5055 6112 7772 9794
1273 2969 4327 5189 6171 7825
1279 3017 4447 5206 6222 8036
1286 3046 4555 5260 6224 8051
1431 3048 4564 5305 6436 8056
1639 3075 4670 5384 6437 8171

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:18/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 339523
2nd Prize Rs.7000/- 77541
3rd Prize Rs.3500/-
01915 05896 28685 42605 63052
65589 69403 80278 89046 99793
4th Prize Rs.200/-
0139 0423 0458 3334 4008 4585 4627
7830 8237 8814
5th Prize Rs.100/-
0154 1065 2494 2880 4703 4856 4917
5904 6309 6492
6th Prize Rs.50/-
0110 1144 2552 4496 5825 7058 8946
0204 1197 2686 4736 6019 7140 8993
0276 1270 3158 4879 6099 7197 9053
0400 1368 3240 4884 6228 7272 9136
0405 1456 3537 4919 6230 7567 9154
0523 1541 3566 4961 6375 7581 9217
0629 1660 3579 5062 6398 7724 9355
0630 1688 3636 5175 6554 7771 9564
0648 1694 3692 5240 6600 7800 9591
0678 1736 3834 5311 6646 7974 9599
0698 1745 3897 5371 6733 8347
0878 1747 4118 5437 6760 8481
1006 2153 4310 5512 6856 8634
1024 2244 4341 5716 6880 8879
1081 2403 4381 5802 6995 8887

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 177885
2nd Prize Rs.7000/- 99713
3rd Prize Rs.3500/-
12792 26769 33853 34315 36816
50168 52970 57698 93262 95871
4th Prize Rs.200/-
1905 2253 2942 4125 5079 5397 7074
7694 9136 9715
5th Prize Rs.100/-
1086 1893 2081 5914 6691 7592 8725
8796 8816 9064
6th Prize Rs.50/-
0083 1202 2936 4303 5778 7911 8931
0092 1214 3140 4327 5835 8034 9316
0117 1512 3286 4416 5981 8155 9351
0147 1590 3313 4443 6029 8270 9605
0211 1636 3407 4636 6309 8391 9606
0243 1790 3596 4697 6493 8452 9629
0315 1792 3601 4852 6621 8453 9701
0323 2007 3670 4974 6705 8534 9861
0384 2018 3860 4986 6733 8642 9900
0412 2181 3877 5083 6827 8716 9901
0414 2342 3937 5181 6965 8724
0517 2649 3940 5339 7180 8750
0558 2684 4004 5369 7383 8823
1071 2696 4094 5408 7437 8842
1138 2917 4239 5686 7857 8909

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:18/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 425319
2nd Prize Rs.7000/- 05677
3rd Prize Rs.3500/-
17375 25668 35500 44648 63363
78611 79846 82173 82448 92645
4th Prize Rs.200/-
0174 1439 4040 4637 4808 5176 6485
8122 8568 8586
5th Prize Rs.100/-
1306 1995 2306 3194 3491 5883 7669
8362 8975 9909
6th Prize Rs.50/-
0079 1824 2960 4556 5917 7493 9014
0177 1836 2988 4557 6151 7632 9027
0379 1914 3323 4591 6225 7633 9231
0384 2030 3374 4682 6239 7790 9268
0426 2197 3419 4760 6306 7794 9329
0579 2210 3481 5022 6361 7821 9442
0621 2337 3668 5045 6605 7867 9471
0748 2353 3672 5051 6646 7878 9736
0938 2355 3985 5084 6662 7960 9752
1025 2647 3999 5224 6739 8113 9866
1118 2653 4220 5306 6787 8207
1147 2661 4284 5367 6799 8405
1162 2755 4314 5403 7101 8468
1699 2913 4339 5565 7322 8625
1801 2937 4520 5580 7469 9002

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 279854
2nd Prize Rs.7000/- 41864
3rd Prize Rs.3500/-
04665 11241 18969 47682 53793
60778 70354 81740 89007 89028
4th Prize Rs.200/-
0064 0417 2418 4662 4899 6050 6171
8147 8451 9610
5th Prize Rs.100/-
2066 4007 4394 5730 6118 6741 6988
7641 7878 9404
6th Prize Rs.50/-
0144 1722 3397 5530 6911 8296 9378
0197 1982 3536 5576 7255 8334 9390
0233 2004 3544 5843 7278 8593 9564
0256 2046 3580 5854 7457 8797 9566
0286 2079 3688 5867 7473 8884 9631
0363 2090 3931 6080 7480 8888 9686
0493 2153 4031 6133 7542 9021 9742
0737 2311 4097 6137 7600 9060 9777
1076 2639 4421 6419 7605 9107 9800
1327 2660 4550 6527 7662 9123 9985
1378 2920 4761 6545 7670 9150
1440 3151 5128 6606 7690 9168
1494 3171 5230 6820 7825 9195
1583 3177 5457 6867 7830 9215
1627 3235 5489 6868 8199 9290

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:18/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 756576
2nd Prize Rs.7000/- 25320
3rd Prize Rs.3500/-
00035 06080 13453 23971 32994
38691 56735 72616 78298 99103
4th Prize Rs.200/-
0223 1709 3910 4334 5354 5664 6101
9105 9552 9620
5th Prize Rs.100/-
0486 3136 4592 6327 7201 7337 8108
8766 8859 9328
6th Prize Rs.50/-
0084 1204 2319 3994 5612 7255 8919
0104 1224 2468 4024 5622 7456 8920
0197 1334 2504 4063 5651 7551 9165
0286 1359 2566 4350 5740 7557 9224
0302 1389 2800 4460 5743 7715 9228
0333 1477 2864 4536 5746 7721 9247
0415 1487 3025 4666 5873 7848 9358
0424 1538 3063 4842 6055 7863 9414
0450 1548 3161 4931 6058 7892 9798
0619 1778 3446 5126 6328 8308 9891
0703 1998 3530 5132 6639 8336
0946 2032 3572 5223 6783 8544
0948 2099 3715 5355 7018 8767
0958 2164 3736 5393 7057 8884
1000 2235 3894 5480 7149 8898

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 643577
2nd Prize Rs.7000/- 38440
3rd Prize Rs.3500/-
01909 12243 23819 34489 36372
40826 46561 64497 85712 89199
4th Prize Rs.200/-
2091 2100 2108 2605 3952 5419 8035
8773 9064 9264
5th Prize Rs.100/-
0375 0614 0871 1895 2909 4114 5057
5544 6279 8667
6th Prize Rs.50/-
0052 1195 2470 4444 5754 6944 8833
0345 1203 2720 4633 5815 7069 8962
0368 1445 2730 4637 5904 7070 9081
0462 1543 2949 4732 6035 7276 9287
0508 1545 2968 4756 6040 7311 9293
0572 1613 3087 4956 6060 7543 9298
0590 1616 3269 4965 6296 7663 9323
0632 1737 3329 5102 6344 7691 9693
0882 1748 3343 5119 6423 7849 9708
0916 1840 3420 5165 6443 7884 9718
0960 2003 3529 5212 6497 7976
0967 2292 3629 5456 6514 8190
1014 2353 3767 5510 6743 8288
1172 2364 3933 5521 6760 8306
1178 2426 4354 5724 6925 8762

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:18/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 532815
2nd Prize Rs.7000/- 65284
3rd Prize Rs.3500/-
19456 21323 32246 43926 54101
54618 65704 76821 87345 98537
4th Prize Rs.200/-
0195 2090 3845 5535 6422 6679 7981
8354 8505 9012
5th Prize Rs.100/-
0919 3364 3771 7265 7654 7791 8854
9063 9656 9812
6th Prize Rs.50/-
0077 1768 3076 5180 6638 7772 9004
0109 1840 3153 5225 6796 7903 9055
0400 1864 3278 5312 6853 7938 9084
0584 1871 3327 5417 6907 8130 9330
0589 1875 3414 5450 6970 8183 9358
0693 2013 3697 5463 7138 8225 9558
0909 2072 3754 5478 7234 8239 9892
1125 2188 3795 5798 7251 8241 9893
1215 2254 3818 5817 7441 8366 9930
1568 2477 4071 6032 7470 8408 9939
1617 2506 4631 6148 7542 8450
1651 2510 4856 6222 7571 8754
1658 2619 5049 6375 7602 8849
1695 2844 5167 6458 7611 8900
1766 2848 5177 6567 7735 8970

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 929219
2nd Prize Rs.7000/- 53160
3rd Prize Rs.3500/-
18217 29644 31253 42235 53600
64827 75197 75495 86672 97487
4th Prize Rs.200/-
0067 2283 3662 6497 6665 7005 8046
8363 8979 9739
5th Prize Rs.100/-
0230 2976 4131 5171 5489 5508 5827
7953 9715 9933
6th Prize Rs.50/-
0241 2256 3076 4520 6480 7209 9099
0257 2355 3086 4612 6574 7295 9103
0427 2396 3299 4737 6658 7306 9130
0528 2399 3340 4934 6719 7495 9132
0547 2430 3344 4941 6721 7696 9350
0829 2479 3380 5083 6753 8030 9405
0888 2500 3633 5377 6774 8056 9545
0945 2505 3675 5560 6776 8133 9747
1039 2568 3748 5655 6806 8269 9791
1044 2739 3783 5750 6839 8346 9807
1061 2810 4087 5833 6855 8368
1081 2844 4157 5866 6900 8565
1248 2878 4209 6114 6916 8589
1523 2916 4299 6164 6978 8590
2234 2964 4381 6473 7034 8928

## అవినాష్, గంగిరెడ్డి పిటిషన్లపై విచారణ వాయిదా

### వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి లభించిన ముందస్తు బె యిల్‌ను రద్దు చేయాలని, ఇదే కేసులో కీలక నిందితుడుగా వుండి చంచల్‌గూడ జైల్లో వున్న ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్లపై విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు ఎర్ర గంగి రెడ్డికి బెయిలు మంజూరు చే యాలని ఆయన తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందదర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసి ంది. వివేకా హత్య కేసులో నిందితుడుగా వున్న ఎర్ర గంగిరెడ్డిపై సాక్ష్యాలు బలంగా వున్నాయని, పోలీసులు ఆధారాలు ఇచ్చారని, ఈ క్రమంలో బెయిల్ వెంటనే మం జూరు చేయడం కుదరదని, ఇంకొంత కాలం ఆగాలని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో ఎర్ర గంగిరెడ్డి న్యాయవాదిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎర్ర గంగిరెడ్డికి గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా ఆ తరువాత సుప్రీం కోర్టు దీనిపై స్టే విధించి గంగిరెడ్డిని లొంగిపోయేలా చేయడం విదితమే. ఈ ఆదేశాలు ఇప్పటికీ కొనసాగుతాయని సుప్రీం కోర్టు పేర్కొంది. ఎర్ర గంగిరెడ్డి బెయిల్ పిటిషన్‌ను, అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌ను ఒకే గొడుగు కిం ద పరిగణించాలని, రెండింటిని కలిసి విచారించవచ్చని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఈ రెండు పిటిషన్లపై సెప్టెంబర్ రెండవ వారంలో విచారణ చేస్తామని, ఈలో పు అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై కౌంటర్ దాఖలు చేయాలని సిబిఐని సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో పాటు ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు సీల్డ్ కవర్ లో తమకు అందించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. వీటితో పాటు జూన్ 30వ తేదీన ఈ కేసుకు సంబంధించి దాఖలు చేసిన ఛార్జిషీట్ కాపీని కూడా సీల్డ్‌కవర్‌లో సమర్పించాలని సుప్రీం కోర్టు కోరింది.

## మాగుంట రాఘవకు మధ్యంతర బెయిల్

### ఢిల్లీ మద్యం కుంభకోణం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి ఢిల్లీలోని తీహార్ జైల్లో వున్న వైకాపా ఎంపి మాగు ంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం నాడు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. వైద్య కారణాలతో రాఘవకు ఈ బె యిల్ మంజూరయ్యింది. అయితే మధ్యంతర బెయిల్ సందర్భంగా ఈడీ అధికారులు ఎప్పుడు పిలిచి నా చైన్నై లేదా ఢిల్లీ కార్యాలయాలలో వెంటనే హాజరు కావాల్సి వుంటుందని ఢిల్లీ హైకోర్టు రాఘవకు షరతులు విధించింది. తనకు చెన్నై సౌలభ్యంగా వుంటుందని రాఘవ చెప్పడంతో దీనికి అంగీకరించిన హైకోర్టు ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఈడీ అధికారుల ఎదుట హాజరవ్వాలని ఆదేశించింది. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లవద్దని, పాస్‌పోర్టును వెంటనే సరెండర్ చేయాలని హైకోర్టు రాఘవను ఆదేశించింది.

**ఆడిటర్ బుచ్చిబాబుకు ఊరట**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబుకు ఊరట లభించింది. బుచ్చిబాబు విదేశీ పర్యటనకు సిబిఐ ప్రత్యేక కోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. వృత్తి పనుల రీత్యా సింగపూర్, యుఎఈ దేశాలకు వె ళ్లేందుకు బుచ్చిబాబుకు సిబిఐ కోర్టు అనుమతి ఇచ్చింది. లిక్కర్ స్కాంలో బుచ్చిబాబు నిందితుడుగా వుండడం తెలిసిందే. ఇతను కొన్ని నెలల పాటు జైల్లో వుండి ఇటీవలే బెయిలుపై విడులయ్యాడు. బెయిల్ ఇచ్చిన సందర్భంలో కోర్టు షరతులను విధించి పాస్‌పోర్టును జప్తు చేసింది. ఇప్పుడు షరతులను సడలించింది.

## పొంగులేటికి హైకోర్టులో ఊరట

### భూముల సర్వేపై స్టేటస్‌కో

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** భూముల సర్వేపై హైకోర్టును ఆశ్రయించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. కాగా, ఆయన భూములలో కబ్జా భూమి ఉందంటూ ప్రభుత్వం చేస్తున్న సర్వేను సవాల్ చేస్తూ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఈ పిటీషన్‌ను మంగళవారం జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సర్వేపై స్టేటస్‌కో ఆర్డర్ జారీ చేసింది. సర్వే చేసి రిపోర్టును హైకోర్టుకు సమర్పించాలని అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేసింది.

## వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ సభ వాయిదా: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** ఈనెల 20న జరగాల్సిన మహబూబ్‌నగర్ సభను వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమితులైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా రేవంత్‌రెడ్డితో భేటి అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే జూపల్లి సైతం మహబూబ్‌నగర్ సభలో చేరుతారన్నారు. ఈనెలాఖరులోగా లక్షలాది మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్‌కు జోడెద్దులాంటి వారు అన్నారు.

# ఫ్లోరైడ్ నిర్మూలనకు ఎస్ఎల్‌బిసి ప్రధాన ప్రాజెక్టు

- కమీషన్లు రావనే నిధులకు అడ్డంకులు
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నేతలు, రిటైర్డ్ ఇంజినీర్లు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలో సాగు, తాగునీరు అందించడంతోపాటు ఫ్లోరైడ్ నిర్మూలకు ఎస్ఎల్‌బిసి (శ్రీశైలం ఎడమగట్టు కాల్వ) ప్రధానమైన ప్రాజెక్టు అని ..తెలంగాణ ఉద్యమంలో ఫ్లోరైడ్ గురించి నల్గొండ నీటిబాధల గురించి మాట్లాడిన కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎస్ఎల్‌బిసిలో కమిషన్లు రావాని దానికి నిధులు కేటాయించడంలో లేదని వివిధ పార్టీల నేతలు, రిటైర్డ్ ఇంజనీర్లు విమర్శించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సకల జనుల వేదిక -తెలంగాణ జలసాధన సమితి అధ్వర్యంలో ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, నైనాల గోవర్ధన్‌ల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అకునూరి మురళి, రిటైర్డ్ ఇంజనీర్ విఠల్‌రావు, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నేత చెరుకు సుధాకర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ 2వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును పట్టించుకోకుండా అవసరంలేని ప్రాజెక్టులను కట్టి 3వేలకోట్లు కరెంట్ బిల్లులకే ఖర్చుచేస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కమిషన్ వచ్చే ప్రాజెక్టులు, నిర్మాణాలనే త్వరగా పూర్తి చేసి మిగతావాటిని గాలికొదిలేస్తుందన్నారు. నిజాయితీ పట్టుదలతో ఇలాంటి అవినీతి ప్రభుత్వాలను ప్రజల్లో ఎండగట్టడానికి అన్ని పార్టీలు కృషి చేయాలని నిజాయితీతో ప్రజల పక్షాన పనిచేసే వారందరూ ఒకవేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అకునూరి మురళి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం కమిషన్లు వచ్చే ప్రాజెక్టు మాత్రమే ముందు చేపట్టిందన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్లలో 52శాతం పూర్తి చేస్తే కెసిఆర్ ప్రభుత్వం 25శాతం కూడా పూర్తి చేయలేదని ఏడాదిలోపు దాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విఠల్‌రావు మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు రూపకల్పన ఆగ్రావిటీ ప్రాజెక్టు వల్ల ఐదు నియోజకవర్గాలకు నల్గొండలో కలిగే ప్రయోజనాలను వెల్లడించారు. ఫ్లోరైడ్‌ను ఏవిధంగా అది




సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్, అకునూరి మురళి ,వినాయక్‌రెడ్డి, నైనాల గోవర్ధన్ తదితరులు

నిర్మూలిస్తుందో చెప్పారు. ఉద్దేశపూర్వకంగా నిధులు కేటాయించకుండా ఎస్ఎల్‌బిసి పనులు నత్తనడకలో జరిగాయని విశ్లేషించారు. సమావేశంలో రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీణారాయాణ, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సాధినేని వెంకటేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, అంబటి నాగయ్య, నీటిపారుదల విశ్లేషకులు సాంబ శివరావు, మరళీధర్‌గుప్త, సోగరాబేగం, అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించాలి

> కాంగ్రెస్ అధిష్ఠానానికి బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ లేఖ
> కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేదన్నది రేవంత్.. విడియో విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై18:** టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిని ఆ పదవి నుంచి తప్పించాలని బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి మంగళవారం బహిరంగ లేఖ రాశారు.రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని అవమానించడం, ప్రజలను కించపరిచేలా కులాల పేరుతో దూషిస్తున్నారని, ఆ లేఖలో నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఆయన లేఖలో... ఓ వైపు మహిళా విభాగం కార్యదర్శిగా ట్రాన్స్‌జెండర్ మహిళ అపర్ణారెడ్డిని నియమించినట్లు ఎపిసిసి చెబుతోందని, కానీ రేవంత్ మాత్రం వారిని తన చర్చల్లోకి లాగి దుర్భాషలాడు తున్నారు. యాదవులు, దొమ్మర్లు, వంశ రాజులను హేళన చేయడంతో పాటు మిగతా కులాలను చులకన చేస్తున్నారన్నారు. కులాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని పేర్కొన్నా రు.ఇటువంటి బాధ్యతారా హితమైన నాయకుడిని సంఘం నుంచి బహిష్క రించాలని, రేవంత్ తన అగ్రకుల అహంకారాన్ని బయట పెట్టుకుంటున్నారని నిప్పులు చెరిగారు. మూడు ఎకరాల భూమి ఉన్న పేద రైతులకు మూడు గంటల కంటే ఎక్కువ విద్యుత్ అవసరం లేదని మాట్లాడారని, ఇలాంటి మూర్ఖపు మాటలతో తెలంగాణ రైతులను అవమానిస్తున్నారన్నారు. రేవంత్ ఇష్టారీతిన మాట్లాడుతుంటే ఖర్గే,రాహుల్,ప్రియాంకలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు. కేసిఆర్ పాలనలో సమాజంలోని ప్రతి వర్గానికి ఎంతో గౌరవం ఉందన్నారు. రేవంత్ నోటికి అదుపు లేకుండా మాట్లాడుతున్నారని,అవతలి వ్యక్తులను,వారి వయస్సును,వారి కులాలను లెక్క చేయకుండా మాట్లాడుతున్నారన్నారు. మర్యాద,సంస్కారం లేని వ్యక్తి రేవంత్ అని,ఆయన ఒక మానసిక రోగి అని దుయ్యబట్టారు. నాయకులను, వ్యాపారవేత్తలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అతడిని క్వారంటైన్‌లో ఉంచాలని,నేర చరిత్ర ఉన్న వ్యక్తి రేవంత్‌ని టిపిసిసి అధ్యక్షుడిగా నియమించి భారతీయ జాతీయ కాంగ్రెస్ తప్పు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని భావిస్తే...రేవంత్‌ను వెంటనే అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగించాలని, ఆయనతో అన్ని వర్గాలకు క్షమాపణలు చెప్పించాలన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత కరెంట్ ఇచ్చామని కాంగ్రెస్ నేతలు జబ్బలు చరుచుకుంటున్నారని, అదంతా ఉత్త ముచ్చటేనని అప్పట్లో రేవంత్‌రెడ్డే స్వయంగా చెప్పారని బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. అప్పట్లో తన తండ్రి చనిపోతే స్నానానికి నీళ్లు కూడా లేని దుస్థితి ఉన్నదని, నెత్తిమీద నీళ్లు చల్లుకుని మ.మ. అనిపించామని స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గతంలో అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను దాసోజు ట్వీట్ చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత కరెంట్ ఇచ్చామని జబ్బలు చరుచుకునే తెలంగాణ కాంగ్రెస్ నాయకులారా? మీ ఉచిత విద్యుత్ ఉత్పత్తి ముచ్చటేనని ఇప్పటి మీ టీపీసీసీ అధ్యక్షుడే స్వయంగా అంగీకరించారు అని పేర్కొన్నారు. గతంలో తన తండ్రి చనిపోతే కరెంట్ లేక,నీళ్లు రాక తూతూ మంత్రంగా నీళ్లు చల్లుకొని బాధపడ్డట్టు తనకు తానే చెప్పిన తర్వాత కఊఉడా ఇంకా మీరు తెలంగాణ ప్రజలను మోసం చేయడం తగదు అని పేర్కొన్నారు. ఇవ్వాళ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుతున్నదని,ప్రభుత్వం నిర్మించిన వైకుంఠధామాల్లో 24 గంటల పాటు కరెంట్ వస్తున్నది,నీళ్లు అందుబాటులో ఉన్నది నిజం కాదా? గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉచిత విద్యుత్ ఒక మోసం అని తెలిసిన తర్వాత కూడా ఇంకా కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు ఓటు వేయాల్నా? అని ప్రశ్నించారు. తన తాత ముత్తాతలంతా పటేల్ పట్వారీలుగా పని చేసినమని చెప్పుకున్న రేవంత్‌రెడ్డి పరిస్థితే ఇంత దీనంగా ఉంటే.. గత కాంగ్రెస్ హయాంలో సామాన్య ప్రజల కష్టాలు ఇంకెట్లుండేవో ఆలోచించండి' అంటూ దాసోజు శ్రవణ్ ట్వీట్ చేశారు.

## నిర్బంధ చట్టాలను వ్యతిరేకించాలి

### ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 18, ప్రభాతవార్త:** దేశంలో అమలు చేస్తున్న నిర్బంద చట్టాలు, రాజ్యహింసను వ్యతిరేకించాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపు నిచ్చారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అమరుల బంధుమిత్రుల సంఘం 21వ ఆవిర్భావం సందర్భంగా అక్రమ కేసులు, రాజ్యహింసకు వ్యతిరేకంగా సదస్సు జరిగింది.




బంధుమిత్రుల సంఘం సదస్సులో దండకారణ్యం, అతడి చిరునామా పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు నిర్భంధ చట్టాలను ప్రవేశపెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. హక్కుల నేతలు, మేధావులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు తదితరులపై ఉపా' కేసులను బనాయించి దేశద్రోహం కింద కేసులు నమోదు చేసి భయాందోళనకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో 152 మందిపైన ఉపా' కేసులను పెట్టి భయంభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. సమాజం నానాటికి మరింత అమానుషంగా తయారవుతోందని, పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిర్బంధ పాలకులు పరిష్కరించకపోగా తమ విధానాల వలన్ల మరిన్ని సమస్యలను ప్రజలపై రుద్దు తున్నా రని విమర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్ స్మృతి రచనల సంపుటి దండకారణ్యం, అతడి చిరు నామా, ఎల్ఎస్ఎన్. మూర్తి స్మృతి రచనల సంకలనం, శరత్ చంద్రిక పుస్తకాలను ఆవిష్క రిం చారు. ఈ కార్యక్రమంలో పివో డబ్ల్యు జాతీయ అధ్యక్షురాలు సంధ్య, ప్రొఫెసర్ సూరేపల్లి సుజా త, లక్ష్మణరావు, సత్య, భవానీ, పానీ, కాకరాల, ఎన్.రవవి, పద్మకుమారి, అంజమ్మ, అరసవిల్లి కృష్ణ, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాల సిబ్బంది నిరసన



ఎయిర్‌పోర్టు బేగంపేట్ కేంద్రీయ విద్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న బోధన, బోధనేతర సిబ్బంది

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** కేంద్రీయ విద్యాలయ సంఘటన్ నూతన బదిలీ విధానానికి వ్యతిరేకంగా బోధన బోధనేతర సిబ్బంది నిరసన తెలిపారు. ఈమేరకు మంగళవారం నగరంలోని ఎయిర్‌పోర్టు బేగంపేట కేంద్రీయ విద్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నూతన బదిలీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా దేశ వ్యాప్తంగా ఉన్నదాదాపు 1240 కేంద్రీయ విద్యాలయాల్లో 2003-04 సంవత్సరానికి నూతన ట్రాన్స్‌ఫర్ పాలసీని ప్రకటించింది. ఈవిధానాన్ని గత ఐదేళ్లలో నాలుగుసార్లు మారుస్తూ వచ్చారు. ఈసంవత్సరానికి చెందిన విధానాన్ని ఇటీవల ప్రకటించారు. ఈకొత్త ట్రాన్స్‌ఫర్ గైడ్‌లైన్స్‌లో బోధన, బోధనేతర సిబ్బంది సంక్షేమానికి వ్యతిరేకంగా ఉన్న దాదాపు ఇరవై సూత్రాలను ఎత్తి చూపుతూ గుర్తించడిన మూడు ప్రధాన ఉద్యోగ సంఘాల జేఏసీ కమిషనర్‌తో చర్చించేందుకు రాతపూర్వకంగా ప్రత్యక్ష సమావేశాన్ని కోరింది. దీన్ని నిరాకరించడంతోపాటు , జేఏసీ డిమాండ్లు పరిగణలోకి తీసుకోకుండా మొదటిసారిగా బిఓజి ఆమోదం తీసుకుని ఏకపక్షంగా తీసుకున్న విధాన్ని అమలు చేసేందుకు అధికారులు సిద్దమవుతున్నారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సిబ్బంది జాతీయ స్థాయిలో మూడు సంఘాల పిలుపు మేరకు నిరసన బాట పట్టారు. రెగ్యూలర్ విధులకు ఆటంకం కలగకుండా స్కూల్ ముగిసిన అనంతరం గంటపాటు నల్లబ్యాడ్జీలు ధరించి ఈనెల 18,19 తేదీల్లో నిరసనలో పాల్గొంటున్నారు. మంగళ వారం విద్యాలయాల స్థాయిలో జరగగా బుధవారం రీజనల్ ఆఫీసుల వద్ద నిరసనలో పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ రీజియన్‌లో కెవిపిఎస్ఎస్ నేషనల్ ప్రెసిడెంట్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్రీయ అధ్యక్షులు సీతారాం, రాష్ట్రీయం కార్యదర్శి బి.శ్రీపదరావు, ఏఐకెవిటిప, కెఈవిఐఎన్ఎస్‌టిప నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. వెంటనే కమిషన్ ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, తాము సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

## కుమారస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### విశేషసంఖ్యలో హాజరైన భక్తులు

**శ్రీకాళహస్తి, జూలై 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్ర మాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యా త్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాల జిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమ ణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిటకిట లాడు తున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణం లోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆల యం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబం ధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళ హస్తీశ్వరాల యంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆల యంలో విశేషాభిషేకాలు నిర్వ హించారు. ముఖ్యం గా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయం లో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యా లతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.



షణ్ముఖస్వామికి ప్రత్యేక అలంకారాలు

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోప తండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటి తో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలం కారాలు నిర్వహిస్తున్నారు.

# ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు, గన్‌మెన్లపై పోలీసుల అజమాయిషీ నిల్

> చికోటి ప్రవీణ్ వ్యవహారంపై ఉన్నతాధికారులు సీరియస్
> నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ గన్‌మెన్లు..
> సంబంధితులపై చర్యలకు ఆదేశాలు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు, గన్‌మెన్లపై పోలీసుల అజమాయిషీ పూర్తిగా కొరవడింది. సెక్యూరిటీ సంస్థలకు చెందిన గార్డులతోపాటు సొంతంగా ఆయుధాల లైసెన్స్ కలిగివున్న వారు నిబంధనలకు విరుద్దంగా నాయకులు, సంపన్నుల వద్ద గన్‌మెన్లుగా పనిచేయడం చాలా కాలంగా జరుగుతూనే వున్నా ఈ విషయంలో పోలీసులు సవ్యంగా వ్యవహరించడం లేదనే విమర్శలు వున్నాయి. క్యాసినో వ్యవహారంలో ఐటి, ఈడీ విచారణకు హాజరైన చీకోటి ప్రవీణ్ ఆది వారం నాడు పాతబస్తీలోని లాల్‌దర్వాజ వద్ద గల అమ్మవారి బోనాల వేడుకలకు హాజరైన సందర్భంగా ఆయుధాలు కలిగిన ముగ్గురు గన్‌మెన్లతో హల్‌చల్ చేయడం స ంచలనం రేపగా ఇప్పుడు ఈ అంశం పోలీసు శాఖను ఓ కుదుపు కుదిపింది. చీకోటి ప్రవీణ్ వ్యవహారంలో ఆయుధాలు కలిగిన ముగ్గురు గన్‌మెన్లను పోలీసులు వెంటనే అరెస్టు చేయగా చివరి నిమిషంలో ప్రవీణ్ పోలీసులను ఏమార్చి పారిపోయాడు. ఈ ఘటన ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు, గన్‌మెన్ల వ్యవహారంలో పోలీసుల డొల్లతనా న్ని మరోసారి ఎత్తి చూపింది. కాగా ఈ ఘటనను ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఆయుధ లైసెన్స్‌లు కలిగిన వారు ఇష్టా నుసారం ఎవరి వద్ద పడితే వారి వద్ద గన్‌మెన్లుగా చేరితే చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల పోలీసులను ఆదేశించారు.

ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల గురించి అందరికి తెలిసిందే. ప్రైవేటు రంగంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ సంస్థలు సర్కారుకు ఒకింత సాయపడుతుండ డం విదితమే. అయితే వీటిలో కొన్ని సంస్థలు నిబంధనలను ఖాతరు చేయకుండా ఫోర్జరీ పత్రాలతో ఆయుధాల లైసెన్స్‌లు పొంది వాటిద్వారా ఆయుధాలను కొనుగోలు చేస్తూ ప్రైవేటు సంస్థలకు సాయుధ గార్డులను ఇస్తుండడం గతంలో అనేకసార్లు వెలుగు చూశాయి. ఈ క్రమంలో పదుల సంఖ్యలో ఆయుధాలను పోలీసులు జప్తు చేయ డంతో పాటు అనేక మంది నిర్వాహకులను అరెస్టు చేశారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల్లో కొన్నింటి నిర్వాకం ఇలావుండగా కొందరు ప్రైవేటు వ్యక్తులు, మాజీ సైనికులు నిబంధనల మేరకు ఆయుధ లైసెన్స్‌లు పొంది వాటిని దుర్వియోగం చేస్తుండడం ఇటీవల కాలంలో తరచూ వెలుగు చూడసాగాయి. ఆదివారం నాడు పాతబస్తీలోని లాల్‌దర్వాజ అమ్మవారి బోనాల వేడుకల సమయంలో చీకోటి ప్రవీణ్ ముగ్గురు గన్‌మెన్లను వెంట పెట్టుకుని అక్కడ కొద్దిసేపు హల్‌చల్ చేయడం సంచలనం రేపింది.

ఆ సమయంలో అక్కడ వున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు చీకోటితో పాటు ఆయన గన్‌మెన్లను ఆపి సోదాచేయగా ముగ్గురి వద్ద .32 పిస్టళ్లు లభించాయి. వీటిలో 16 తూటా లు కూడా వున్నాయి. మూడు పిస్టళ్లు పనిచేసే దశలోనే వున్నాయి. జనం ఎక్కువగా వుండే చోట నిబంధనలకు విరుద్దంగా ప్రైవేటు వ్యక్తులు ఆయుధాలతో రావడం ని షేధం వున్నా చీకోటి ప్రవీణ్ దానిని ఖాతరు చేయలేదు. ఇక ఆయన వెంట వున్న ముగ్గురు గన్‌మెన్లు మాజీ సైనికులు. వీరికి ఆయుధ లైసెన్స్‌లు వున్నాయి, అయితే ఈ లైసెన్స్‌తో వీరు బ్యాంకులు లేదా ఎటిఎంల వద్ద, ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన సంస్థలు, వ్యక్తుల వద్ద గార్డులుగా పనిచేసే అవకాశం వుంది. చీకోటి ప్రవీణ్ ప్రైవేట్ గన్‌మెన్లను నియమించుకునేందుకు సర్కారు నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. నిబంధనల మేరకు ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలు ప్రభుత్వం నుంచి గన్‌మెన్లు లభించని పక్షంలో సర్కారు అనుమతితో ప్రైవేటు గన్‌మెన్లను నియమించుకునే వీలుంది. దీనిపై సర్కారు అనుమతి లభిస్తే గన్‌మెన్ల వివరాలు, వారి వద్ద వు న్న ఆయుధాల వివరాలు, అవి పనిచేసే దశలో వున్నాయో...? లేదో...? అనే వివరాలు సంబంధిత పోలీసులకు తెలపాల్సి వుంటుంది. దీని తరువాత ప్రైవేటు గన్ మెన్లను నియమించుకునే వెసులుబాటు వుంది. ఎటిఎంలలో నగదు జమాచేసే సంస్థలతో పాటు అనేక కంపెనీలు ప్రైవేటు గన్‌మెన్లను సేవలను వాడుకుంటున్నాయి. ఇదే సమయంలో అనేక మంది బడా వ్యక్తులు సర్కారు అనుమతితో ప్రైవేట్ గన్‌మెన్లను నియమించుకున్నారు. అయితే ప్రైవేటు గన్‌మెన్లు కలిగివున్న వారు జనం ఎక్కువగా వుండే ప్రాంతాలలో హల్‌చల్ చేస్తే చర్యలు తప్పవు. కానీ చీకోటి విషయంలో అంతా ఉల్టా పల్టాగా జరిగింది. తనకు ప్రాణ హాని వుందని చాలా కాలంగా చెబుతున్న ప్రవీణ్ ఈ క్రమంలో ప్రైవేటు గన్‌మెన్ల కోసం సర్కారుకు లేఖ రాశారో...? లేదో..? తెలియదు కానీ అనధికారికంగా ముగ్గురు మాజీ సైనికులను గన్‌మెన్లుగా నియమిం చుకుని వారిని తన వెంటనే వుండేలా చూడసాగారు. దీనిపై ఇప్పటి వరకు చీకోటి ప్రవీణ్ వుండే సైదాబాద్ పోలీసులకు కూడా సమాచారం లేక పోవడం గమనార్హం. లాల్‌దర్వాజ అమ్మవారి బోనాల వేడుకల సమయంలో చీకోటి ప్రైవేటు గన్‌మెన్ల వ్యవహారం రట్టయింది. దీనిని పోలీసులు తీవ్రంగా పరిగణించి ముగ్గురు గన్‌మెన్లను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ క్రమంలో చీకోటి అక్కడి నుంచి తప్పించుకుని పారిపోతే పోలీసులు గాలిస్తున్నారు. అతనిపైనా కేసు నమోదు చేశారు. ఇటువంటివి మళ్లీ వెలుగు చూడకుండా కఠినంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం ఫోన్ నం.08743-232428
ఆర్.సి.నం.ఎ5/1472/2015 **ఈ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన** తేది: 17.07.2023
ఈ దేవస్థానం నందు, తేది: 01.08.2023 నుండి తేది: 31.07.2024 వరకు 1 సం॥ర కాలమునకు తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్సు హక్కులకుగాను రిజిష్టర్ సంస్థల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు మరియు బహిరంగ వేలం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది: 18.07.2023 ఉ.గం.10.30 ని.నుండి, టెండరు దాఖలు చేయు చివరి తేది: 24.07.23 ఉ.గం.10.30 ని.వరకు, టెక్నికల్ బిడ్ తెరుచు తేది: 24.07.23 ఉ.గం.11.00 ని.లకు, ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేది: 24.07.23 ఉ.గం.11.30 ని.లకు మరియు పై లైసెన్సుకుగాను అదేరోజు ఉ.గం.11.30 ని.ల నుండి కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ప్రథమ ధరావత్తుతోపాటుగా ఇతర వివరములు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు కలవు. లేదా కార్యాలయ పనివేళలలో (7660007695, 9705192935) సంప్రదించవచ్చును. నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి.
DIPR.No.4361-PP/CL/Advt/1/2023-24, తేది: 18.07.2023 సం/- ఎల్. రమాదేవి, కార్యనిర్వహణాధికారి

వార్త

మాటకేగాని
మౌనానికి సాక్షులుండరు.
-ఆల్డస్ హక్స్‌లీ

# నిరాశానిస్పృహాల్లో యువత!


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు' అంటూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువతీయువకుల్లో రోజురోజుకు నిరుత్సాహం, నిస్పృహలు పెరిగిపోతున్నాయి. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత విద్యను అభ్యసించిన వారు కూడా నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలికి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని ఆ పని చేయలేక లక్షలాది మంది యువకులు ఇబ్బందులు పడుతున్నారు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే తపన ఉంది. సంఘంలో తమకో స్థానం సంపాదించుకోవాలనే కోరిక ఉంది. అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము చదువుకున్నామనేది వారికి కూడాతెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో మనదేశం అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్లుతున్నారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావనేది తెలిసిందే. ఇక నిరక్షరాస్యులైన యువతీయువకుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అంతోఇంతో చదువుకున్నా అది జీవనానికి ఏమాత్రం ఉపయోగపడడం లేదనే బాధపడే వారిసంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. భారత్‌లో గ్రామీణ ప్రాంతంలో నిపుణత లేని వారు, నిరక్షరాస్యులు, నిరుద్యోగులు అంతకంతకు పెరిగిపోతున్నారు. మానవ వనరుల సద్వినియోగానికి సరైన ప్రణాళిక రూపొందించకపోవడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఎంతో కీలకమైన ముఖ్యమైన ఈ సమస్యపై ఎందుకోఏమో ప్రభుత్వాలు అంతగా శ్రద్ధచూపలేకపోతున్నాయి. అయితే గ్రామీణ భారతంలో లక్షలాది మంది నిపుణత లేని శ్రామికులకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి పథకాల ద్వారా ఉపాధి కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నా అవి పూర్తిగా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. వ్యవసాయరంగంలో ఉపాధి కోల్పోతున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగిపోవడం ఆందోళనకరం. కోట్లాదిమంది శ్రామికులు వ్యవసాయరంగాన్ని వదిలివేస్తున్నారు. దీంతో ఆ రంగానికి అవసరమైన కూలీల సంఖ్య కూడా మరొకపక్క తగ్గిపోతున్నది. ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది, చూపుతున్నది. కూలీల రేట్లతోపాటు ఇతర పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, ట్రాక్టర్ కిరాయిలతోసహా అన్ని పెరగడంతో వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. ఫలితంగా లక్షలాదిమంది వ్యవసాయానికి తిలోదకాలిచ్చి నగరాల బాటపడుతున్నారు. మరొకపక్క స్వయం ఉపాధి పథకాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ యువజన అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా నిరాశానిస్పృహల నుంచి యువత బయటపడలేకపోతున్నది. అటు గ్రామాల్లో యువత, ఇటు నగరాల్లోని యువత కుల,మత,వర్గ, బేధాలని లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. అవి పాలకులకు తెలియనివి కావు. శాంతిభద్రత సమస్యల దృష్ట్యాఅయినా యువజన సంక్షేమం కోసంచేస్తున్న కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం లాంటివి నిరోధించడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారు. అందుకే ఆ ఫలితాలు, ఆపథకాలు నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరక డబ్బు, పలుకుబడి ఉన్న వారికో, లేక రాజకీయ నాయకుల అండదండలున్న వారికో చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. దీనికితోడు రుణాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామంటూ యువతను మోసం చేసేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా యేటా లక్షలాది మంది యువజనులు ఇలా ఆర్థికంగా మోసపోతున్నారు. పాలకులు చర్యలు తీసుకుంటున్నా మోసం చేసినవారిని జైళ్లకు పంపుతున్నా ఇవి మాత్రం ఆగడం లేదు. ఇదంతా ఆ లేత మనస్సులపై చెరగని ముద్రవేస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం, నమ్మకం ఉన్న యువకులే పగ,ద్వేషంతో రగలిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. జీవనోపాధికి అవసరమైన అవకాశాలు కల్పించాలి.

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కాని అరాచక రూపంలో ఉన్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించాలి

విధ్వంసకర అభివృద్ధి ఈ ధరిత్రికి ఎంతో చేటు తెచ్చిపెడుతోంది అనడానికి విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం ఒక మంచి ఉదాహరణ. ఇష్టానుసారంగా వాడే పలుచని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులుపర్యావరణానికి చాలా హానికరం. ఇవి నీరు, భూమి, వాయుకాలుష్యానికి దోహదకారిగా పనిచేస్తున్నాయి. ప్రతిరోజు ఇంట్లో వాడే చెత్త, చెదారం, తిని మిగిలిపోయిన పదార్థాలు ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి పారవేయడం ఒక అలవాటుగా మారింది.దీనివల్ల మురికికాలువల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మూగజీవులు తమ ఆకలి తీర్చుకొనేందుకు మూటగట్టిన ప్లాస్టిక్ సంచులను తినడంవల్ల వాటి జీర్ణకోశంచెడిపోయి మరణిస్తున్నాయి.పర్యావరణ కాలుష్యంతోపాటుప్రాణాంతక వ్యాధులకు కారకమవుతున్నప్లాస్టిక్ వినియోగంఏమాత్రం తగ్గడంలేదు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయపద్ధతులద్వారా అవసరాలను తీర్చుకోవాలని, ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ భూతంతో రాబోయే రోజుల్లో పర్యావరణం మరింత దెబ్బతింటుందని పర్యావరణ వేత్తలు, మేధావులు చేస్తున్న హెచ్చరికలను ప్రజలు పట్టించుకోవడం లేదు.నిషేధిత ప్లాస్టిక్‌పై మరింత కఠినంగా వ్యవహరించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి.వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.అధిక వర్షాలకు ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాలి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రశ్నించేవారే లేరా?

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమనుకోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానే మీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తనసెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపోతున్నారు. ఇదెక్కడి చోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా! లేక ఇతర దేశాల్లో ఉన్నామా?

-రాశి, హైదరాబాద్

### పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు,జిపిఎఫ్,టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్యఅవసరాలకోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని,అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ చేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీ వైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు.రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడంవలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు.కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు. పాలకులతీరుమారాలి.ప్రజల ఉపయోగపడేపథకాలు చేపట్టాలి.

- కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జీవన ప్రమాణాలస్థాయి పెంచడమే అభివృద్ధి!

**గత రెండు దశాబ్దాల కాలంగా దేశంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజకీయ వాతావరణం అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపెడుతున్నది. ఎన్నికలు ముగిసిన తర్వాత సమసిపోవలసిన రాజకీయాలు రాబోయేకాలం కోసం, రాజకీయ భవిష్యత్తుకోసం అధికారమే పరమావధిగా సాగుతున్నాయి. రాజకీయాల్లో ఒకప్పటి విలువలు, స్నేహపూరిత వాతావరణం వర్తమానంలో మచ్చుకైనా కానరావడంలేదు. యువశక్తికి దేశాభివృద్ధిలో కీలకభాగస్వామ్యం కల్పించాలి. దేశ ప్రజల తలసరిఆదాయం వాస్తవంగా ఉన్నతస్థితికి తీసుకురావాలి. నాణ్యమైన జీవన**



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశం ప్రకృతి సిద్ధమైన వనరులకు పుట్టినిల్లు. సహజ సంపదతోపాటు మానవ వనరులు కూడా విరివిగా ఉండడంతో దేశ ఆర్థికాభివృద్ధికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు భారత్‌లో ఉన్నాయి. యువతరం దేశానికి అత్యంత విలువైన సంపద.నదులు, అడువులు, వ్యవసాయ భూములతోపాటు భూగర్భజల,ఖనిజ వనరులతో భారతదేశం సిరిసంపదలతో తులతూగే పరిస్థితులున్నాయి. అయితే మనం ఆశించిన కలలు కేవలం కల్లలుగానే మిగిలిపోతున్నాయి. దీనికి గల కారణాలు విశ్లేషించుకుని దేశాభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించుకుని కనీసం రాబోవు తరాలకైనా పేదరికం లేని భారతదేశాన్ని అందించాలి. భారతదేశ ఆర్థిక స్థితిగతులను విశ్లేషణచేసే ముందు స్వాతంత్ర్యానికి ముందు-స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం' అనే అంశం ఆధారంగా దేశ ఆర్థిక అభివృద్ధిని అంచనా వేయాలి. స్వాతంత్ర్యం వచ్చే నాటికి 34 కోట్ల జనాభా గల భారతదేశం నేడు 142 కోట్లకు పెరిగి,జనాభాలో ప్రపంచంలో ప్రథమ స్థానం ఆక్రమించింది. అయితే మనం ఆశించిన స్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా పెరగలేదు. ప్రపంచంలో ఐదవ ఆర్థికవ్యవస్థగా భారతదేశం ఎదిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, చైనా,జపాన్, జర్మనీల తర్వాత భారత్ ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా రూపాంతరం చెందింది. మరోవైపు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిని 6.6 శాతం నుండి 6.3 శాతానికి పరిమితం చేయడం గమనార్హం. జిడిపి పెరుగుదల కోసం ప్రభుత్వాలు తీవ్ర శ్రమ చేయాలి. అభివృద్ధి అంకెల్లో కాకుండా ప్రజల జీవన ప్రమాణాల స్థాయిలోను, ప్రజల వాస్తవ తలసరి ఆదాయంలోను అగుపించాలి. ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో పెరిగిన జనాభాకు కావలసిన కనీస అవసరాలు తీర్చడం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల భుజస్కంధాలపై ఉంది. ప్రభుత్వాలు ప్రజల సంపద ప్రజలకు ఖర్చు చేయడం ప్రభుత్వాల విధి. స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో భారతదేశంలో ప్రజలకు కనీసం కొద్దిపాటి వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించడం గగనకుసుమంలా ఉండేది. నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం, ఆహార సమస్యతో దేశ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేది. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో పరిస్థితులు చాలా వరకుమారిపోయాయి. విద్యారంగం కొంత పుంతలు తొక్కింది. అక్షరాస్యత పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరగడంతో దేశం ఆహారసమస్యను అధిగమించింది. విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఉపాధికి అనేక మార్గాలు ఏర్పడ్డాయి. అరకొరగా ఉన్న ఆర్థిక పరిస్థితుల మధ్య కూడా నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించి అభివృద్ధికి బాటలు వేయడం జరిగింది. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన ప్రతి కేంద్ర ప్రభుత్వం తమ ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి పరితపిస్తూనే ఉన్నాయి. ఇందులో ఏ ఒక్కరినీ తప్పుపట్టలేం. ఒక మొదటి అడుగు అనేక అడుగులకు మార్గం వేసి నిర్దేశిత గమ్యానికి నిచ్చెన వేస్తుంది. అయితే ఒక్కోసారి కొన్ని తప్పటడుగులు పడుతూనే ఉంటాయి. అవి తప్పుటడుగులుగా మారి ప్రగతిని కుంటుపడేలా చేస్తాయి. ఏ ప్రభుత్వానికి అయినా ఇది సహజం. గెలుపోటములు కూడా ప్రజల ఆలోచనలను ప్రతిబింబిస్తాయి.ప్రతి రాజకీయపార్టీ అపజయాల నుండి పాఠాలు నేర్చుకుని విజయాలుగా మలచుకుని తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశ అభివృద్ధి ముఖ్యం. దేశం ముందున్నసవాళ్లను సమస్యలను అధిగమించడానికి కేంద్రం,రాష్ట్రాలు కలసి పనిచేయాలి. అయితే రానురాను అలాంటి భావన అడుగంటుతున్నది. రాజకీయ లక్ష్యాలకోసం జరిగే పోరాటంలో ప్రజలు పరాజితులవుతున్నారు. రాజకీయ వైరం అభివృద్ధికి శరాఘాతంలా మారుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి పరిణామాలు దేశాభివృద్ధికి అవరోధం కలిగిస్తాయి. దేశంలో ఫెడరల్ వ్యవస్థ మనుగడలో ఉంది. రాష్ట్రాలు చెల్లించే పన్నులతో కేంద్రం వివిధ రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ దేశ భద్రత దృష్ట్యా కొన్ని విశిష్ట అధికారాలను రాజ్యాంగబద్ధంగా తన వద్ద కేంద్రీకరించుకోవడం జరిగింది. ఒక్కోసారి ఈ అపరిమితమైన అధికారాలు రాష్ట్రాలకు శాపంగా మారుతున్న సందర్భాలున్నాయి. కొన్ని రాష్ట్రాలు నిధుల కొరతతో అలమటిస్తూ అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయి. రాష్ట్రాలు అభివృద్ధి చెందకపోతే దేశం కూడా అభివృద్ధి సాధించలేదు. అందుకే ఫెడరల్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. సమాఖ్యస్ఫూర్తి దెబ్బతినకుండా కేంద్ర,రాష్ట్రాల మధ్య సత్సంబంధాలుండాలి. తమకు నచ్చిన ప్రభుత్వాల పట్ల ఒక విధంగా, తమకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాల పట్ల మరోవిధంగా ప్రవర్తించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. కేంద్రంలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే పద్ధతిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడుతున్న మాట వాస్తవం. రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేయడం సరికాదని సమాఖ్య స్ఫూర్తిని కాపాడడం కోసం అప్పట్లో ఎన్టీరామారావు ఎంతో కృషి చేశారు. కేంద్రాన్ని మిథ్యగా పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో నడుస్తున్న ప్రభుత్వాలు ప్రజలకుజవాబుదారీ తనంతో కూడిన బాధ్యతను నిర్వర్తించాలి. ఇటీవలికాలంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చులకనగా చూస్తున్నదని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుండి అధిక పన్నులు రాబడుతూ ఈ రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ప్రభుత్వం అభివృద్ధికి దోహదం చేసినా అలాంటి ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన వారందరినీ పార్టీలకతీతంగా ప్రశంసించడం మన కనీసకర్తవ్యం.దురదృష్టవశాత్తు వర్తమానంలో అలాంటి పరిస్థితులు కానరావడం లేదు. విమర్శలు, ప్రతివిమర్శలతో గత చరిత్రను, గత పాలకుల గొప్పతనాన్ని చెరిపేసే తీవ్రమైన రాజకీయ విరోధాలు,వైరుధ్య వాతావరణం నెలకొనడం క్షంతవ్యం కాదు. రాజకీయ సైద్ధాంతిక విబేధాల వలన దేశ అభివృద్ధి కుంటుపడకూడదు. దేశ అభివృద్ధిలో అన్ని రాజకీయ పక్షాలు కీలక భూమిక పోషించాలి. హుందాగా రాజకీయాలు నడిపే క్రమశిక్షణ, సంస్కారవంతమైన వాతావరణం నెలకొల్పడానికి నిస్వార్థమైన మేధావి వర్గం కృషి చేయాలి. అయితే రాజకీయ భావజాలం, సైద్ధాంతిక వైరుధ్యాల వలన ఒక రాజకీయపార్టీపై మరొక రాజకీయ పార్టీ, ఒక వ్యక్తిపై మరో వ్యక్తి దుమ్మెత్తిపోసుకుంటున్న నేపథ్యంలో నేటి రాజకీయ వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా భవిష్యత్తులో అనేక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ఏ ఒక్క దేశం అన్ని రంగాల్లో స్వయం స్వావలంబన సాధించలేదు. కొన్ని దేశాలు ఎన్ని వనరులున్నా ఏదోఒక విషయంలో వెనుకబడే ఉన్నాయి. అది అగ్రరాజ్యమైనా, అభివృద్ధి చెందుతున్న దేశమైనా, పేద దేశమైనా, ఆయిల్ నిక్షేపాలు అధికంగా ఉన్న దేశాలు కూడా కేవలం చమురు ద్వారా భవిష్యత్తులో ప్రజల అవసరాలు తీర్చే పరిస్థితులు ఉండకపోవచ్చు. రాబోయే పరిణామాలను ఊహించి ప్రతీ ఒక్కదేశం వైజ్ఞానిక, సాంకేతిక రంగాలతోపాటు ప్రజలకు నిత్యావసరమైన ఆహారాన్ని సమకూర్చుకోవడంలో విశేష కృషి చేయాలి. పంటలకు అనుకూలంగా లేని భూములపై పరిశోధనలు జరగాలి.భారతదేశం కూడా భవిష్య అవసరాల దృష్ట్యా శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాలతోపాటు ఆహార భద్రతకు వీలుకల్పించే వ్యవసాయాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలి. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితులు నేపథ్యంలో వ్యవసాయానికి వ్యవసాయ ఆధారిత రంగాలకు పెద్దపీట వేయాలి. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల దృష్ట్యా పటిష్టమైన జలప్రణాళికలు సిద్ధంచేయాలి. ఒకవైపు అధికవర్షాలు, మరోవైపు వర్షాభావపరిస్థితులు నెలకొంటున్నాయి. అంతరించిపోతున్న జలవనరులపై ప్రత్యేక దృష్టిసారించాలి. దేశంలోని నదులను అనుసంధానించి వ్యవసాయంతోపాటు విద్యుత్,పారిశ్రామిక రంగాలను, ఇతర ప్రాధాన్యతగల రంగాలను అభివృద్ధి చేయాలి. దేశ జడిపిలో వ్యవసాయరంగం వాటా 19 శాతమే అయినప్పటికీ, వ్యవసాయం మీద ఆధారపడి అనధికారికంగా 50 నుంచి 60శాతం మంది ప్రజలు జీవిస్తున్న విషయం విదితమే. దేశ ప్రజల తలసరి ఆదాయం 1.97 లక్షలకు పెరిగినట్లు అంచనా. వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1.33 లక్షల కోట్లు కేటాయిస్తే వర్తమానంలో ఈ మొత్తాన్ని 1.25లక్షల కోట్లకు కుదించడం వ్యవసాయరంగ ప్రాధాన్యతను తగ్గించినట్లుగానే భావించాలి. దేశ అభివృద్ధిలో అన్ని రంగాలు కీలకమే. ఏ రంగాన్ని చిన్నచూపు చూడడం తగదు.ఇక ఇంధన రంగంలో భారతదేశం సముచిత నిర్ణయాలు తీసుకోవాలి.సౌరశక్తిని వినియోగంలోకి తీసుకురావాలి. పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించాలి. రాజకీయాలు అభివృద్ధికి ఆటంకంకారాదు. దేశహితమే అన్ని రాజకీయపక్షాల అంతిమ లక్ష్యం కావాలి. గత రెండు దశాబ్దాల కాలంగా దేశంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజకీయ వాతావరణం అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపెడుతున్నది. ఎన్నికలు ముగిసిన తర్వాత సమసిపోవలసిన రాజకీయాలు రాబోయే కాలం కోసం, రాజకీయ భవిష్యత్తు కోసం అధికారమే పరమావధిగా సాగుతున్నాయి. రాజకీయాల్లో ఒకప్పటి విలువలు, స్నేహపూరిత వాతావరణం వర్తమానంలో మచ్చుకైనా కానరావడం లేదు. యువశక్తికి దేశాభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కల్పించాలి. దేశ ప్రజల తలసరి ఆదాయం వాస్తవంగా ఉన్నతస్థితికి తీసుకురావాలి. నాణ్యమైన జీవన ప్రమాణాలు నెలకొల్పాలి. ●

# కులవృత్తులకు పూర్వవైభవం కల్పించలేరా?

దండ్రు కుమారస్వామి

కుల వృత్తులకు పూర్వవైభవం కల్పించాలనే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి పాలనలో దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కులవృత్తులకు తెలంగాణ సర్కార్ చర్యలతో ఓ వెలుగు వెలుగుతున్నాయి. స్వరాష్ట్రంలో బిసి కులస్తులు ఆర్థిక స్వావలంబన సాధించేలా కెసిఆర్‌సర్కారు బిసిల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించడం శుభపరిణామం. చరిత్రలో ఎక్కడా లేని విధంగా గొల్ల కురుమలకు సబ్సిడీలో గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి ఎన్నోబృహత్తర సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా మరో కొత్త పథకంతో కుల వృత్తులకు మరింత ఆదరణ తెచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బిసిల ఆర్థిక స్వావలంబనకు అద్భుత అవకాశం బిసి కులవృత్తిదారులు. చేతి వృత్తిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం అందించేందుకు రూ. 500 కోట్లు ఇంత పెద్ద మొత్తం కేటాయించడంతో నిరాధారణతో, నిరాశానిస్పృహతో కొనఊపిరితో, కొట్టుమిట్టాడుతున్న కులవృత్తులకు తిరిగి ప్రాణం పోసినట్లు అవుతుంది. కులవృత్తులపై ఆధారపడే కుటుంబాలు ఇకపై వలస కూలీలుగా మారకుండా ఉన్న ఊరిలోనే స్వశక్తితో గర్వంగా తలెత్తుకుని బతుకుతారు. ఈ యేడాది బడ్జెట్‌లో రూ.300 కోట్లను కేటాయించిన ప్రభుత్వం అదనంగా మరో రూ.200కోట్లు కేటాయించింది. రూ.లక్ష ఆర్థికసాయం బిసి కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుంది. తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో కులవృత్తులకు తగిన గుర్తింపు ఇస్తూ గౌరవాన్ని పెంచుతున్నారు. కెసిఆర్ తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోని యువత ప్రభుత్వఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ కులవృత్తులను ఆశ్రయిస్తున్నారు. స్వశక్తితో ఎదిగేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. తాజాగా ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సహాయం కులవృత్తులు చేపట్టిన యువకులకు ఎంతో బాసటగా నిలుస్తుంది.కెసిఆర్ బిసిల ఆర్థిక, సామాజిక అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను పథకాలను అమలుచేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అవకాశాలను కల్పిస్తున్నారు. కులవృత్తులనే జీవనోపాధిగా చేసుకుని బతుకుతున్న గ్రామాలలోని యువతకు రూ.లక్ష ఆర్థిక సహాయం ఎంతగానో తోడ్పాటును అందిస్తుంది. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. యువత తమలోని ప్రతిభకు పదునుపెట్టి మరింత ఉన్నత స్థితికి చేరేందుకు ఇది ఒక సువర్ణ అవకాశం. ఈ ఆర్థిక చేయూతతో బిసి యువత ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమాజంలో గర్వంగా జీవించాలి. సిఎం కెసిఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో తెలంగాణలో కుల వృత్తులకు తిరిగి పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గతపాలకుల నిర్లక్ష్య ధోరణితో కుల వృత్తులు కుంటుపడ్డాయి. కులవృత్తుల మీద ఆధారపడ్డ వారు దుర్భర జీవితాన్ని గడిపారు. జీవనోపాధి కష్టమై పొట్ట చేతపట్టి వలస వెళ్లారు. కనుమరుగైన కులవృత్తులకు బిఆర్ఎస్ ప్రభుత్వం జీవనంపోస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుంది. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు రూ. లక్ష ఆర్థికసాయం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. ఇది కులవృత్తిదారులకు ఎంతో లబ్ధి కలిగిస్తుంది. అంపశయ్యపై ఉన్నటువంటి కులవృత్తులకు కెసిఆర్ తిరిగి పునరుజ్జీవం కల్పించడం,బిసిల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ సర్కార్ నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామం. ●

# తీరు మారని తెలంగాణ కాంగ్రెస్!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎలక్షన్ల తర్వాత కొత్త ఉత్సాహంతో పనిచేస్తుందని జనాల్లోకి వెళ్లింది. కానీ జరుగుతున్నటువంటి పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అందులో ఉన్నటువంటి ముఖ్య నాయకుల మధ్య ఐక్యత సమన్వయ లోపంలాంటి అంశాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తాయని తెలుస్తుంది. కర్ణాటక ఇచ్చినటువంటి తీర్పుతో తెలంగాణలో కూడా అదేస్ఫూర్తితో కాంగ్రెస్‌పార్టీ పని చేస్తుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. అందులో భాగంగా ప్రధానమైనటువంటి కీలక హామీలు, పలు రకాల డిక్లరేషన్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుంది. ఇంకా కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నాయి. అయితే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఐక్యత పూర్తిగా లేదనే చెప్పవచ్చు. ఎందుకంటే తెలంగాణ అధ్యక్షుని స్థానంలో ఉన్నటువంటి వ్యక్తిఏదైనా స్టేట్‌మెంట్ ఇస్తే దానికి ప్రతిగా వెంటనే ఆ పార్టీ రాష్ట్రనాయకులు స్పందిస్తున్నారు. అలాసంపాదించడంలో ఎటువంటి సంకోచం లేకుండా బాహాటంగానే అధ్యక్షుని మాటలను తిరస్కరిస్తూ వాళ్ల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో పార్టీలైన్‌కు లోబడి రాష్ట్ర నాయకులు పనిచేయట్లేదని చెప్పాలి. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, గ్రూపు రాజకీయాలు ఇవన్నీ కొన్ని సంవత్సరాల నుంచి ఉందని చెప్పుకోవచ్చు. కొన్ని నెలలోవచ్చే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక లాగా విజయాన్ని సాధించాలని ధీమాతో ఉన్నప్పటికీ కాంగ్రెస్‌పార్టీలో ఉన్నటువంటి పలు అంతర్గత సమస్యలు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల్లో ఉన్నటువంటి జోష్ రాష్ట్రనాయకుల్లో, ద్వితీయ శ్రేణి నాయకుల్లో అంతగా కనపడడం లేదు. ఎందుకంటేకొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు కేడర్ బలంగా ఉన్నప్పటికీ కూడా అక్కడ ఉండేటువంటి నాయకత్వం పటిష్టంగాలేకపోవడం కూడా కాంగ్రెస్ కి ప్రధాన సమస్య. ముఖ్యంగా యువ నాయకులపై సీనియర్ నాయకుల ఆధిపత్యం గాని, డామినేషన్ ఇంకా తగ్గలేదు. ఇది కూడా ఒక సమస్యగా చెప్పవచ్చు. 2018ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పలు పార్టీలతో కూటమిగా ఏర్పడి చివరి నిమిషంలో అభ్యర్థుల ఎంపికలో విఫలమైందని చెప్పుకోవచ్చు. చాలా తక్కువ సమయంలోనే అభ్యర్థులను ప్రకటించడం పూర్తిస్థాయిలో ప్రచారం చేసుకోలేకపోవడం అదేవిధంగా కూటమిలోఉన్నటువంటి పొత్తులకు అనుకూలంగా బలమైన అసెంబ్లీ స్థానాల్లో పెద్దగా ప్రభావం లేని అభ్యర్థులను నిలబెట్టడం లాంటి అంశాలు కాంగ్రెస్‌పార్టీ అపజయానికి కారణాలుగా పేర్కొనవచ్చు. అయితే ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీఅభ్యర్థుల ఎంపికలు గాని, నియోజకవర్గాల ఫోకస్‌పై పెద్దగా దృష్టి పెట్టడం లేదా? లేకపోతే గత ఎన్నికల్లో మాదిరిగానే చివరి నిమిషంలో అభ్యర్థులను ఎంపిక చేద్దామని ఉన్నారా అనే విషయం అర్థంకావడం లేదు.కానీ గత ఎన్నికల మాదిరిగా అభ్య



ర్థులను తక్కువ సమయంలో ప్రకటిస్తే మళ్లీ కాంగ్రెస్ 2018 ఫలితాలని చూడవలసి వస్తుంది. ఈ విషయంలో అధికార పార్టీ చాలా ముందస్తుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు పార్టీ సంబంధించినటువంటి ఇన్‌డైరెక్ట్‌గా ప్రచారం కూడా చేసుకుంటుంది.మరోపక్క బిజెపి కూడా పలు కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వెళ్లాలని తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏదిఏమైనా కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమాతో మాజీ మంత్రులు, లోక్‌సభ మాజీ నాయకులు, రాష్ట్రస్థాయి వివిధ పార్టీలకు సంబంధించిన బలమైన లీడర్లు కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నప్పటికీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాళ్లని పూర్తిస్థాయిలో మన స్ఫూర్తిగా అంగీకరించట్లేదా లేకపోతే వారికి పోటీ వస్తున్నారనే అయోమయంలో ఉన్నారా అనే సందేహాలు వస్తున్నాయి. గ్రూపు రాజకీయాలు, ఐక్యంగా ఉండేలా, పార్టీలైన్ దాటి మాట్లాడకుండా ఉండడం లాంటి చిన్న పనులు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లను సాధించడానికి ఆస్కారం ఉంటుంది. అయితే టికాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నటువంటి పరిణామాల దృశ్య కాంగ్రెస్ పార్టీకి శత్రువు కాంగ్రెస్ పార్టీనా అనే భావన కలుగుతుంది. అదే విధంగా కాంగ్రెస్‌పార్టీలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకులు మేమంటే మేము ముఖ్యమంత్రి అభ్యర్థి అని పలువేదికల ద్వారా పలు ఇంటర్వ్యూలలో లేకపోతే అనధికార చర్చాగోష్టుల్లో ప్రకటించుకుంటున్నారు.కానీ అలా ప్రకటించుకునే రాష్ట్రస్థాయి నేతలు కూడా నేడు అసెంబ్లీ ఎన్నికల్లో లేదా లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలవలేని స్థానంలో ఉన్నారని ప్రజలవాదన. అయితే ఈ గ్రూపు రాజకీయాలు ఐక్యత లాంటిఅంశాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి చాలాఅవసరం. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రిపై వ్యవసాయంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా బయట, కాంగ్రెస్‌లో అంతర్గత దుమారానికి దారి తీశాయని తెలుస్తుంది. కర్ణాటకలో ప్రవేశపెట్టిన అటువంటి ఐదు గ్యారంటీలు, ఇక్కడ ప్రకటించేటువంటి హామీలు, డిక్లరేషన్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పని చేయవు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అంతర్గత కుమ్ములాట , గ్రూపు రాజకీయాలు విచ్చలవిడిగా పార్టీలైన్ దాటి ఆరోపణలు చేసుకునేటువంటి పద్ధతి ఎప్పుడైతే మారుతుందో అప్పుడు మాత్రమే కాంగ్రెస్‌పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంటుంది. లేకపోతే మళ్లీ గత ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పార్టీ చవి చూస్తుంది. ఏదిఏమైనప్పటికీ కూడా ఈసారి వచ్చే ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చాలా ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చు. ఎందుకంటే ఈసారి గనుక కాంగ్రెస్‌పార్టీ గెలిచి అధికారంలోకి రాకపోతే ఇప్పుడుఉన్నటువంటి యువతకు కాంగ్రెస్‌పార్టీ ఒకప్పుడు అధికారంలో ఉన్నదని చెప్పుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కర్ణాటకలో అక్కడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలే కాకుండా వారి ఐక్యతకూడా కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయానికి ఒక కారణంగా దోహదపడింది. కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కూడా అదే ఐక్యతతో అదే రకమైనటువంటి స్ఫూర్తితో పనిచేస్తేతప్ప, ఎక్కువ సీట్లని గెలవలేరు. అదేవిధంగా ఎంతసేపు రాష్ట్ర నాయకుల గొడవలు, అసమ్మతి, గ్రూపు రాజకీయాలు తప్ప కార్యకర్తలను, గ్రామాల్లో ఉన్న నాయకులని పట్టించుకోవడం లేదని, యువ నాయకులని పూర్తిస్థాయిలో తయారు చేయడంలో కాంగ్రెస్‌పార్టీ ఫోకస్ చేయట్లే దని విమర్శలు వస్తున్నాయి. ●

# మూడేళ్ల చిన్నారి చేతిలో పేలిన తుపాకి
# యేడాది వయసున్న చెల్లి మృతి

**వాషింగ్టన్, జులై 18:** అమెరికాలోని కాలిఫోర్నియాలో దారుణం చోటు చేసుకుంది. సోమవారం ఓ చిన్నారి పొరపాటున తన సోదరిని చంపుకుంది. ఇంట్లో గన్‌తో ఆటలాడుతూ పొరపాటున ట్రిగ్గర్ నొక్కింది. దీంతో అక్కడే ఆడుకుంటున్న చెల్లి తలలో నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. రక్తపుమడుగులో పడిపోయిన సోదరిని చూసి ఎమర్జెన్సీకి ఫోన్ చేసింది. దీంతో ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బుల్లెట్ గాయంతో రక్తపు మడుగులో పడి ఉన్న యేడాది చిన్నారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే పాప అప్పటికే చనిపోయిందని వైద్యులు ప్రకటించారు. కాలిఫోర్నియాలోని శాన్ డియాగో కౌంటీ ఫాల్ బ్రూక్‌లో అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.30 గంటలకు ఈ ఘోరం జరిగింది. మూడేళ్ల చిన్నారి తన యేడాది వయసున్న చెల్లెల్తో కలిసి ఆడుకుంటూ తుపాకి ట్రిగ్గర్ నొక్కింది. దీంతో ఎదురుగా కూర్చున్న పాప తలలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకున్నామని పోలీసులు తెలిపారు. పాప ప్రాణాలు కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించామని, అయితే ఆసుపత్రికి తరలించేలోగా చనిపోయిందని వివరించారు. అయితే ఇంట్లో పెద్దవాళ్లు ఏమయ్యారు. చిన్నారి చేతికి గన్ ఎలా వచ్చిందని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## బ్రిజ్‌భూషణ్‌కు మధ్యంతర బెయిల్



**న్యూఢిల్లీ,జులై 18:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకేసులో జాతీయ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూకోర్టు మధ్యంతర బెయిల్‌మంజూరు చేసింది. 25 వేల వ్యక్తిగత పూచీకత్తుతో రెండురోజుల బెయిల్ ఇచ్చింది. ఆతడి సన్నిహితుడు సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌కకు కూడా మధ్యంతర బెయిల్ వచ్చింది. బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించాడని ఆరోపిస్తూ వినేశ్‌ఫోగట్, సాక్షి మాలిక్‌సహా పలువురు మహిళా రెజ్లర్లు ఆందోళన చేపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. వినోద్ తోమర్‌పైనా వివిద సెక్షన్లకింద కేసులుపెట్టారు. వాటిపై దర్యాప్తుచేపట్టి జులై 15న కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేసారు. ఈ క్రమంలోనే ఈకేసులో నిందితుడుపై విచారణ జరిపేందుకు తగిన సాక్ష్యాలున్నాయని కోర్టు వెల్లడించింది. జులై 18న కోర్టుముందు హాజరుకావాలని బ్రిజ్‌భూషణ్‌తోపాటు వినోద తోమర్‌కు కూడాకోర్టు సమన్లు జారీచేసింది.

## కుమారుడి ఫీజు కోసం ఆత్మహత్య చేసుకున్న తల్లి!

**చెన్నై, జులై18:** ప్రభుత్వం నుంచి పరిహారం పొందడానికి ఓ మహిళ వేగంగా వస్తున్న బస్సుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకుంది. కుమారుడి కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బు అవసరం పడడమే అందుకు కారణం. ఈ ఘటన తమిళనాడులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సేలం జిల్లాకు చెందిన పాపతి (39) తన కుమార్తె, కుమారుడుతో నివసముంటోంది. స్థానిక కలెక్టర్ ఆఫీసులో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. అతికష్టం మీద కుటుంబాన్ని నెట్టుకొస్తోంది పాపతి. భర్త లేకపోవడంతో 15 ఏళ్లుగా ఒంటరిగా పిల్లల్ని పోషిస్తోంది. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని వారిని ఉన్నత చదువులు చదివిస్తోంది. కుమార్తె ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. కుమారుడు పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్నాడు. కుమారుడికి కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బు తన దగ్గర లేకపోవడంతో తెలిసిన వారిని సహాయం అడిగినా ఎక్కడా అప్పు పుట్టలేదు. తాను చనిపోతే ప్రభుత్వం కొంత డబ్బును పరిహారంగా కుటుంబానికి పరిహారంగా అందిస్తుందని, కుమారుడిని ప్రభుత్వమే చదివిస్తుందని ఆమెను ఒకరు తప్పుదోవ పట్టించారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాపతి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. వేగంగా వస్తున్న బస్సుకు ఎదురెళ్లి ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దీన్ని ముందుగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంగా పరిగణించారు. కానీ ఇదంతా అక్కడున్న సిసి కెమెరాల్లో రికార్డు అవడంతో అసలు నిజం బయటకొచ్చింది. తన తల్లిపై వస్తున్న వార్తలను కుమారుడు కొట్టిపారేసాడు. తన ఫీజు కట్టేందుకు తన బంధువులు సాయం చేశారని తెలిపాడు.



# కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీ కన్నుమూత

**తిరువనంతపురం, జులై 18:** కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజ నేత ఊమెన్ చాందీ(79) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులో చికిత్స పొందుతూ మంగళవారం వేకువ ఝామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన తనయుడు చాండీ ఊమెన్ తన ఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఊమెన్ చాందీ రెండుసార్లు కేరళకు సిఎంగా పనిచేశారు. కేరళ అసెంబ్లీకి 12 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఏకైక రికార్డు కూడా ఈయన సొంతం. ఆయన పార్థివ దేహాన్ని తిరువనంతపురానికి ప్రజా సందర్శనార్థం తరలించారు. స్వస్థలం కొట్టాయంలోనే ఆయన అంత్యక్రియలు జరుగనున్నట్లు తెలిసింది. కేరళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కే. సుధాకరన్‌తో పాటు జాతీయ స్థాయిలోనే కాంగ్రెస్ నేతలు పలువురు ఊమెన్ చాందీ మృతికి సంతాపం ప్రకటించారు. విపక్షాల భేటీ నేపథ్యంలో బెంగళూరులోనే ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. దీంతో అంత్యక్రియలకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 1943 అక్టోబర్ 31వ తేదీన ఊమెన్ చాందీ కొట్టాయం జిల్లా పుతుప్పల్లిలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో అడుగుపెట్టారు. కాంగ్రెస్ యువ విభాగం కేరళ స్టూడెంట్స్ యూనియన్‌లో క్రియాశీలక సభ్యుడిగా వ్యవహరించారు. కొట్టాయం, చంగనాస్సెరీలో ఆయన ఉన్నత విద్యను అభ్యసించారు. ఎర్నాకులం ప్రభుత్వ న్యాయ కళాశాలలో న్యాయవిద్యను పూర్తిచేశారు. కెఎస్‌యు ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనంతరం నేరుగా ఆయన ఎమ్మెల్యేగా పుతుప్పల్లి స్థానం నుంచి పోటీ చేసి నెగ్గారు. 1970 నుంచి పుతుప్పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయనే ఎమ్మెల్యే. 1970, 1977, 1998, 1982, 1987, 1991, 1996, 2001, 2006, 2011, 2016, 2021లో 12 సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారు. 2004-2006 మధ్య, ఆపై 2011-16 మధ్య రెండు పర్యాయాలు ఆయన కేరళకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2006-11 మధ్య కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. సిఎంగానే కాదు, మంత్రిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గానూ ఆయన పనిచేశారు. కరుణాకరన్, ఏకే ఆంటోనీ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో, లేబర్, హోం, ఆర్థిక శాఖ మంత్రిగా ఊమెన్ చాందీ పనిచేశారు. కేరళ అసెంబ్లీకి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి మాత్రమే కాదు, ఐక్యరాజ్యసమితి నుంచి ప్రజా సేవలకుగానూ అవార్డు అందుకున్న వ్యక్తి కూడా ఊమెన్ చాందీ కావడం విశేషం. చివరి రోజుల్లో ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఉన్నారు. ఊమెన్ చాందీ భార్య పేరు మరియమ్మ, ముగ్గురు సంతానం ఉన్నారు వీళ్లకు.

**గొప్ప నేతను కోల్పోయాం.. ఊమెన్ చాందీ మృతిపై ప్రధాని సంతాపం**

కేరళ మాజీ సిఎం, కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ మృతిపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు. ఊమెన్ చాందీ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. కేరళ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన నిరాడంబరమైన వ్యక్తి. ఒక గొప్ప వ్యక్తిని మనం కోల్పోయాం. ఇది చాలా బాధాకరం. మేమిద్దరం ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్న సమయంలో నా మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ఆ తర్వాత నేను ఢిల్లీకి వెళ్లిపోయాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలో ఆయనతో దిగిన ఫోటోలను ప్రధాని ట్విట్టర్‌లో షేర్ చేశారు.

## వర్షాకాల సమావేశాలకోసం ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమాశం

**న్యూఢిల్లీ, జులై 18:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీ ప్రారంభం అవుతుండటంతో ప్రభుత్వం అఃలపక్ష సమావేశం బుధవారం నిర్వహించనున్నది. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని రాజకీయ పక్షాలతోను సమావేశం కావడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే బిల్లులు, చర్చించే అంశాలపై ఈ సమావేశంలో అధికారపక్షం ప్రస్తావనకు తెస్తుంది. సమావేశాలు సజావుగా సాగేందుకువీలుగా ప్రభుత్వం అన్ని విపక్షాల సహకారం కోరడం రివాజు. మణిపూర్ హింసపై నిరసనలు, ఢిల్లీ ఆర్డినెన్స్ ఇతర అంశాలు కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్షం ప్రస్తావనకు తీసుకురానున్నది. అదే విధంగా రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌థంకర్‌కూడా అన్ని రాజకీయ పక్షాల సమావేశం నిర్వహించనున్నారు. అయితే అనేక మంది నాయకులు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదాపడింది.

# సౌదీ ప్రధానితో భారతీయ కుటుంబం లిఫ్ట్‌లో కలవడంతో ప్రధానితో సెల్ఫీలు

**దుబాయ్, జులై 18:** సాధారణంగా దేశాన్ని పాలించే పాలకులు కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది మధ్య బయటకు వస్తారు. సామాన్య ప్రజలు వారిని కలవాలంటే ఎన్నో అపాయింట్‌మెంట్లు కావాలి. చెకింగ్‌లను దాటుకుని వెళ్లాలి. కానీ ఇవేవీ లేకుండా దుబాయ్‌లో ఓ భారతీయ వ్యాపారవేత్త



కుటుంబానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధానితో మాట్లాడే అవకాశం లభించింది. దీంతో ఆ కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ముంబయికి చెందిన భారతీయ వ్యాపారవేత్త వెల్త్ రీసెర్చ్ ఏజెన్సీ హురున్ ఇండియా వ్యవ స్థాపకుడు అనాస్ రెహమాన్ జునైద్. అతని కుటుంబం ఇటీవల దుబాయ్‌ను సందర్శించడానికి వెళ్లింది. స్థానిక అట్లాంటిస్ ది రాయల్ హోటల్‌కు వెళ్లారు. అక్కడ 22వ అంతస్తుకు వెళ్లేందుకు ఎలివేటర్ ఎక్కగా ఉన్నట్లుండి యుఎఇ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అక్కడకు వచ్చారు. సాధారణంగా ప్రధానులు మాల్స్, హోటల్స్‌కు వస్తే అక్కడ సెక్యూరిటీని పెంచుతారు కదా! కానీ అవేమీ లేకుండానే మక్తూమ్ ఓ సామాన్య పౌరుడిలా వచ్చారు. లిఫ్ట్‌లో జునైద్ కుటుంబం ఉన్నా వారిని బయటకు పంపకుండా ప్రధాని కూడా లోపలికి వెళ్లారు. దేశ పాలకుడు తమ పక్కన లిఫ్ట్‌లో ఉండేసరికి జునైడ్ కుటుంబం ఆశ్చర్యపోయింది. ఈ ఫొటోలను జునైద్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ తన ఆనందాన్ని పంచుకున్నాడు. అంత గొప్ప వ్యక్తి మాతో కలిసి లిఫ్ట్‌లో రావడం మా జీవితంలో మరిచిపోలేనిది. ఆయన చాలా నిరాడంబరమైన వ్యక్తి. మాతో సరదాగా మాట్లాడారు. మా పిల్లలతో నేను ఎవరో మీకు తెలుసా? అని అడిగారు. స్నేహపూర్వకంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. నా భార్య సెల్ఫీ అడగగానే నో చెప్పకుండా మాతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. మా కుటుంబ వివరాలు అడిగారు. అసలు ఆయనను కలిసి మాట్లాడిన విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని విన్నాం కానీ మేము దాన్ని స్వయంగా చూశాం. ఈ పర్యటన మా జీవితంలో మచిరిపోలేని మధురమైన జ్ఞాపకం అని జునైద్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# యజమాని కోసం పెంపుడు జాగిలం ఎదురుచూపులు

**యానాం, జులై 18:** పెంపుడు జాగిలాలు ఎంత విశ్వాసపాత్రంగా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తాయి. యజమానులతో వాటి అనుబంధం ఎంత బలంగా ఉంటుందో ఒక ఘటన రుజువుచేసింది. యానాంలో ఇటీవల ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడింది. గోదావరి నది బ్రిడ్జిపైకి వెళ్లిన ఆ యువతి చెప్పులు విడిచి నదిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆ సమయంలో యువతి పెంపుడు కుక్కకూడా అక్కడే ఉంది. అయితే యువతి ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం తెలియని ఆ మూగజీవి ఆ చెప్పులవద్దనే కూర్చుని ఎదురుచూస్తోంది. రాత్రిపగలు ఆశునకం చెప్పులవద్దే కూర్చుని ఉండటం చూసినవారు ఎంతోచలించిపోయారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు రెండు జరిగాయి. డబ్బులకోసం,




ఆస్తికోసం కుటుంబసభ్యులే ఒకరినొకరు హత్యచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో ప్రేమ విశ్వాసమే శ్వాసగా తన యజమానికోసం ఎదురుచూసిన ఆశునకం మానవాళికి ఎన్నో పాఠాలు నేర్పుతోంది. ఈఘటనలో ఆ యువతి విడిచిన చెప్పులదగ్గరే ఉండి జాగిలం ఆరుస్తుండటంతో స్థానికులు అప్రమత్తం అయ్యారు. పోలీసులతో కలిసి గోదావరిలో గాలింపుచర్యలుచేపట్టి మృతదేహం వెలికితీసారు. యువతి కుటుంబసభ్యులు వచ్చి ఆ శునకాన్ని తీసుకువెళ్లేవరకూ అది అక్కడే ఉండిపోయింది. ఇంతకూ చనిపోయిన యువతిపేరు మందాగికాంచన అని పోలీసులు గుర్తించారు. ఆమె యానాంరేవు రోడ్డులో నివసిస్తోంది. ఏం సమస్యలు వచ్చాయో తెలియదు కానీ ఆమె బాలయోగి వారధిపైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.

# అసోం వరదల్లో లక్షకుపైగా నిరాశ్రయులు
# 17 జిల్లాల్లో 441 గ్రామాల్లో వరద భీభత్సం

**గువాహతి, జులై 18:** అస్సాం వరదల్లో ఇప్పటివరకూ ఎనిమిది మంది మృతిచెందినట్లు ప్రభుత్వంప్రకటించింది. సోనిత్‌పూర్‌జిల్లాలో వరదనీటిలో మరొక వ్యక్తి కొట్టుకునిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ వరదల కారణంగా లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.



అస్సాం రాష్ట్ర ఉపద్రవ నివారణ ప్రాధికార సంస్థ వివరాలప్రకారం ఇప్పటివరకూ 1,11, 258 మంది నిరా శ్రయుల యమ్యారు. బార్‌పేట, బిశ్వనాథ్, బొంగై గాంవ్, చిరాంగ్, దారంగ్, ధేమాజి, డిబ్రూఘర్, గోలాఘాట్; కామ్‌రూప్, కామ్‌రూప్(ఎం), లఃంపూర్, మజౌలి, మోరిగాంవ్, నాగాంవ్, నాల్‌బరి, శివసాగర్,సోనిత్‌ఫూర్ ప్రాంతాలు ఇప్పటికీ వరదప్రభావానికి గురై ప్రజలు అల్లాడుతున్నారు. గోల్‌ఘాట్ జిల్లా, శివసాగర్, ధేమాజి జిల్లాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దిఖోవు నది శివసాగర్‌లో ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తోంది. దిసాంగ్, బ్రహ్మపుత్ర నదులు కూడా ప్రమాదస్థాయిని అధిగమించినట్లు ప్రభ్తువం ప్రకటించింది. నాజిరాలో కూడా మృతులు మరింతగా ఉన్నారు. మొత్తం 91,797 పశువులు వరదనీటిలోనే చిక్కుకునిపోయాయి. మౌలికవనరులు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు, నదీఒడ్డున ఉన్న గట్లు, తొమ్మిదిజిల్లాల్లో దెబ్బతిన్నాయి. మరో ఎనిమిది ప్రాంతాల్లో కోతకు గురయ్యాయి. 441 గ్రామాల్లో వరద ప్రభావం ఎక్కువగా ఉంది. మొత్తం 32 రెవెన్యూసర్కిళ్లు, 17 జిల్లాల్లో ఈ ప్రకృతి విలయం తాండవించింది. మొత్తం 85 పునరావాస శిబిరాలను ఏర్పాటుచేసి 3152 మందిని ఆ శిబిరాలకు తరలించారు.



## రాహుల్ గాంధీ పిటిషన్
# జులై 21న సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, జులై 18:** మోడీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. దీనిపై జులై 21న విచారణ చేపడుతామని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ రాహుల్ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు ఇటీవల కొట్టేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువు నష్టం కేసు నమోదైన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఈ యేడాది మార్చిలో తీర్పు వెలువరించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం, పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి, కనీసం రెండేళ్ల శిక్ష పడితే అనర్హత వేటు పడుతుంది.

దీంతో ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన 24 గంటల్లోనే రాహుల్‌పై అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. దీంతో సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో రాహుల్ గాంధీకి కిందికోర్టు శిక్ష విధించడం సరైనదేనని హైకోర్టు తెలిపింది. కింది కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ రాహుల్ పిటిషన్‌ను కొట్టేసింది.

# అమెరికా రహస్యాలన్నీ రష్యా మిత్రదేశానికి లీక్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికాకు చెందిన సైనిక రహస్యాలు, మ్యాప్‌లు, పాస్‌వర్డ్‌లు ఉన్న లక్షలకొద్దీ ఈ మెయిల్స్ రష్యా మిత్రదేశమైన మాలి చేతికి దక్కాయి. దీనంతటికి ఒక టైపింగ్ తప్పు కారణమైంది. సాధారణంగా అమెరికా సైన్యం తమ బృందాలతో కమ్యూనికేషన్ల కోసం ఎంఐఎల్ అనే ఎక్స్‌టెన్షన్ ఉన్న డొమైన్ వాడుతుంది. కానీ చాలా సందర్భాల్లో అమెరికా సైన్యంలోని మారు మెయిల్ చేసే సమయంలో పొరపాటున ఎంఎల్ అని టైపు చేసేవారు. దీంతో ఆ మెయిల్స్ మొత్తం మాలి డొమైన్‌కు వెళ్లాయి. వీటిల్లో అమెరికా ఆర్మీ చీఫ్ పర్యటనలో బసచేసే హోటల్ గది నంబర్ల వంటివి కూడా



ఉన్నాయి. ఈ విషయాన్ని జోహన్నస్ జూర్బిర్ అనే డచ్ వ్యాపారవేత్త గుర్తించారు. అతడు మాలి డొమైన్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నాడు. దాదాపు పదేళ్ల నుంచి లక్షల సంఖ్యలో మెయిల్స్ వచ్చినట్లు అతడు వివరించాడు. తొలుత తమ డొమైన్‌లో లేని మెయిల్స్ అడ్రస్‌లకు కూడా ఎంఎల్ ఎక్స్‌టెన్షన్‌తో మెయిల్స్ రావడాన్ని గమనించాడు. ఆ తర్వాత ఇవి పొరపాటున వస్తున్నట్లు గమనించాడు. దీంతో ఇటువంటి మెయిల్స్‌ను ఓ చోటకు చేర్చడానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ఈ ఏడాది జనవరి నుంచి ఇటువంటివి 1,17,000 ఈమెయిల్స్ వచ్చాయి. వీటిల్లో అమెరికా సైన్యానికి చెందిన మ్యాప్‌లు, పాస్‌వర్డ్‌లు, సైనికుల మెడికల్ రికార్డులు, స్థావరాల ఫొటోలు, స్థావరాల్లో సిబ్బంది సంఖ్య, నౌకాదళ కదలికలు, నౌకల్లో సిబ్బంది వివరాలు, పన్ను వివరాలు వంటి సున్నితమైన సమాచారం ఉంది. మెయిల్స్ దారి మళ్లుతున్న విషయంపై అతడు చాలాసార్లు అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. వీటిల్లో అమెరికా సైనిక సిబ్బంది, సైన్యంతో కలిసి పనిచేసే ట్రావెల్ ఏజెంట్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, ప్రైవేటు కాంట్రాక్టర్లు, ఇతరులు పంపిన మెయిల్స్ అధికంగా ఉన్నాయి. కొన్నాళ్లక్రితం అమెరికా ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ జేమ్స్ మెక్‌కాన్విలీ ఇండోనేషియాలో పర్యటించారు. ఆ పర్యటనలో ఆయన బసచేసిన రూమ్ నంబర్ల సంఖ్యలతో సహా ఉన్న ఈ మెయిల్ కూడా దారి మళ్లింది. దీనిలో గ్రాండ్ హయత్ జకార్తలోని రూమ్ కీ కలెక్షన్ కూడా ఉన్నట్లు సమాచారం. మాలి ప్రభుత్వంతో జోహన్నస్ జూర్బిర్ కాంట్రాక్టు సోమవారంతో ముగిసింది. దీంతో మాలి ప్రభుత్వమే నేరుగా ఈ డొమైన్‌ను ఆధీనంలోకి తీసుకొంది. దీంతో దారి మళ్లిన అమెరికా ఈమెయిల్స్ ఆ దేశం సిబ్బంది చూసే అవకాశం ఉంది. ఇప్పటికే రష్యాకు చెందిన వాగ్నర్ గ్రూప్ గతేడాది నుంచి మాలిలోనే ఉంది. ఉక్రెయిన్ యుద్ధానికి అవసరమైన కీలక పరికరాలను రవాణా చేయడానికి దీనిని కీలకమార్గంగా వాడుకొంటోంది. వాస్తవానికి వాగ్నర్ గ్రూప్ ప్రధాన ఆయుధం సైబర్ దాడులే. అలాంటి గ్రూప్ చేతికి ఇవి దక్కితే అమెరికాకు తిప్పలు తప్పవు. మరోవైపు ఈ విషయాన్ని మాలి డొమైన్‌కు వెళుతున్న ఈ మెయిల్స్‌ను బ్లాక్ చేసినట్లు తెలిపారు.

# జి20 ఆర్థికమంత్రుల సదస్సులో భారత్‌-చైనా ఆర్థిక మంత్రుల భేటీ

**గాంధీనగర్,జులై 18:** భారత్‌లో జరగనున్న జి20 సమావేశాల్లో భాగంగా జరిగిన మూడో జి20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చైనా ఆర్థిక మంత్రి లియూకున్‌తో చర్చలుజరిపారు. వివిధ ప్రభుత్వాల ఆర్థికవ్యవస్థలు, ద్రవ్యోల్బణం, వాణిజ్యం,




మంచి వాణిజ్యవాతావరణం, ఆర్థికవృద్ధి,సమగ్ర అభివృద్ధి అంశాలుగా ఆర్థికమంత్రులు సదస్సులో చర్చించారు. జి20 దేశాల సదస్సుకు అధ్యక్షత వహిస్తున్న భారత్‌ను ఈసందర్భంగా చైనా ఆర్థిక మంత్రి ప్రశంసించారు. ఇప్పటికే అనేక ఫలితాలను భారత్ సాధించిందన్నారు. ఇరువురు మంత్రులు జి20 ఆర్థికవిభాగం అజెండా అంశాలను చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలోప్రపంచస్థాయి బ్యాంకులను అభివృద్ధిచేయడం, అంతర్జాతీయ స్థాయిలో రుణబలహీనతలు, ఆర్థిక సమ్మిళితంకోసం ప్రపంచ భాగస్వామ్యం వంటి అంశాలను కీలకంగా చర్చించారు. అలాగే ఈ సదస్సులోనే లీకున్ జి20 స్వతంత్ర నిపుణుల బృందం కృషిని ప్రశంసించారు. భారత అధ్యక్షతన జరుగుతున్న జి20 సదస్సులోనే ఈ అంతర్జాతీయ బ్యాంకుల ఏర్పాటుపై కసరత్తులుజరగడం సంతోషకరమని అన్నారు. అలాగేచైనా జి20 గ్రూపులో సుస్థిర ఆర్థిక లక్ష్యాల కార్యనిర్వాహక గ్రూపుకు సహఛైర్మన్‌గా వ్యవహరించడం ముదావహమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మూడో జి20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశంనిర్వహించారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ, సుస్థిర ఆర్తిక వనరులు, మౌలికవనరులు, అంతర్జాతీయ పన్నుల వ్యవస్థ వాటిపై ఈ సమావేశంలో చర్చించారు.

## జమ్మూకాశ్మీర్‌లో ఆపరేషన్ త్రినేత్ర-2, నలుగురు ఉగ్రవాదుల హాతం

**శ్రీనగర్, జులై 18:** జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ త్రినేత్ర-2 సత్ఫలితాలను ఇస్తోంది. ఇప్పటి వరకు నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రాత్రి 11.30 సమయంలో భద్రతా దళాలు సింధార ప్రాంతంలో డ్రోన్లను ఎగురవేసి గస్తీ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. మంగళవారం ఉదయం వరకు భారీగా కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ ఆపరేషన్‌ను భారత సైన్యం ప్రత్యేక దళాలు, రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టాయి. పూంఛ్‌లోని సురాన్ కోట్ సమీపంలో సింధార, మైదాన గ్రామాల్లో నలుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సైన్యం పేర్కొంది. వీరి వద్ద ఎకే-47 తుపాకులు, పలు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారరు. వీరు రాజౌరీ, పూంఛ్ ప్రాంతాల్లో భారీగా దాడులు చేయడానికి వచ్చినట్లు వెల్లడించారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో విదేశీయులున్నట్లు సైన్యం తెలిపింది. వీరి స్థావరంలో గ్రనేడ్లు కూడా ఉన్నట్లు వెల్లడించింది. తాజాగా ప్రత్యేక దళం, సైన్యం కాలార్ఝూలా అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. దీంతోపాటు పూంఛ్ ప్రాంతంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.

# ఐఆర్సీటిసి టికెట్‌తోపాటే ఇక ప్రమాదబీమా

**న్యూఢిల్లీ, జులై18:** ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ వెబ్‌సైట్ సాయంతో రోజుకు దాదాపు 15 లక్షల మంది ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. ఇందులో ప్రతి ఒక్కరూ బీమా ప్రయోజనాలకు అర్హులే. కానీ టికెట్ బుక్ చేసుకునే తొందరలో ప్రమాద బీమాను ఎంపిక చేసుకోవటం మర్చిపోతుంటారు. దీంతో ఏదైనా జరగరానిది జరిగినప్పుడు బీమా ప్రయోజాలకు దూరమవుతారు. బాలేశ్వర్ రైలు ఘటననే ఉదాహరణగా తీసుకుంటే ఆ రైల్లోని చాలా మంది ప్రయాణికులు బీమాను ఎంపిక చేసుకోలేదు. దీంతో అందరి ప్రయాణికులకు బీమా సదుపాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఇండియన్ రైల్వే టికెట్ బుకింగ్‌లో చిన్న మార్పు తీసుకొచ్చింది. కేవలం 35 పైసలకే లభించే బీమా సదుపాయాన్ని డిఫాల్ట్ చేసింది. ఐఆర్‌సిటిసితాజా నిర్ణయంతో వెబ్‌సైట్ , యాప్‌లో టికెట్ బుక్ చేసుకునే సమయంలో ట్రావెల్ ఇన్సూరెన్స్ కోసం బీమా ఆప్షన్ పక్కనున్న టిక్ బాక్స్‌ను ప్రత్యేకంగా ఎంచుకొనే పనిలేదు. ఇక నుంచి ఈ ఆప్షన్‌ను ఐఆర్‌టిసిడిఫాల్ట్‌గా ఇస్తోంది. దీంతో టికెట్లు అయిపోతాయేమో అనే తొందరలో బీమా సదుపాయాన్ని ఎంపిక చేసుకోలేదని చింతించాల్సిన పనిలేదు. అయితే ఈ ప్రయోజనాలను వద్దనుకున్న వారు మాత్రం ఆ టిక్ మార్క్‌ను తీసేయవచ్చు. భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ నియమాల ప్రకారం ఏ సంస్థ కూడా బీమాను



డిఫాల్ట్‌గా ఇవ్వరాదు. ఐఆర్‌సిటిసికి మాత్రం వెసులుబాటు ఇచ్చింది. ఈ బీమాను ఎంచుకుంటే ప్రయాణికుడికి రూ.10 లక్షల బీమా సదుపాయం లభిస్తుంది. రైలు ప్రమాదంలో మరణిస్తే లేదా శాశ్వతంగా అంగవైకల్యం ఏర్పడి మరే పని చేయలేని పరిస్థితి ఎదురైతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు అందిస్తారు. తీవ్రంగా గాయపడిన అంగవైక్యం ఏర్పడినప్పుడు రూ.7.5 లక్షల వరకు బీమా సొమ్ము పొందవచ్చు. క్షతగాత్రులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల వరకు అందిస్తారు. బీమా పాలసీని ఎంచుకున్న ప్రయాణికులు నామినీ వివరాలను జత చేయాల్సి ఉంటుంది.

నామినీదారు లేదా ప్రయాణికులు ఈ బీమాను క్లైమ్ చేసుకోవాలనుకుంటే సంబంధిత పత్రాలను తీసుకుని దగ్గర్లో ఉన్న బీమా సంస్థను సంప్రదించాలి. ప్రమాదం జరిగిన నాలుగు నెలల్లో బీమా తీసుకున్న వ్యక్తి వీటి ప్రయోజనాలను పొందుతారు. ఒకవేళ నామినీ వివరాలు అందకపోయినా నామినీ వ్యక్తి చనిపోయినా వారసులు ఈ బీమా ప్రయోజనాలు పొందుతారు.

# డిఎస్సీ ప్రకటించకపోతే ప్రగతిభవన్ ముట్టడి

## టీచర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సర్కార్

## సిఎం కెసిఆర్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** డిఎస్సీ నోటిఫికేషన్ వారం రోజులలో ప్రకటించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదంతో సాగిన ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రాధన్యత చూపడంలేదని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు బహిరంగలేఖ రాస్తు భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అసహనంను వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులను అక్కడే వదిలేశారు. మిగులు రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చారు. అనవసర ఆర్బాటాలకు పోయి ప్రజాధనం వృథా చేస్తున్నారు. తొమ్మిదేళ్ళలో ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్ని? భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని ? ఇదిగో అదిగో అంటూ నిరుద్యోగుల్ని ఊరించి వారిని నిండా ముంచారు ముఖ్యంగా టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేశారని సిఎంను లేఖలో కొమటిరెడ్డి నిందించారు. 2016, 2017, 2020లో మూడుసార్లు మాత్రమే టెట్ నిర్వహించగా లక్షలాది మంది అర్హత పొంది నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో వేలసంఖ్యలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

2020లో డిసెంబర్‌లో డిఎస్‌సి నోటిఫికేషన్ వేస్తానని ప్రకటించారు ఇప్పటికి నోచుకో లేదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో ఆరునెలకు ఒక టెట్, రెండేళ్ళకు ఒక డిఎస్‌సి నోటిఫికేషన్ వేసేవారమని చరిత్రను తన లేఖలో ఆవిష్కరించారు. మీ హయాంలో నిరుద్యోగం పెరిగిపోయింది. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ధర్నాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

# భార్యను గొంతు నులిమి చంపాడు

**మిరుదొడ్డి, జులై 18, ప్రభాతవార్త :** కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు.. భార్యను గొంతు నులిమి హత్య చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండలం చల్మెడకు చెందిన రేణుక, తిరుమలయ్య కుమార్తె భవాని(23)ని మిరుదొడ్డికి చెందిన పూస కనకరాజుతో సంవత్సరం క్రితం పెళ్లి చేశారు. అయితే కొద్దిరోజులుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో వారం క్రితం కులపెద్దల సమక్షంలో పంచాయితీ చేశాక తల్లిదండ్రులు భవానిని కాపురానికి పంపించినట్లు తెలిపారు.

మంగళవారం భవానిని గొంతు నులిమి హత్య చేసిన భర్త కనకరాజు పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ భవాని కుటుంబీకులు, బంధువులు మిరుదొడ్డి గజ్వేల్ రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని బాధితులను శాంతింపచేశారు.

# అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతులు మంజూరు

## రహదారుల విస్తరణ, విద్యుత్ లైన్ల ప్రతిపాదనలకూ ఆమోదం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** తెలంగాణకు సంబంధించిన పలు కారణాలతో పెండింగ్‌లో ఉన్న 23 అభివృద్ధి పనులకు కేంద్ర వన్య ప్రాణి బోర్డు ఆమోదం తెలిపింది. ఢిల్లీలో జరిగిన నేషనల్ వైల్డ్ బోర్డు సమావేశంలో ఈమేరకు చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుపై నిర్మించ తలపెట్టిన లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్(ఖానాపూర్ పరిధి) పథకానికి వైల్డ్‌లైఫ్ బోర్డు అనుమతి ఇచ్చింది.

సాగునీటి శాఖ ప్రతిపాదనలకు అటవీశాఖ నిబంధనల మేరకు వైల్డ్ లైఫ్ బోర్డు ద్వారా అనుమతులు సాధించింది. 3.17 హెక్టార్ల అటవీ భూమిని ఈ ప్రాజెక్టు కోసం మళ్లించేందుకు కేంద్రం అంగీకారం తెలిపినట్లు సమావేశానికి హాజరైన అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్‌ఎం.డోబ్రియాల్ తెలిపారు. దీంతో పాటు తీవ్ర వాద ప్రభావిత జిల్లాల్లో రహదారుల నిర్మాణ, వెడల్పుకు సంబంధించి 11 ప్రతిపాదనలకు ఐదు పంచాయతీరాజ్ రహదారులకు, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్‌లో విద్యుత్ లైన్ ప్రతిపాదనలకు నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు ఆమోదం తెలిపింది.

# జిహెచ్‌ఎంసిలో భారీగా డిప్యూటీ కమిషనర్ల బదలీలు

## ఒకేసారి 26 మంది బదలీ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసి పరిధిలో డిప్యూటీ కమిషనర్‌లను బదిలీ చేస్తూ కమిషనర్ రోనోల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఒకేసారి 26 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన నాలుగు సంవత్స రాలలో బదిలీలు జరగలేదు. మంగళవారం ఒక్కసారే భారీగా డిప్యూటీ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఇటీవల వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారికి పోస్టింగ్ ఇవ్వగా, జిహెచ్‌ఎంసిలో విధులు నిర్వహించే ముగ్గురికి మాత్రం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయానికి రిపోర్టు చేయాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బదిలీలు జరిగాయి. సంవత్సరాల తరబడి అక్కడ ఉన్నవారిని కదిలిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

| సం. పేరు | సర్కిల్‌ప్రస్తుతం | సర్కిల్‌బ్రదలీ స్థానం |
|---|---|---|
| 1. ఎన్.శంకర్ | 1-కాప్రా | 30-బేగంపేట |
| 2. పి.ముఖుంద్‌రెడ్డి | 30-బేగంపేట | 21-చందానగర్ |
| 3. అరుణకుమారిచరాన్ | 2-ఉప్పల్ | 5-సరూర్‌నగర్ |
| 4. హెచ్.కృష్ణయ్య | 5-సరూర్‌నగర్ | 24-కుకట్‌పల్లి |
| 5. మారుతి దివాకర్ | 3-హయత్‌నగర్ | 16-అంబర్‌పేట |
| 6. కె.వి.వేణుగోపాల్ | 16-అంబర్‌పేట | జిహెచ్‌ఎంసి ప్రధానకార్యాలయం |
| 7. ఎస్.ఎన్.సూర్యనారాయణ | 9-చార్మినార్ | 27-అల్వాల్ |
| 8. నాగమణి | 27-అల్వాల్ | జిహెచ్‌ఎంసి కార్యాలయం |
| 9. డి.జగన్ | 11-రాజేంద్రనగర్ | 12-మెహదిపట్నం |
| 10. ఎంకెఐ అలీ | 12-మెహదిపట్నం | జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం |
| 11. బి.శ్రీనివాసులు | 13-కార్వాన్ | 2-ఉప్పల్ |
| 12. జి.రజినికాంత్‌రెడ్డి | 18-జుబ్లిహిల్స్ | 20-శేరిలింగంపల్లి |
| 13. ఎ.రమేష్ | 19-యూసుఫ్‌గూడ | 23- మూసాపేట |
| 14. కె.రవికుమార్ | 23-మూసాపేట | 11-రాజేంద్రనగర్ |
| 15. ఎ.సుదాన్ష్ | 21-చంద్రానగర్ | 29-సికింద్రాబాద్ |
| 16. టి.దశరథ్ | 29-సికింద్రాబాద్ | 4-ఎల్‌బినగర్ |
| 17. డి.బాలయ్య | 22-ఆర్‌సిపురం | 14-గోషామహల్ |
| 18. డి.దక్కునాయక్ | 14-గోషామల్ | 9-చార్మినార్ |
| 19. పి.రవీంద్రకుమార్ | 24-కుకట్‌పల్లి | 3-హయత్‌నగర్ |
| 20. వి.ప్రశాంతి | 26-గాజులరామారం | 18-జుబ్లీహిల్స్ |
| 21. ఎల్‌పి మలయ్య | జెసి శేరిలింగంపల్లి | 26-గాజులరామారం |
| 22.ఎ.సురేష్ | అసిస్టెంట్‌మున్సిపల్‌కమిషనర్ | 22-ఆర్‌సి పురం |
| 23 మహ్మద్‌యూసుఫ్ | ఎంసి ఇబ్రహింపట్నం | 13- కార్వాన్ |
| 24. చంద్రశేఖర్ | ఎంసి సంగారెడ్డి | 19-యూసుఫ్‌గూడ |
| 25. సత్యబాబు | ఎంసి నార్సింగ్ | 25-కుత్బుల్లాపూర్ |
| 26. మంగతాయారు | 25-కుత్బుల్లాపూర్ | జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం |

# రేవంత్‌తో తీగల కృష్ణారెడ్డి భేటీ

## కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురు నేతల ఆసక్తి

## నేడు హస్తినకు రేవంత్, ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

## 20న ఖర్గే సమక్షంలో పలువురు నేతల చేరిక

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు పలువురు నేతలు ఆసక్తి చూపుతున్నారు. కర్ణాటక ఫలితాల తరువాత ఊపు మీదున్న హస్తం పార్టీలో చేరికలు మొదలయ్యాయి. మొన్నటి వరకు ఆషాడమాసం కావడంతో చాలా మంది ఆసక్తి చూపలేదు. అధిక శ్రావణమాసం కావడంతో నేతలు పార్టీలో చేరేందుకు మొదలు పెట్టారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ల నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తిచూపుతున్నారు. గురువారం(ఈనెల 20) ఏఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో చేరేందుకు పలువురు నేతలు సిద్దమయ్యారు. అందులో భాగంగానే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు.

### మళ్లీ కాంగ్రెస్‌లోకి తీగల

హైదరాబాద్ మాజీ మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యేయ తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు, రంగారెడ్డి జెడ్‌పి చైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. వారు ఇప్పటికే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవహారాలం ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రేలతో సమావేశం అయినట్లు సమాచారం. మహేశ్వరం స్థానం నుంచి పోటీచేసి ఓడిపోయిన తరువాత తీగల బిఆర్‌ఎస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించలేదు. అదే సగ్మెంట్ నుంచి గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతో ఆయన పార్టీకి దూరం అయ్యారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌కు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నది వీరేనా?

బిజెపి మాజీ నేత యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కపిలవాయి దిలీప్‌కుమార్, ముథోల్‌కు చెందిన రామారావు పటేల్, కోదాకు చెందిన శశిధర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నుంచి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సిద్దిపేట జిల్లాకు చెందిన గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్, గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్‌పర్సన్, బిఎస్‌పి నుంచి పోటీ చేసిన ముత్యాల సునీల్‌రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దమవుతున్నట్లు సమాచారం.

### కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన సూర్యాపేటకు



చెందిన పలువురు నేతలు ఉన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల మధు, మార్కెట్ కమిటీ డైరక్టర్ రాంబాబులు ఉన్నారు. జుబ్లిహిల్స్‌లోని నివాసంలోని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కెసిఆర్ మాటలకు, చేతలకు ఎంతో వైరుధ్యం

- మరో పోరాటానికి కలం వీరులు సిద్ధం కావాలి
- జర్నలిస్టుల మహాధర్నాలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 18, ప్రభాతవార్త:** కెసిఆర్ మాటలు పేదల కోసం, చేతలు పెద్దల కోసం ఉంటాయని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద సుప్రీంకోర్టు తీర్పు మేరకు పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాలను జేఎన్‌జే హౌసింగ్ సొసైటీకి కేటాయించాలని కోరుతూ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

కష్టాలు వస్తే ప్రపంచం దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులే ధర్నా చేయాల్సి రావటం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ వ్యతిరేకులను ఉక్కిరి బిక్కిరి చేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు సొంత ఇల్లు, పిల్లల చదువు, కుటుంబ ఆరోగ్యం కోసం ప్రభుత్వం సహాయం చేస్తుందని ఎదురు చూస్తున్నారు కానీ నేటి వరకు వారికి ఏమీ దక్క లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు స్థలాలు ఇవ్వమని తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఎందుకు జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వేల ఎకరాల భూములు మాయం చేశారు, ఐటీ కంపెనీలకు జాగాలు ఇచ్చారు, రియల్ ఎస్టేట్‌కు భూములు అమ్ముకున్నారు కానీ జర్నలిస్టులకు మాత్రం రెండు వందల గజాల జాగా ఇవ్వటం లేదని ధ్వజమెత్తారు. వరంగల్ పోయి హైదరాబాద్ జర్నలిస్టులు అసూయపడేలా ఇల్లు కట్టిస్త అని చెప్పాడు కానీ చేయలేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కొనసాగితే మంచిది కాదని ప్రజలందరూ అనుకుంటున్నారని, కేసీఆర్ ప్రభుత్వం కూలటం ఖాయమని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం కాదు కదా మీ భూములు ఎవరూ ఆపలేరని, మీ భూమి మీకు వచ్చే వరకు మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మల్లు రవి, పీఓడబ్ల్యూ సంధ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతా మూర్తి, ఇందిరా శోభన్ తదితరులు హాజరై సమ్మె చేస్తే, ధర్నా చేస్తే కవర్ చేయాల్సిన జర్నలిస్టులు ఇదే ధర్నాచౌక్‌లో ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గంజాయి మత్తులో తల్లిని చంపిన కిరాతకుడికి జీవిత ఖైదు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న యువకులు ఎన్ని ఘోరాలకు పాల్పడుతున్నారో తేటతెల్లం చేసే ఉదంతమిది. గంజాయి మత్తులో వున్న ఓ యువకుడు తనకు డబ్బులు కావాలని తల్లిని కోరగా, అందుకు ఆమె నిరాకరించడంతో వంట గదిలోని కత్తితో హత్య చేసిన తనయుడి కిరాతకమిది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించి, స్వల్ప వ్యవధిలో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా తల్లిని చంపిన రాక్షసుడికి న్యాయమూర్తి జీవిత ఖైదు శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను సంజీవ రెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. 2021 జనవరి తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సంజీవ రెడ్డి నగర్ పరిధి లోని బల్కంపేట్‌లో బెకండ సంతు అలియాస్ బంజాల్ సంతు ఊరఫ్ బంటి (22) అనే యువకుడు గంజాయి మత్తులో ఇంటికి వచ్చి తల్లి సంగీత (50)ను డబ్బుల కోసం వేధించాడు. అప్పటికే చాలా కాలంగా గంజాయి అలవాటు వున్న ఈ యువకుడు ఆ రోజున విచక్షణ కోల్పోయి తల్లిని డబ్బుల కోసం వేధించగా ఆమె తన వద్ద డబ్బులు లేవని ఖరాకండిగా చెప్పేసింది. దీంతో సంతు ఇంటి తలుపులను మూసివేసి వంట గదిలోని కత్తిని తీసుకుని తల్లి కడుపులో అదేపనిగా పలుమార్లు పొడిచి చంపేశాడు. అనంతరం దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే సంజీవ రెడ్డి నగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని తల్లిని హత్య చేసిన సంతును అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. దీని తరువాత స్వల్ప వ్యవధిలోనే నాంపల్లి ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి అప్పటి నుంచి ఏడాదిన్నర పాటు వాదోపవాదాలు జరిగాయి. ఈ కేసుకు సంబంధించి న్యాయమూర్తి డి. రమాకాంత్ మంగళవారం తీర్పు చెబుతూ తల్లిని చంపిన సంతుకు జీవిత ఖైదు శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి వుంటుంది. కాగా ఈ కేసులో దర్యాప్తు అధికారిగా సంజీవ రెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు వ్యవహరించగా అదనపు పిపిగా ముకుంద రెడ్డి వ్యవహరించారు. పోలీసు స్టేషన్ నుంచి సహాయ కులుగా కానిస్టేబుళ్ల వేణుగోపాల్ రావు, బలరాం వ్యవహరించారు.



జీవిత ఖైదు శిక్ష పడిన సంతు (ఫైల్)

# పెండింగ్‌లో ఉన్న రైల్వే స్టాప్ రిక్వెస్ట్‌లకు గ్రీన్‌సిగ్నల్

## చొరవ తీసుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు ముఖ్యమైన రైళ్లను తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ముఖ్యమైన స్టేషన్‌లలో ఆపాలంటూ దీర్ఘకాలంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాలను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కొంతకాలం క్రితం కలిసి వివరించారు. ఆయా స్టేషన్‌లలో వివిధ ముఖ్యమైన రైళ్లను ఆపడం ద్వారా ప్రజలకు కలిగే సౌకర్యం గురించి వివరించారు. దీనిపై అధికారులతో మాట్లాడిన రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ తాజా ఈ డిమాండ్‌ను అంగీకరిస్తూ ఆయా రైల్వే స్టేషన్‌లలో వివిధ ప్రధానమైన రైళ్లను ఆపనున్నట్లు కేంద్ర మంత్రి అధికారికంగా ప్రకటించారు.

తెలంగాణలో: బెల్లంపల్లి, సిర్పూర్-కాగజ్‌నగర్, మహబూబ్‌నగర్, షాద్‌నగర్ రైల్వేస్టేషన్లు

ఎపిలో : పిడుగురాళ్ల, నడికుడి, సత్తెనపల్లి, డోర్నకల్, బొబ్బిలి, దువ్వాడ, పీలేరులు ఉన్నాయి.

# మూడు పంటలు అబద్ధం.. 24 గంటల కరెంటు పచ్చిఅబద్ధం

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మూడు పంటలు అబద్దం, 24గంటల కరెంటు పచ్చి అబద్దం అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ట్వీట్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగాణికి నీళ్లిచ్చామని దొర చెప్తుంటే, సాగుకు చుక్క నీరు లేక, కాలువల వెంటే బోర్లు వేసుకునే దుస్థితి రైతులది అన్నారు. మండుటెండల్లో మత్తడి పారుతుందని కెసిఆర్ దొంగ పండగలు చేస్తున్నారననఖనరు. నారుమడికైనా కాసిని నీళ్లు లేవనేది రైతుల వాదన అన్నారు. తొమ్మిది సంవత్సరాలలో బోర్లకు అదనంగా 15లక్షల కొత్త బోర్లు పడ్డాయంటే దొరగారి డ్రీమ్స్ ప్రాజెక్టు పనితీరు చెప్పనక్కర్లేదన్నారు. మసిపూసి మారేడు కాయ చేసినట్లు, కెసిఆర్ కట్టిన కాళేశ్వరం, గోదారి నీళ్లను గోదారిలో ఎత్తిపోయడానికే అన్నారు. రూ.38వేల కోట్లతో మహానేత కట్టాలనుకున్న తెలంగాణ జీవధార అన్నారు. ప్రాణహిత-చేవెళ్లను రీ డిజైనింగ్ చేసి కల్వకుంట్ల కుటుంబానికి కమిషన్ల దారగామార్చాడన్నారు. కోటి ఎకరాల పేరుతో కోటి భ్రమలే తప్ప లక్ష ఎకరాలకు దిక్కులేదన్నారు. 1.51లక్షల కోట్లతో ప్రపంచం గర్వించదగిన ప్రాజెక్టు కట్టి, ఫాంహౌజ్‌కి తప్ప తెలంగాణ మాగానికి పారింది లేదన్నారు. బోరు ఉంటే సాగు, లేకుంటే పడావులా ఉంది తెలంగాణ వ్యవసాయం అన్నారు. పనికిరాని ప్రాజెక్టులకు వేల కోట్ల కరెంటు బిల్లు కట్టే దొరగారు, రైతులకు సరిపడా కరెంటు మాత్రం ఇవ్వడం లేదన్నారు. పంటల్ని ఎండబెట్టి, రైతుల్ని రోడ్లపైకి ఈడ్చి పట్టుమని 8గంటలు ఇయ్యలేనోళ్లు, 24గంటలు ఇస్తుంటే అంటుంటే దయ్యాలు వేదాలు పలికినట్లు ఉందన్నారు. 24గంటల ఉచిత విద్యుత్ అబద్దం అనడానికి ట్రాన్స్ కో, జెన్‌కో సిఎండిలు చేసిన వ్యాఖ్యలే నిదర్శనం అన్నారు.



మద్యం మత్తులో దుకాణదారుడిపై దాడిచేసిన కేసులో జైలుశిక్ష పడిన నలుగురు యువకులు

# కూల్‌డ్రింక్ దుకాణదారుడిపై దాడి కేసులో నలుగురికి 18 రోజుల జైలుశిక్ష

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** మద్యపాన సేవనం వల్ల జరిగే అనార్థల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ క్రమంలో తప్పతాగిన నలుగురు యువకులు ఓ దుకాణదారుడిపై దాడిచేయడంతో పాటు నానా రభస చేయగా వారికి 18 రోజుల జైలు శిక్ష విధిస్తూ పదవ మెట్రోపాలిటన్ కోర్టు తీర్పు చెప్పింది. దీనికి సంబంధించిన వివరాలను సంజీవ రెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 16వ తేదీన సంజీవ రెడ్డి నగర్‌లోని బాపునగర్‌లో సాయంత్రం వేళ బేగంపేట్‌కు చెందిన రాకి పిలిప్స్ (20), మహమ్మద్ అర్బాజ్ (20), సనత్ నగర్‌కు చెందిన మహమ్మద్ మాజ్ ఖాన్ (20), మహమ్మద్ తైమూర్ (20) అనే యువకులు తప్పతాగిన స్థితిలో ఓ కూల్ డ్రింక్ దుకాణం వద్దకు వెళ్లారు. అనంతరం అక్కడ కూల్ డ్రింక్ సీసాలు తీసుకుని డబ్బులు ఇవ్వలేదు. దీనిపై దుకాణ దారుడు డబ్బులు అడగగా నలుగురు యువకులు అతనిపై దాడిచేసి కొట్టడంతో పాటు రభస సృష్టించారు. దీంతో దుకాణదారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే రంగంలో దిగిన పోలీసులు నలుగురు యువకులను అరెస్టు చేసి పెట్టి కేసు నమోదు చేశారు. ఈ నలుగురిని మంగళవారం నాడు నాంపల్లిలోని పదవ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరు పరిచారు.

ఈ కేసును విచారించిన న్యాయమూర్తి లక్ష్మణ్ రావు మద్యం మత్తులో అకారణంగా దుకాణదారుడిపై దాడిచేసిన నలుగురు యువకులకు 18 రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం నలుగురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# వరుస చైన్‌స్నాచింగ్‌ల ముఠా అరెస్టు

## ఒకేరోజు నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 18, ప్రభాతవార్త:** ఒకేరోజు వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడి పోలీసులకు సవాల్ విసిరిన నిందితుల ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఒకేరోజు గంటల వ్యవధిలో నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్‌స్నాచింగ్‌లు చేసి మహారాష్ట్రకు పారిపోయిన నిందితులను సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వలపన్ని పట్టుకున్నారు. నలుగురు నిందితుల ముఠాలో ముగ్గురు నిందితులు పాతనేరస్థులు కావడం విశేషం. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం గచ్చిబౌలిలోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ డిసిపి శిల్పావల్లి వెల్లడించారు... మహారాష్ట్రలోని ముంబయి నగరానికి చెందిన తన్వీర్‌ఖాన్(36) సంగారెడ్డికి వలస వచ్చి ఓ ఎంబ్రాయిడరీ దుకాణంలో పనిచేస్తున్నాడు. గతంలో అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఓ కేసులో నిందితుడిగా ఉన్న తన్వీర్‌ఖాన్ సులభంగా డబ్బు సంపాదించడం కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈమేరకు మహారాష్ట్రలోని ముంబయిలో ఉండే తన స్నేహితులైన ఆటోడ్రైవర్ అమ్జద్ ఇక్బాల్ షేక్(36), స్విగ్గి డెలివరీ బాయ్ నూరేన్ షౌఖత్ హుస్సేన్‌ఖాన్(34), థానేలో ఉండే విజయ్ కమల్‌కాంత్ యాదవ్(37)లతో కలిసి ఓ ముఠాగా ఏర్పడి చైన్‌స్నాచింగ్‌లు చేయాలని నిర్ణయించుకున్నారు.

తన్వీర్ సంగారెడ్డిలో ఉంటుండడంతో అతను ఇచ్చిన సమాచారం ఆధారంగా అమ్జద్, నూరేన్‌లు వచ్చి స్నాచింగ్‌లు చేయాలని నిర్ణయించుకున్నారు. తమ పథకంలో భాగంగా ముంబయి నుంచి వచ్చిన అమ్జద్, నూరేన్‌లను జూలై 13వ తేదీన తన్వీర్ సంగారెడ్డి నుంచి తన హోండా యాక్టివా వాహనం మీద ఆర్‌సి పురం తీసుకువచ్చి వదిలిపెట్టాడు. అనంతరం అమ్జద్, నూరేన్‌లు 13వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ఆర్‌సి పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటిముందు నిలిపి ఉంచిన ఓ పల్సర్ ద్విచక్రవాహనం (టిఎస్08 హెచ్‌సి5483)ని చోరీ చేశారు. చోరీ చేసిన వాహనం మీద నూరేన్ వాహనం నడుపుతుండగా, అమ్జద్ వెనుక కూర్చొని మియాపూర్‌కు వచ్చారు. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్‌లో 12.30 గంటలకు గుడినుంచి ఇంటికి వెళ్తున్న మహిళ మెడలో గొలుసు స్నాచింగ్ చేసేందుకు యత్నించి విఫలమయ్యారు. అక్కడి నుంచి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్‌కు చేరుకున్న నిందితులు 1.15గంటలకు స్కూల్ నుంచి తన మనుమడు, మనుమరాలిని తీసుకువస్తున్న వృద్ధురాలి మెడలో 5 తులాల బంగారు పుస్తెల తాడును స్నాచింగ్ చేసి పారిపోయారు.

అక్కడి నుంచి అదే ద్విచక్రవాహనం మీద నేరుగా సంగారెడ్డి వెళ్లిన నిందితులు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సంగారెడ్డి పట్టణంలో ఓ మహిళ మెడలో చైన్‌స్నాచింగ్ చేశారు. అప్పటి వరకు వీరు ధరించిన దుస్తులను మార్చుకొని తిరిగి మియాపూర్‌కు వచ్చిన నిందితులు రాత్రి 7.30 గంటల ప్రాంతంలో మియాపూర్ డిమార్ట్ వద్ద ఓ మహిళ మెడలో చైన్‌ను స్నాచింగ్ చేసి పారిపోయారు. ఈ విధంగా చోరీచేసిన వాహనంతో ఒకేరోజు గంటల వ్యవధిలో మూడు స్నాచింగ్‌లకు పాల్పడి ముంబయికి తీరిగి





సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శిల్పావల్లి

వెళ్లిపోయారు. అక్కడ వీరి స్నేహితుడు విజయ్‌కమల్ కాంత్‌కు చోరీ చేసిన సొత్తును అమ్మేందుకు ఇచ్చారు. కాగా గంటల వ్యవధిలో చోటుచేసుకున్న చైన్‌స్నాచింగ్‌ల మీద మియాపూర్, చందానగర్, సంగారెడ్డి, ఆర్‌సిపురం పోలీసులు కేసులు నమోదు చేసుకొని ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. ఈమేరకు నిందితులు అమ్జద్, నూరేన్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు వారు ఇచ్చిన సమాచారంతో తన్వీర్‌ఖాన్, విజయ్ యాదవ్‌లను సైతం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 5లక్షల విలువైన 8తులాల బంగారు ఆభరణాలు, ద్విచక్రవాహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో అమ్జద్ షేక్ గతంలో 14కేసుల్లో నిందితుడని, నూరేన్ షౌఖత్ సైతం సైదాబాద్ పరిధిలో ఓ కేసులో, విజయ్ యాదవ్‌తో కలిసి ముంబయిలో ఓ హత్య కేసులో నిందితులని పోలీసులు తెలిపారు. ఈమేరకు నిందితుల మీద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# కుటుంబ రాజకీయాలే విపక్ష కూటమి

● ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 18:** దేశంలోని విపక్షాలన్నీ కూడా కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని, వారి ఫోకస్ అంతా ఒకే కుటుంబంపై ఉంటుందని, దేశంపై ఎంతమాత్రం ఉండదని, వారికంటూ ముందు కుటుంబం ఆతర్వాతనే దేశం అని ప్రధాని మోడీధ్వజమెత్తారు. అవినీతి వారి లక్ష్యమని, అతిపెద్ద కుంభకోణం, భారీ అవినీతి వ్యక్తి, అలాంటివారే ఉన్నతపదవులకోసం తహతహలాడుతున్నారని ఆయన అన్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లోని వీరసావర్కర్ ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రజలకోసం, ప్రజలచేత, ప్రజలమనుగడకోసమని అయితే విపక్షాల మంత్రం మాత్రం కుటుంబంకోసం, కుటుంబంచేత, కుటుంబప్రయోజనాల కోసం అని అర్థం వస్తుందని ఎద్దేవాచేసారు. 26 విపక్షాలు బెంగళూరులోనిర్వహించిన సమావేశాన్ని పరిగణనలోనికి తీసుకుని మోడీ పైవ్యాఖ్యలుచేసారు. ప్రస్తుతం నిర్వహించిన విపక్ష కూటమి సమావేశం అంటే కరుడుగట్టిన అవినీతిపరుల సమావేశం అని ఎద్దేవాచేసారు. వీరి కలయిక అంతాకూడా అవినీతిని ప్రోత్సహించేందుకేనని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు డిఎంకెకు క్లీన్‌చిట్ ఇచ్చాయని, తమిళనాడులో అవినీతికేసులున్నా ఆపార్టీకి క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. వామపక్షాలు, కాంగ్రెస్‌కూడా పశ్చిమబెంగాల్ ఎన్నికల హింసపై మౌనంగా ఉన్నాయని, వారి కేడర్‌పై దాడులుచేసినా మౌనంగా ఉన్నాయన్నారు. దేశంలో నిరుపేదల సంక్షేమం, చిన్నారుల సంక్షేమం వారికి పట్టదన్నారు. వారి కసిన ఉమ్మడిప్రణాళిక మొత్తం కుటుంబ అవినీతికోసమేనని, ఆయన అన్నారు. ఈ వంశపారంపర్య రాజకీయాలు కొనసాగిస్తున్న పార్టీలు కుటుంబమంత్రంతోనే ముందుకుపోతున్నాయన్నారు. వారందరికీ కుటుంబమే ప్రాధాన్యమని దేశంపట్టదని మోడీ ఎద్దేవాచేసారు. పోర్టుబ్లెయిర్‌లో 710 కోట్లతోనిర్మించిన టెర్మినల్‌తో ద్వీపకల్ప రాష్ట్రం ఇతర దేశంలోని నగరాలకు లింక్ ఏర్పాటుతుందన్నారు. మొత్తం 40,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో టెర్మినల్‌భవనంనిర్మించారు. సాలీనాసుమారు 50 లక్షల ప్రయాణీకులు రాకపోకలకు అనువుగా ఈ టెర్మినల్ ఉంటుంది. మొత్తం టెర్మినల్ 100శాతం సహజసిద్ధమైన లైటింగ్ 12 గంటలపాటు అందిస్తుందని, పైకప్పుపై స్కైలైట్లు ఏర్పాటుచేసినట్లు మోడీ వివరించారు.



లండన్‌లో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని కలిసిన ప్రవాస భారతీయులు, అక్కడ విద్యనభ్యసిస్తూ ఉద్యోగాలు చేస్తున్న తెలంగాణ యువకులు

## 10 మంది అదనపు ఎస్పీల బదిలీ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణలో పలువురు పనిచేస్తున్న 10 మంది అదనపు ఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా మంగళవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. మహేశ్వరం అదనపు డిసిపిగా సత్యనారాయణ, ఎల్బీ నగర్ అదనపు ఎస్పీగా నరసింహా రెడ్డి, పశ్చిమ మండల అదనపు డిసిపి గా హనుమంతరావు నియమితులయ్యారు. పశ్చిమ మండల అదనపు డిసిపిగా వున్న ఇక్బాల్ సిద్దిని డిజిపి ఆఫీసుకు బదిలీ చేశారు. ఎన్. వెంకటరమణను మల్కాజిగిరి అదనపు డిసిపిగాను, పి. అశోక్‌ను సంగారెడ్డి అదనపు ఎస్పీగాను, జి శ్రీనివాసును ఆర్థిక నేరాల విభాగంలోనూ మధుసూదనరావును ఉత్తర మండల డిసిపిగా నూ, రఫీక్‌ను డిజిపి కార్యాలయానికి, సత్యనారాయణను బాలానగర్ అదనపు డిసిపిగా నియమించారు. రానున్న రెండు రోజుల్లో మరి కొంత మంది నాన్‌క్యాడర్ ఎస్పీలు,ఐపిఎస్‌ల బదిలీ జరిగే అవకాశాలు ఉన్నాయి.

## గంజాయి లిక్విడ్‌ను తరలిస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జులై 18, ప్రభాతవార్త :** గంజాయిని లిక్విడ్ రూపంలో మార్చి తరలిస్తున్న ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి ఆర్.జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎపిలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన బి.సురేంద్ర, అనందరావు కలిసి హాషిష్ ఆయిల్ ను సరఫరా చేస్తున్నారు. డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అదే జిల్లాకు చెందిన రాధాకృష్ణ (28), ఎన్. బాలకృష్ణ (20)లను మధ్య వర్తులుగా ఉంచి హాషిష్ ఆయిల్‌ను విక్రయం చవాలని నిర్ణయించుకున్నారు. 18వ తేదీన రాజేంద్రనగర్‌లోని ఓఆర్ఆర్ వద్ద ఓ వ్యక్తి వచ్చి హాషిష్ ఆయిల్ తీసుకుంటాడని సురేంద్ర నిందితులకు ఫోన్ ద్వారా తెలిపాడు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్.ఓ.టి పోలీసులు కలిసి దాడులు నిర్వహించారు. నిందితుల వద్ద నుండి 2,120 కేజీల హాషిష్ ఆయిల్, మూడు స్మార్ట్ ఫోన్లు, 5900 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ విలేకర్ల సమావేశంలో రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, రాజేంద్రనగర్ సిఐ నాగేంద్రబాబు పాల్గొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండ అక్రమంగా గంజాయి విక్రయించటానికి ప్రయత్నించిన నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.




## దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి

### విపక్ష కూటమి ఇండియా సంయుక్త తీర్మానం

**బెంగళూరు, జులై 18:** ఇండియాపేరిట ఆవిర్భవించిన విపక్ష పార్టీల ఐక్యకూటమి దేశవ్యాప్తంగా కులగణన జరగాలని డిమాండ్‌చేసింది. మైనార్టీలపై జరుగుతున్న దాడులు, మతవిద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులను ఆమూలాగ్రం అరికట్టాలని తీర్మానించింది. మహిళలు, దళితులు, గిరిజనులు, కాశ్మీరీ పండిట్లపై జరుగుతున్న దాడులను ఇండియా నేతలు ఖండించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించడమే లక్ష్యంగా జరుగుతున్న ఇండియా కూటమి భవిష్యత్ కార్యాచరణకోసం 11 మంది ఇసభ్యులతోకూడిన కమిటీని నియమించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే ప్రకటించారు. భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు ఐక్యకూటమి సంయుక్తంగా తీర్మానించింది. భారత గణతంత్ర వ్యవస్థను వ్యూహాత్మకంగా బిజెపి దెబ్బతీస్తోందని నేతలు పేర్కొన్నారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, లౌకికవాదం నాలుగు రాజ్యాంగానికి మూల స్తంభాలని వాటిని బిజెపి కూల్చివేస్తోందని నేతలు ఆందోళన వ్యక్తంచేసారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడులను ఖండించింది. బిజెపి ఒక వ్యవస్థీకృత నేరవిభాగంగా తయారయిందని, అణిచివేత కుట్రలను సంయుక్తంగా ఎదుర్కోవాలని, ప్రతిఘటించి ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని తీర్మానించింది. సంప్రదింపులు, ప్రజాస్వామ్య విలువలు, భాగస్వామ్యయుతమైన వైఖరితోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని ఇండియా కూటమి తీర్మానించింది.

కోకాపేటలో 11 ఎకరాల భూ కేటాయింపు

## ప్రభుత్వానికి, బిఆర్ఎస్‌కు హైకోర్టు నోటీసులు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** హైదరాబాద్ కోకాపేటలో అధికార బిఆర్ఎస్‌కు 11 ఎకరాల భూ కేటాయింపుపై కౌంటర్లు దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి, బిఆర్ఎస్‌కు... హైకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బిఆర్ఎస్‌కు భూ కేటాయింపుపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన పిటీషన్‌పై మంగళవారం తాత్కాలిక సీజే జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ ఎన్.రాజేశ్వరరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎకరానికి 50 కోట్ల రూపాయల విలువ ఉండగా.... కేవలం 3 కోట్ల 41 లక్షల రూపాయల చొప్పున కేటాయించారని పిటీషనర్ వాదన. బే కేటాయింపునకు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ రహస్యంగా పెట్టారని వాదించారు. బిఆర్ఎస్‌కు భూమి కేటాయింపుపై కేబినెట్ ఆమోదం జరగాల్సి ఉందని అదనపు అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఇంకా ప్రభుత్వ నిర్ణయం వెలువడనందున ఈ దశలో విచారణ జరపడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఆ భూమిలో పనులు కూడా ప్రారంభించారని, భూమి పూజ చేశారని పిటీషనర్ తరఫున న్యాయవాది వివరించారు. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, హెచ్ఎండిఎ, సిసిఎల్ఎ, రంగారెడ్డి కలెక్టర్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు... విచారణను ఆగస్టు 16కి వాయిదా వేసింది. కోకాపేటలో బిఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ పేరుతో బిఆర్ఎస్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం కోకాపేటలోని 239,240 సర్వే నంబర్లకు చెందిన 11 ఎకరాల భూమిని బిఆర్ఎస్‌కు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కేటాయించారు. వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో వెంటనే భవన నిర్మాణం కోసం అనుమతులు తీసుకునే ప్రక్రియను చేపట్టారు.

## కాంగ్రెస్ ప్రాపర్టీస్, అసెట్స్ కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రాపర్టీస్, అసెట్స్‌కు సంబంధించి కమిటీని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా సుదర్శన్‌రెడ్డి, కన్వీనర్‌గా గంగరాం, సభ్యులుగా నిరంజన్, దయాసాగర్‌రావు, పొన్నం అశోక్‌గౌడ్, రామచంద్రారెడ్డి, బెల్లయ్యానాయక్, ఎంఎ ఫహీంలను నియమించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తెలంగాణలో ఎన్నిల ప్రక్రియ వేగవంతం

### జిల్లాలకు ఎన్నికల అధికారుల నియామకం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తుంది. ఈ మేరకు 33 జిల్లాల ఎన్నికల అధికారులు, 119 నియోజకవర్గాలకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నియమించింది. ఈ మేరకు అధికారులను ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారిగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్ఎంసీ) కమిషనర్ వ్యవహరించనున్నారు. మిగిలిన 32 జిల్లాలకు ఎన్నికల అధికారులుగా ఆయా జిల్లాల కలెక్టర్లు వ్యవహరించనున్నారు. అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, ఐటిడిఏ పీఓలు, జిహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్లు, వీరంతా ఈఆర్వోలుగా వ్యవహరించనున్నట్లు ఈసీ ఉత్తర్వులో పేర్కొంది. తెలంగాణ సీఈవో సమర్పించిన జాబితా ఆధారంగా రిటర్నింగ్ అధికారుల నియామకాన్ని పరిశీలించి ఖరారు చేసిన అనంతరం కేంద్ర ఎన్నిల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం నుంచి అందిన ఆదేశాల మేరకు తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల నియామకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి మెమో జారీ చేశారు.

## బిజెపి, జనసేన, టిడిపి కలిసే పోటీ

### జగన్ సర్కార్‌ను అంతం చేయడమే లక్ష్యం: పవన్‌కల్యాణ్



**విజయవాడ, జులై 18, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వాన్ని అంతం చేయడమే తమ పార్టీ లక్ష్యమని జనసేన పార్టీ(జెఎస్పీ) అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. ఈ క్రమంలో తాము వైకాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీలకుండా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ, బిజెపి, తెలుగుదేశం పార్టీ కలిసి పనిచేస్తాయని వెల్లడించారు. ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన పవన మంగళవారం మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వాన్ని అందరు కలిసి సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ఎన్నికల ఫలితాలను బట్టి సీఎం ఎవరనే విషయం నిర్ణయిస్తామన్నారు. తమకు నిలిచే వారు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం తుడిచి పెట్టుకుని పోతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతుందన్నారు. 1న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. డేటా చోర్యం జరుగుతుందన్నారు. రోజుకి రూ.160 ఇచ్చి పెట్టుకున్న ప్రైవేటు వ్యక్తుల ద్వారా ప్రజల డేటా అంతా చోర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆధార్, వేలిముద్రలు, ఐరిష్ డేటా అంతా తెలంగాణాలో నిక్షిప్తం చేస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేకతను ఎదురించే వారు కావాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అందుకే జనసేనకు ఏపీలో మంచి మద్దతు లభిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహాతో ఉన్నారన్నారు. మీడియాలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం లేదన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్న వాస్తవ పరిస్థితులను తెలియజేసే రీతిలో మీడియా లేదన్నారు. మీడియాలో వచ్చే కథనాలకు వాస్తవ పరిస్థితులకు పొంతనలేదన్నారు.

## వర్షాలపై అప్రమత్తం.. ప్రాణనష్టం జరగకుండా చూడాలి

### సీనియర్ అధికారులతో సిఎస్ శాంతికుమారి టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ పరిస్థితుల దృష్ట్యా వర్షాలపై సీనియర్ అధికారులతో సిఎస్ శాంతికుమారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కొత్తగూడెం, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, పెద్దపల్లి, వరంగల్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో సిఎస్ మాట్లాడారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సిఎస్... కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సరే... ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్లు, మండలాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్లకు సిఎస్ సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎస్ ఆదేశించారు.

## నేడు విదేశాల నుంచి కిషన్‌రెడ్డి హైదరాబాద్‌కు రాక

### 21న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆ బాధ్యతలను ఈనెల 21న అధికారికంగా స్వీకరించబోతున్నారు. ఈ మేరకు నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి ఛాంబర్ సిద్దమవుతోంది. 20 రోజుల క్రితమే కిషన్‌రెడ్డి తెలంగాణ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైనా ఆషాడ మాసం నేపథ్యంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించేందుకు ఇష్టపడలేదు. ప్రస్తుతం ఆషాడం పూర్తయి శ్రావణమాసం మొదలైన నేపథ్యంలో బాధ్యతల స్వీకరణకు సిద్దమయ్యారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న కిషన్‌రెడ్డి బుధవారం రాత్రి తిరిగి స్వదేశానికి చేరుకోనున్నారు. ఆ తర్వాత ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి త్వరలో రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులను ఎలా సంసిద్ధం చేయాలన్న అంశంతో పాటు కీలక నేతల వ్యవహారశైలిపైనా చర్చించనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుడా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి పర్యటనను ఈనెల 23న ఖమ్మం జిల్లాలో కిషన్‌రెడ్డి జరపనున్నారు. ఈనెల 29న ఖమ్మంకు పార్టీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా వస్తున్న నేపథ్యంలో బహిరంగ సభ ఏర్పాట్లపై పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు అక్కడ ప్రిపరేటరీ సమావేశం నిర్వహించనున్నారు. కాగా, తెలంగాణకు చేరుకున్న తర్వాత ఈనెల 20న బాట సింగారంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కిషన్‌రెడ్డి పరిశీలించనున్నారు. భారీ కాన్వాయ్‌తో ఆయన అక్కడకు వెళ్తారని తెలుస్తోంది.

## కెసిఆర్ నోటికి జిఎస్‌టి వేయాలి

● అన్నీ పనికిమాలిన హామీలు..
యువతకు ఉద్యోగాలు ఎక్కడ?
● బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

**కీసర, జులై 18, ప్రభాతవార్త:** కేసీఆర్ నోటికి జిఎస్‌టి వేయాలని నోరుకు అడ్డు అదుపు లేకుండా ప్రజలకు హామీలు ఇస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి అన్నారు. మండల కేంద్రమైన కీసరలోని లక్ష్మీగార్డెన్స్‌లో టిపిసిసి మహిళా కార్యదర్శి పాలడుగుల పద్మ ఆద్వర్యంలో మంగళవారం సాయంత్రం జరిగిన మేడ్చల్ నియోజకవర్గ మహిళ సమ్మేళనంలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రతి మహిళ భర్తకు తెలువకుండా పొదుపు చేసుకుంటుందని, మహిళ పొదుపు చేసి పది మందిలో భర్త గౌరవం కాపాడుతుందన్నారు. ప్రధానమంత్రి మోడీకి ఇల్లు సంసారం నడిపితే పొదుపు గురించి తెలుస్తుండే అన్నారు. ఏమి తెలవదు కాబట్టి రాత్రికిరాత్రి వెయ్యి రూపాయల నోటును రద్దు చేసాడన్నారు. ఇలా చేయడం వల్ల డ్వాక్రా గ్రూపుల మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళల గర్భంలోనే ఆడపిల్లలను చంపేస్తున్నారన్నారు. సమాజంలో మహిళలకు సమాన హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆడవాళ్లకు బిఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వంలో మొదటి క్యాబినెట్‌లో మహిళలకు స్థానం కల్పించలేదన్నారు. ఒక్క కవితకు తప్ప ఎందుకంటే తన సొంత కూతురు కాబట్టి క్యాబినెట్‌లో స్థానం కల్పించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మన దగ్గర పన్నుల రూపంలో వసూలు చేస్తూ ఆ డబ్బులను మనకే ఎన్నికలప్పుడు పంచుతున్నారని ఎద్దేవా చేశారన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటే అన్నారు.

ప్రజల ముందు మాట్లాడేది ఒకటి వాళ్లు లోపల చేసేది ఒకటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ షాపులో నిత్యావసర వస్తువులను ఇవ్వడం మానేసి 2 వేల రూపాయల ఫెన్షన్లు ఇస్తున్నారని, ఇది ప్రజలు గమనించాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో హరివర్ధన్‌రెడ్డి మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం హర్షిందగ్గ విషయమన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు ఆకాశానికి ఎక్కాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేవలం వంట గ్యాస్‌ను రూపాయలు 5 వందలకే అందిస్తామన్నారు.

## విండీస్ జట్టులోకి విధ్వంసక ఆల్‌రౌండర్

**పోర్టావుప్రిన్స్, జులై 18:** వెస్టిండీస్ విధ్వంసక ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ విండీస్ టీమ్‌లోకి మళ్లీ వస్తున్నాడు. గడచిన కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. విండీస్ బోర్డుతో రసెల్‌కు విభేదాలతో జట్టుకు దూరంగా ఉన్నాడు. చివరిగా యుఎఇ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్ 2021లో మాత్రమే ఆడాడు. అప్పటినుంచి కరీబియన్‌జట్టుకు కేవలం ఫ్రాంచైజీ లీగ్‌ల్లోనే ఆడుతున్నాడు. ప్రస్తుతం రస్సెల్ తన నిర్ణయం మార్చుకుని వెస్టిండీస్ జెర్సీ ధరించేందుకు సిద్ధం అవుతున్నాడు. ప్రస్తుతం గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటున్న విండీస్ జట్టుకు మళ్లీ జవసత్వాలివ్వాలనిచూస్తున్నాడు. ప్రపంచకప్ 2023 క్వాలిఫయర్స్‌లోనెదర్లాండ్, స్కాట్లాండ్ వంటి పసికూనలచేతిలో ఓటమి పాలయింది. భారత్ వేదికగా జరిగే టోర్నీకి అర్హత సాధించలేకపోయింది. అందువల్లనే ఇపుడు విండీస్ బోర్డు రస్సెల్ వంటి వారిపై దృష్టిసారించింది. దీనికితోడు టి20 ప్రపంచకప్‌లోభాగం అవుతానని జట్టులోకి రావడానికి సిద్ధమేనని రస్సెల్‌ప్రకటించాడు. విండీస్‌కు ఆడేందుకు తాను రెండు ఫ్రాంచైజీ లీగ్‌లకు దూరం అవుతానని, అందుకు తాను సిద్ధమేనన్నాడు. నాజట్టుకు మరో టైటిల్ అందించాలన్నదే తన లక్ష్యం అన్నాడబు. వైట్‌బాల్‌కోచ్ డారెన్ సామీతో టచ్‌లో ఉన్నానని, తాను కూడా పాజిటివ్‌గా ఉన్నట్లు చెప్పుకొచ్చాడు.




## వన్డే వరల్డ్‌కప్ కూర్పు కోసం విండీస్‌కు ఛీఫ్ సెలక్టర్

**న్యూఢిల్లీ, జులై 18:** టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా నియమితుడయిన అజిత్ అగార్కర్ వన్డే వరల్డ్‌కప్ జట్టు ఎంపికపై కసరత్తుప్రారంభించినట్లు తెలుస్తోంది. భారత్ వేదికగా మరో రెండున్నరనెలల్లో వన్డేవరల్డ్‌కప్‌ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌లో పర్యటనలో ఉన్న కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌ను కలిసేందుకు అగార్కర్ అక్కడికి వెళుతున్నట్లు తెలుస్తోంది. దీనితో వరల్డ్‌కప్ టీమ్ అక్కడే ఎంపికచేసేస్తారా అన్న అనుమానాలున్నాయి. భారత్ వేదికగా వన్డే వరల్డ్‌కప్ అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంది. కీలక ఆటగాళ్లు బుమ్రా, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్ల పునరాగమనంపైనా ముగ్గురు చర్చిస్తారు. వెస్టిండీస్‌టూర్‌లోభాగంగా తొలిటెస్టులోఘనవిజయం సాధించిన టీమిండియా20న రెండోటెస్టులో పోటీపడుతోంది. ఈమ్యాచ్‌లోను గెలిచి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలనిచూస్తోంది. టెస్టుసిరీస్ తర్వాతజులై 27నుంచి మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌ప్రారంభం అవుతుంది. వన్డే సిరీస్‌ప్రారంభహానికి ముందే అజిత్ అగార్కర్ విండీస్ వెళతాడని చెపుతున్నారు. వరల్డ్ కప్‌కోసం ముందు 20 మందిని ఎంపికచేస్తారు. అన్నింటిపైనా చీఫ్ సెలక్టర్ అగార్కర్ కెప్టెన్ కోచ్‌తో చర్చిస్తారు. సెప్టెంబరు ఐదునాటికి పోటీల్లో పాల్గొనే దేశాలు తమ జట్లను ప్రకటించాలి. అజిత్ అగార్కర్‌తనతోపాటు రాహుల్‌రదవిడ్, రోహిత్‌శర్మ చర్చల్లో పాల్గొంటారు.



## ఐర్లాండ్ సిరీస్‌కు కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్

**న్యూఢిల్లీ, జులై 18 :** టీమిండియా ఐర్లాండ్ జట్టుతో ఆడే సిరీస్‌కోసం జట్టుకోచ్‌గా మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ వ్యవహరించనున్నారు. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆగస్టు 18, 20, 22 తేదీల్లో జరుగుతాయి. భారత జట్టు ప్రధానకోచ్ రాహుల్ ద్రవిడ్ నేతృత్వంలోని కోచింగ్ సిబ్బంది ఐర్లాండ్‌కు వెళ్లడంలేదు. వెస్టిండీస్ పర్యటన ముగిసిన వెంటనేకోచింగ్ సిబ్బంది మొత్తం స్వదేశానికి వచ్చేస్తున్నారు. ఈ ఏడాది వరుసగా సిరీస్‌లు ఉన్న నేపథ్యంలో వీరికి విశ్రాంతి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీనితో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రేతోసహా ఇతర కోచింగ్ సిబ్బంది ఐర్లాండ్ పర్యటనకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. అయితే బిసిసిఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. హెడ్‌కోచ్ గైర్హాజరీ నేపథ్యంలోప్రస్తుతం జాతీయ క్రికెట్ ఆకాడమీ ఎన్సీయే చైర్మన్‌గా ఉన్న వివిఎస్ లక్ష్మణ్ ఐర్లాండ్‌లోపర్యటించే భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తారని సమాచారం. లక్ష్మణ్‌కోచింగ్ సిబ్బందిలో బ్యాటింగ్‌కోచ్‌గా సితాన్షుకోటక్ లేదా హృషికేష్ కనిట్కర్ బౌలింగ్‌కోచ్‌గా ట్రాయ్‌కూలీ లేదా సాయిరాజ్ బహుతులే ఉండే ఛాన్స్ ఉంది. గతంలో కూడా వివిఎస్ లక్ష్మణ్ ప్రధానకోచ్‌గా వ్యవహరించాడు. భారత జట్టు గత ఏడాది ఐర్లాండ్‌లోపర్యటించినపుడు లక్ష్మణ్ కోచ్‌గా ఉన్నాడు. ఐర్లాండ్‌పర్యటనకు బిసిసిఐ ఇంకా జట్టునుప్రకటించలేదు. ఈపర్యటనకు హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీలో భారత్‌జట్టు బరిలోకి దిగుతుందని అంచనా. గాయాలతో జట్టుకు దూరం అయిన జస్‌ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్ ఐర్లాండ్ పర్యటనతో జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తారని చెపుతున్నారు. ప్రస్తుతం బెంగళూరు ఎన్సీయేలో కోలుకుంటున్నారు.



## జకోవిచ్‌కు వింబుల్డన్ భారీ జరిమానా

**వింబుల్డన్, జులై 18 :** ప్రతిష్టాత్మక వింబుల్డన్ టోర్నీలో ఓటమి పాలయిన నొవాక్ జకోవిచ్‌కు ఓటమి షాక్‌తోపాటు నిర్వాహకులు భారీ జరిమానా విధించడంతో మరోషాక్ తగిలింది. స్పెయిన్ యంగ్ స్టార్ కార్లోస్ అల్కరాస్ జకోవిచ్‌పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ పోరులో మ్యాచ్ తర్వాత గ్రౌండ్‌లోనే జకోవిచ్ రాకెట్ విరగ్గొట్టి నిబంధనలు ఉల్లంఘించాడు. దీనితో ఆతడికి భారీ జరిమానా విధించారు. ఆదివారం జరిగిన వింబుల్డన్ పురుషుల సింగిల్స్ పోరు 4.42 గంటలపాటుసాగింది. నాలుగు సెట్లు నువ్వానేనా అన్నట్లు సాగాయి. ఐదో సెట్‌కు మ్యాచ్ కీలకంఅయింద.ఇ కీలకమైన ఈసెట్‌లో జకో సర్వీస్‌ను అల్కరాస్‌బ్రేక్‌చేసాడు. ఆ తర్వాత అల్కరాస్ సర్వీస్‌ను జకోవిచ్ బ్రేక్‌చేయలేకపోయాడు. ఆ సమయంలో కోపం పట్టలేక జకోవిచ్ రాకెట్‌ను నెట్‌పోస్ట్‌కు కొట్టి విరగ్గొట్టాడు. అక్కడే ఉన్న అంపైర్ జకోవిచ్‌ను మందలించడమే కాకుండా నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుందని హెచ్చరించాడు. తర్వాత జకో వ్యవహారాన్ని పరిశీలించిన కమిటీ ఆతడిచర్యను తప్పుగా తేల్చింది. ఆస్తులను డ్యామేజ్‌చేసినందుకుగాను ఆతడికి 8వేల డాలర్ల జరిమానా విధించింది. ఈ విషయాన్ని ఆల్ ఇంగ్లండ్ లాన్‌టెన్నిస్ క్లబ్‌ప్రకటించింద.ఇ మొత్తాన్ని జకోవిచ్ రన్నరప్‌గా ఉందుకున్న ప్రైజ్‌మనీనుంచి కోతవిధిస్తారు. జరిమానా మ ఒత్తం పెద్దదేమీ కాకపోయినా 2023లో టెన్నిస్ ఆటగాల్లకు విధించిన జరిమానాల్లో ఇదే రికార్డుమొత్తం. ఈ జరిమానా పోగా జకోవిచ్ ఇంకా 2.26 మిలియన్ డాలర్లను ప్రైజ్‌మనీగా అందుకుంటాడు. జరిమానా మొత్తం భారత కరెన్సీలో సుమారు 6.50 లక్షలుగా ఉంది.



# ఆ దిశగానే నా అడుగులు



**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం బ్రో.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ఈచిత్రంలో హీరోయిన్‌గా నటించిన ప్రియా ప్రకాష్ వారియర్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

**'బ్రో' ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

మా అమ్మ సూచనతో నేను అప్పటికే మాతృక వినోదయ సిత్తం చూశాను. సినిమాకు నాకు చాలా బాగా నచ్చింది.. బ్రో మూవీ కోసం సముద్రఖనిగారు ఫోన్ చేసి లుక్ టెస్ట్ కోసం రమ్మన్నారు.. ఆ పాత్ర కోసం ఎందరో పేర్లు పరిశీలించి, చివరికి నన్ను ఎంపిక చేశారు.. సముద్రఖనిగారు నాలాంటి నటికి ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగమయ్యే అవకాశం రావటం చాలా సంతోషంగా ఉంది.. అలాంటిఅగ్ర నటులతో ఒకట్రెండు సన్నివేశాల్లో నటించటమే నాలాంటి వారికి గర్వంగా ఉంటుంది

**పవన్‌కళ్యాణ్‌తో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

కెరీర్ ప్రారంభంలోనే పవన్‌కల్యాణ్‌గారి లాంటి లెజెండరీ నటుడిగా కలిసి నటించే అవకాశం రావటం ఆశీర్వాదంగా భావి స్తున్నాను.. సిని మాలో ఆయన కాంబి నేషన్‌లో నాకు సన్ని వేశాలు ఉన్నా యి.. ఆయన తన నటనతో మ్యాజిక్ చేస్తారు. ఆయన సెట్‌లో అడుగు పెడితేనే ఏదో అనుభూతి కలుగుతుంది. అది మాటల్లో చెప్పలేను.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

గతచిత్రాలతో పోలిస్తే ఇందులో కొత్తగా కన్పి స్తాను. ఇందులో నా పాత్ర పేరు వీణ.. హోమ్లీ గర్ల్ లాంటి క్యారెక్టర్... నాకు పవన్ కల్యాణ్ గారు, సాయి ధరమ్ తేజ్‌గారి ఇద్దరి తోనూ సినిమాలో సన్నివేశా లుంటాయి.

**ఒక్క కన్ను గీటే వీడియోతో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యారు. ఆ తర్వాత మీ సినిమాల ఎంపికలో తడబాటుకు కారణం?**

నాది సినిమా నేపథ్యమున్న కుటుంబం కాదు. నన్ను సరైన మార్గంలో రైడ్ చేసేవాళ్లు లేరు.. ఆ వీడియో తర్వాత అందరూ రకరకాల సలహాలు ఇవ్వటంతో కొన్ని సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయాను.. ఇపుడు ఈప్రయాణంలో ఒక్కొక్కటి నేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నాను.. ఇపుడు పాత్రలు, సినిమాల ఎంపికలో సరైన నిర్ణయం తీసుకోగలుగు తున్నాను.. చిన్నప్పటి నుంచి నాకు గొప్ప నటి కావాలని ఆశ ఉండేది.. ఆ దిశగానే నా అడుగులు సాగుతున్నాయి.

**పవన్ కళ్యాణ్ నుంచి ఏం నేర్చుకున్నారు?**

పవన్ కళ్యాణ్‌గారి కాంబినేషన్‌లో నాకు మరీ ఎక్కువ సన్నివేశాలు లేవు.. ఆయన చాలా కామ్‌గా ఉంటారు.. కానీ ఆయన సెట్స్‌లోఅడుగుపెడితే మాత్రం అందరిలో ఉత్సాహం వస్తుంది.. ఆయన ఆ స్థాయికి చేరుకున్నా..కానీ చాలా జెంటిల్‌గా ఉంటారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనేది ఆయన నుంచి నేర్చుకున్నాను.



**పవన్‌కల్యాణ్‌గారి లాంటి లెజెండరీ నటుడిగా కలిసి నటించే అవకాశం రావటం ఆశీర్వాదంగా భావి స్తున్నాను.. సిని మాలో ఆయన కాంబి నేషన్‌లో నాకు సన్నివేశాలు ఉన్నాయి.. ఆయన తన నటనతో మ్యాజిక్ చేస్తారు. ఆయన సెట్‌లో అడుగు పెడి తేనే ఏదో అనుభూతి కలుగుతుంది.**

**తెలుగు, మలయాళ సినిమాలకు ఎలాంటి వ్యత్యాసం చూశారు?**

తెలుగు సినిమాల బడ్జెట్, మార్కెట్ చాలా పెద్దది.. కానీ మలయాళంలో ఎక్కువగా కంటెంట్ ఓరియెంటెడ్‌లో చిన్న సినిమాలు చేస్తుంటారు.. అయితే ఇపుడు తెలుగు, మల యాళం అనే తేడా లేకుండా ఇండియన్ సినిమా అంటు న్నారు. మన సినిమాలకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది.. ఆర్‌ఆర్‌ఆర్‌కి ఆస్కార్ కూడ వచ్చింది.. కాబట్టి ఇపుడు భాషతో సంబంధం లేదు.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ గురించి?**

మొదటిసారి ఇంత పెద్ద బ్యానర్‌లో సినిమా చేశారు.. షూటిం గ్ సమయంలోఎంతో సపోర్ట్‌చేశారు. నటీనటుల విషయంలో ఎంతో కేర్ తీసుకుంటారు.

# ప్రాజెక్టు కె ... దీపికా పడుకొనె ఫస్ట్‌లుక్



వైజయంతీ మూవీస్ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్టు కె.. నుంచి దీపికా పడుకొనే అఫీషియల్‌ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటికే భారీ సంచలనాలను నెలకొల్పి ప్రపంచ వ్యాప్తంగా ఎదురు చూస్తున్న భారతీయ చిత్రంగా నిలిచింది.. శాన్ డియాగో కామిక్, కాన్‌లోని ఐకానిక్ హెచ్ హాలులో గ్రాండ్‌గా లాంచ్ అవుతున్నప్రాజెక్టు కె లో ఇండస్ట్రీలోని బిగ్గెస్ట్‌స్టార్స్ అమితాబ్ బచ్చన్, ప్రభాస్, కమల్‌హాసన్, దీపికా పడుకొనె, దిశాపటానీ నటిస్తున్నారు. ఈ మల్టీలింగ్వల్ మూవీ గ్రాండ్ బ్రేకింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించే భరోసా ఇస్తూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. వచ్చే ఏడాది జనవరి12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'జెంటిల్‌మన్-2' కంపోజింగ్ త్వరలో

ప్రముఖ నిర్మాత జెంటిల్‌మన్ కెటి కుంజుమోహన్ అనేక బ్లాక్‌బస్టర్ సినిమాల ద్వారా తమిళ చిత్ర పరిశ్రమలో కీలకపాత్ర పోషించారు.. జెంటిల్‌మన్ సినిమా ద్వారా దర్శకుడు శంకర్‌ను పరిచయంచేసే బ్లాక్‌బస్టర్ హిట్‌ని క్రియేట్ చేశారు.. 30సంవత్సరాల తర్వాత జెంటిల్‌మన్2 పార్ట్‌ను నిర్మిస్తున్నారు.. ఈ ప్రాజెక్టుని అత్యంతప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు..



ఏ గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అకాడమీ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ప్రాజెక్టు మెటీరియలైజ్‌లో మొదటి దశగా, కెటి కుంజుమోహన్ కొచ్చిలోని ప్రపంచ ప్రఖ్యాత బోల్గట్టి ప్యాలెస్ ఐలాండ్‌లో పాటల కంపోజింగ్ సెషన్‌ను నిర్వహించనున్నారు. ఎంఎం కీరవాణి జూలై 19న కవి పేరరసు పాటల రచయిత వైరముత్తుతో కలిసి ఇక్కడికి చేరుకోనున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# సెల్ఫిష్: హైదరాబాద్‌లో షూటింగ్

తొలి చిత్రం రౌడీబాయ్స్‌తో ఆకట్టుకున్నయంగ్ హీరో ఆశిష్, ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న క్రేజీ యూత్ ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్‌లో నటిస్తున్నారు. నూతన దర్శకుడు కాశీ విశాల్



దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ వీదుల్లో జరుగుతోంది.. కీలక సన్ని వేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ సెడ్యూల్‌లోని కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేవారు. మిక్కీ జేమేయర్ సంగీతం అందిస్తున్నారు.. హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అశోక్ బండ్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు.

# ఫ్యామిలీ మొత్తం చూడదగ్గ చిత్రం

**చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన చిత్రం అన్నపూర్ణ ఫొటోస్టూడియో.. ఈచిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్.రంగినేని నిర్మించారు. చెందు మొద్దు దర్శకత్వం వహించారు.. చిత్రంలో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య వంటివారు నటించారు. ఈనెల 21న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు చెందు మొద్దు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

నేను గతంలో ఓ పిట్ట కథ అనే సినిమా తీశారు. ఇపుడు అన్నపూర్ణ ఫొటోస్టూడియో అనే చిత్రాన్ని తీశాను.చైత్యరావ్, లావణ్య, మహిరా, ఉత్తర ఇలా కొత్త వారితో సినిమాను తీశాను.. ఈ మూవీలో నిర్మాత యష్.రంగినేని గారుకూడ ముఖ్యపాత్ర పోషించారు. నేను స్వచ్ఛమైన ప్రేమకథను చెప్పాలనుకున్నా.. అందుకే 80 నేపథ్యంలో కథను తీసుకెళ్లాను.. అలా అని ఇపుడు స్వచ్ఛమైన ప్రేమ కథలు లేవని కాదు.. కానీ నా సినిమాలోని పాత్రలో ఎంతో స్వచ్ఛంగా , అమాయ కత్వంగా ఉంటా యి.. ఇపుడు టెక్నాలజీ వల్ల ప్రేమను వ్యక్త పరిచే విధానం మారింది.. అందుకే పాత కాలంలోకి తీసుకెళ్లి కథను చెప్పాలని అనుకున్నాను.. 80ల నేపథ్యాన్ని జోడించటంతోనే సినిమాకు ప్రత్యేకత చేకూరింది. మనం కథను ఎలా చెబుతున్నా మనేదే ముఖ్యం.. అది మనం చూపించే విధానంలోనే ఉంటుందని నేను నమ్ము తున్నాను.. అందుకే ఈ జనరేషన్ వారికి ఈసినిమా స్లో అని పాత సినిమా అని అన్పించదు. నేనేం అనుకున్నానో అదే తీశాను.. కొత్త దర్శకుడిని అయినా కూడ యష్ రంగినేనిగారు సపోర్ట్ చేశారు. ఇది కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం.. పూర్తి వినోదాత్మకంగా ఉం టుంది. క్లీన్‌గా ఉంటుంది.. ఎక్కడా బోల్డ్ సీన్స్ ఉండవు. హాయిగా నవ్వుకునేలా ఉంటుంది.



# 'మెర్రీ క్రిస్మస్' రిలీజ్ డేట్ లాక్

కోలీవుడ్ నటుడు మక్కల సెల్వన్ విజయ్ సేతుపతి ప్రస్తుతం షారుక్‌ఖాన్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న జవాన్‌లో నెగటివ్ రోల్‌లో కన్పించనున్నారు. ఇక దీనితో పాటు విజయ్



సేతుపతి హీరోగా తెరకెక్కుతున్న మూవీ 'మెర్రీ క్రిస్మస్'.. కాగా తాజాగా అప్‌డేట్ వచ్చింది.. ఈమూవీని ఈ ఏడాది డిసెంబర్ 15న థియే టర్లలో విడుదల చేయనున్నట్టు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.. హిందీ, తమిళం లో చిత్రీకరించబడుతున్న ఈ మూవీలో బాలీ వుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ కథానాయకిగా నటిస్తోంది. కాగా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌ను రెండు సరికొత్త పోస్టర్లతో విడుదల చేశారు. అంధాధున్ ఫేమ్ శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ హిందీ వెర్షన్‌లో సంజయ్‌కపూర్, వినయ్ పాఠక్, ప్రతిమ కన్నన్, టిను ఆనంద్ నటిం చారు. తమిళ వెర్షన్‌లో రాధికా శరత్‌కుమార్, షణ్ముగరాజా, కెవిన్ జై బాబు, రాజేష్ విలి యమ్స్ అదే పాత్రల్లో నటించారు.. మ్యాచ్ బాక్స్ పిక్చర్స్ ప్రై.లితో కలిసి రమేష్ తౌరానీస్ టిప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈమూవీని గ్రాండ్ లెవల్లో నిర్మిస్తోంది..

# లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ ఓటిటి రిలీజ్‌కు రెడీ

యువనటుడు రవి హీరోగా నటించిన తాజా సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ మూవీ 'అస్విన్స్'. ఈ సినిమా గత జూన్ 23న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది.. అయితే ప్రేక్షకులను మెప్పించటంలో కొంత విఫలమైంది.. ఇక లేటెస్ట్ అప్‌డేట్ ఏంటం



టే..ఈసినిమాను థియేటర్లలో మిస్ అయిన సినీప్రియుల కోసంఓటిటి రిలీజ్ డేట్‌అనౌన్స్ చేయటం జరిగింది.. నెట్‌ఫ్లిక్స్ తన సోషల్ మీడియా ప్రొఫైల్స్‌లో అస్విన్స్ తమ ఫ్లాట్ ఫామ్‌లో జూలై 20నుండి ప్రసారం కానుంది.

# ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసేలా ఉంటుంది

**హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ హిడింబ.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ అనిల్ సుంకర ఈచిత్రాన్ని సమర్పి స్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూలై 20న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో దర్శకుడు అనిల్ కన్నెగంటి మీడియాతో మాట్లాడారు.**



**హిడింబ డిఫరెంట్ జానర్‌లో కన్పిస్తోంది?**

ఒక హైబ్రీడ్ జానర్‌లోడిఫరెంట్ మూవీ చేయాలని చాలా కాలంగా ఉంది.. ఇప్పటికే కొన్ని ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్‌ను ఆడియెన్స్ చూశారు.. మళ్లీ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌ని ఆడియెన్స చూడాలంటే ఏదో కొత్తదనం కావాలి..వేర్లు మారుతూ వెళ్లాలి. ఈచిత్రం అందరికీ కొత్త అనుభూతినిస్తుంది.. ఈసినిమా చేయటానికి కారణం సెకండాఫ్ లో అన్ డాక్యుమెంటెడ్ హిస్టరీ ఉంటుది.. చాలా మందికి తెలియంది, తాతలు, తండ్రుల ద్వారా కేవలం వినటమే తప్పితే చరిత్రలో ఎక్కడా రాసిఉండని కొన్ని అంశాలు ఉంటాయి.. అలాంటి ఓ పాయింట్ ఓ చోట విన్నాను.. దానికి కొంత కల్పన జోడించి ట్రెండ్‌కు తగ్గట్టుగా తీసిన సినిమా ఇది.

**ఇది సైకోథ్రిల్లరా? ట్రైలర్‌లో ఆ ఛాయలు కన్పించాయి?**

హిడింబ సైకో థ్రిల్లర్ కాదు. హిస్టారికల్ టచ్ ఉన్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ హిడింబ.. అయితే క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అనగానే ఒక సైకో ఉంటాడు.. వాడు ఎవడు? ఏం చేస్తున్నాడనేది కొత్తగా ఉండాలి.. హిడింబలో చాలా డిటేయిలింగ్ ఉంటుంది. చాలా వరకు బ్లాక్ అండ్ వైట్, రెడ్‌లో ఉంటుంది.. కేరళ, అండమాన్‌లో వచ్చే సన్నివేశాలు ఎక్సయిటింగ్‌గా ఉంటాయి.. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులకు గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ఇస్తుంది.

**హీరో అశ్విన్ గురించి?**

ఈ కథకు అశ్విన్ కటౌట్ సరిగ్గా సరిపోతుంది.. సినిమా చూడటానికి ప్రేక్షకులు థియేటర్ వరకూ రావాలంటే ఏం చేయాలనేదానిపై ఆలోచించి ఈ కథను చేసుకున్నాం... అశ్విన్ అద్భుతంగా మేకోవర్ అయ్యారు.. మేకింగ్‌లో కూడా ఎక్కడా డ్రాప్ అవ్వకుండా అనుకున్నది అనుకున్నట్టు తీశాం... నిర్మాతల వైపు నుంచి కూడ నాకు పూర్తి స్వేచ్ఛ దొరికింది.

**కెరీర్ పట్ల ఆనందంగా ఉన్నారా?**

చిన్నపుడు సినిమాల్లోకి వెళితే చాలు అనుకున్నాను.. ఇక్కడకు వచ్చి దర్శకుడినయ్యాను.. ఈ రోజుకీ మిస్టర్‌నోకియా సినిమాలో పాట గురించి ఎవరో ఒకరు మెసేజ్ చేస్తూనే ఉంటారు.. ఇది చాలా ఆనందాన్ని ఇస్తుంది.. జయాపజయాలు పక్కన పెడితే సిని మా పరిశ్రమలోనే ప్రయాణిస్తున్నామనేది సంతోషాన్ని ఇస్తుంది.

**కొత్త ప్రాజెక్టులు?**

ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఒక సినిమా చేయాలి.. అలాగే ఓఎకేలో కూడ ఒకటి ఉంది. ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఒక సినిమా వచ్చింది. ఇంకో రెండు ప్రాజెక్టులు చర్చల్లో ఉన్నాయి.




# 'బ్లడ్ అండ్ చాక్లెట్' ట్రైలర్ రిలీజ్




ప్రముఖ దర్శకుడు శంకర్ ప్రొడక్షన్స్ అయిన ఎస్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ వంటి చిత్రాలన్నీ విజయంసాధించిన సంగతి తెలిసిందే.. అదే పంథాలో దర్శకుడు శంకర్ ప్రొడక్షన్‌లో మొదటిసారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్‌అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు.. వసంతబాలన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అర్జున్ దాస్ హీరోగా దుసరా విజయన్ హీరోయిన్‌గా నటిస్తోంది... తెలుగులో ఎస్ఆర్‌డిఎస్ సంస్థ ఈచిత్రాన్ని విడుదల చేయ నుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ నాలుగు పాటలు అందించారు. ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా హైదరా బాద్‌లో విడుదలచేశారు. కార్యక్రమంలో దర్శకుడు వసంత్ బాలన్, మాటల రచయిత రాజశేఖర్‌రెడ్డి, వనితా విజయ్ కుమార్, నిర్మాత దేవసాని శ్రీనివాసరెడ్డి, సురేష్ కొండేటి, హీరోయిన్‌దుస్సారా విజయన్, హీరో అర్జున్ దాస్ తదితరులు మాట్లాడారు.

# వర్షాకాలంలో.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి !



వర్షాకాలం మొదలైంది. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.



**విటమిన్-డి లోపం లేకుండా...** ఎముకల దృఢత్వానికి విటమిన్'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఎండ వచ్చే రోజులు తక్కువ ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందక పోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నట్లు ఓ అధ్యయనంలో తేలింది. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్ట గొడుగులు, ఛీజ్, కమలాఫలం.. వంటి ఆహార పదార్థాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్య వసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.



**దోమల నుంచి రక్షణకు...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! ఇవి ఇంట్లోకి రాకుండా సాయంత్రం కాగానే కిటికీలు, తలుపులు, మూసేసినా, ఇంటిని పరిశుభ్రంగా ఉంచినా సరే.. ఏలాగోలా అవి ఇంట్లోకి దూరిపోతాయి. మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా.. వంటి వ్యాధుల్ని కలుగజేస్తాయి. వీటిబారిన పడకూడదంటే దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్లు నిలవకుండా జాగ్రత్తపడడం. ఇంటి చుట్టూ క్రిమి సంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం. ఇంట్లో అక్కడక్కడా కొన్ని ఆత్యవసర నూనెలు, కర్పూరం.. వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తప్పించుకోవచ్చు.



**ఆహారం విషయంలో అజాత్ర వద్దు !** ఇక ఈ వర్షాకాలంలో వేడివేడిగా మిరపకాయ బజ్జీలు, పకోడీలు, స్వీట్‌కార్న్ వంటి వాటికిపైకి మనసు లాగడం సహజం. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయట తయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగడం, తాజా

కాయగూరలు పండ్లు ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**ఇవి గుర్తుంచుకోండి !....**

- చాలామంది కాయగూరలు, పండ్లను ముందే కట్ చేసుకొని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకుంటుటారు. ఫలితంగా గాలిలోని బ్యాక్టీరియా, వైరస్‌లు కట్ చేసిన ఆహారంపైకి చేరతాయి. మనం వాటిని మళ్లీ కడగకుండా తినేయడం వల్ల అవి మన కడుపులోకి చేరి లేనిపోని అనారోగ్యాలకు కారణమవుతాయి. కాబట్టి ఎప్పటికప్పుడే తాజాగా వాటిని కట్ చేసుకోవడం ఉత్తమం.
- వండుకునే ఆహారం విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఉదయం వండిని రాత్రి, రాత్రి మిగిపోయినవి మరునాడు ఉదయం తినడం అస్సలు మంచిది కాదు. ఏ పూటకాపూటే వేడివేడిగా వండుకొని తీసుకోవాలి.
- దాహం వేయట్లేదని నీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ బారిన పడతాం. కాబట్టి ఏ కాలంలోనైనా సరైన మోతాదులో నీళ్లు తాగాలి. అవి కూడా మరిగించి కాస్త గోరువెచ్చగా తీసుకోవాలి.
- రోజులో ఏడెనిమిది గంటలు నిద్ర తప్పనిసరి. లేదంటే మానసిక ఒత్తిడి, ఆందోళనలకు గురై.. దీని ప్రభావం రోగనిరోధక వ్యవస్థపై పడుతుంది.
- ఇక ఈ సీజన్‌లో నూనె పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎందకంటే నూనెలు, కొవ్వులు ఎక్కువగా ఉండే పదార్థాలు సులభంగా జీర్ణం కావు. పైగా వర్షాకాలంలో మన జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. అందుకే తేల్లిగా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం వంటివి తీసుకోవడం మంచిది. వర్షాకాలం అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు. ❑

# వృత్తి, ప్రవృత్తుని ఒంటి చేత్తో..



ఆధునిక పోకడలు ఎన్నో సంప్రదాయ కళల్ని కనుమరుగు చేస్తున్నాయి. ఎంతోమంది కొత్త మోజులో పడిపోయి. పాతను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే తరంలో పుట్టిపెరిగిన టెంజిన్ అందరిలా ఆలోచించలేదు. క్రమంగా అంత రించిపోతోన్న ఓ తెగ సంప్రదాయ వస్త్రధారణకు పునర్వైభవం తేవాలనుకుంది. వాటికి సమకాలీన హంగు లద్దుతూ ఈ తరం వారినీ ఆకట్టుకోవాలనుకుంది. ఈ ఆశ యంతోనే దుస్తుల వ్యాపారాన్ని ప్రారంభించిందామె. అప్పటికే వృత్తిరీత్యా ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆమె.. బైక్ రైడింగ్‌లోనూ దిట్ట. ఇలా వృత్తిప్రవృత్తుల్లో బిజీగా ఉన్నప్ప టికీ.. తన వ్యాపారాన్నీ సమర్థంగా నిర్వర్తిస్తూ దేశవ్యాప్త గుర్తింపు తెచ్చుకుందామె. ప్రస్తుత బిజీ లైఫ్‌స్టైల్‌లో మహిళలు ఉద్యోగం చేయడమే గొప్ప విషయం అనుకుంటే.. ఇటు వృత్తినీ, అటు ప్రవృత్తుల్నీ ఒంటి చేత్తో నిర్వరిస్తోన్న టెంజిన్ స్ఫూర్తి తెలుసుకుందాం..

టెంజిన్‌ది అరుణాచల్ ప్రదేశ్‌లోని బోమ్‌డిలా అనే కొండ ప్రాంతం. ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే ఈ ప్రాంతంలో పుట్టిపెరిగిన ఆమె. చిన్న వయసు నుంచే పచ్చదనం అంటే ప్రేమ పెంచుకుంది. పై చదువుల కోసం ఢిల్లీ వెళ్లి టెంజిన్.. అక్కడి 'మిరండా హౌస్ కాలేజీలో'లో సోషియాలజీలో మాస్టర్స్ పూర్తి చేసింది. అపై అక్కడే యూపిఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతూ.. వివిధ ప్రభుత్వ పరీక్షలు రాసేది.

**బైక్ రైడింగ్ అంటే ప్రాణం ....** ఈ ప్రయత్నాల్లో భాగంగానే.. అరుణాచల్ ప్రదేశ్ ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఆరోగ్య-ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం సంపాదించింది టెంజిన్. ఇలా కెరీర్‌లో స్థిరపడ్డాక తన అభిరుచులపై దృష్టి పెట్టాలనుకుందామె. నిజానికి ఆమెకు చిన్న వయసు నుంచి బైక్ రైడింగ్ అంటే ప్రాణం. సాధారణంగా బైక్‌లు, కార్ల గురించి ఎక్కువగా అబ్బాయిలే మాట్లాడుకోవడం చూస్తుంటాం. కానీ నాకూ చిన్న వయసు నుంచి వీటి గురించి మాట్లాడాలని, కొత్త విషయాలు తెలుసుకోవాలని అనిపించేది. అందుకే మా సోదరులు ఈ విషయాలు చర్చించినప్పుడల్లా నేనూ మధ్యలో కలగజేసుకునేదాన్ని. అలా తొలిసారి బైక్ నడిపిన నేను ఎప్పటికైనా నా కంటూ సొంత బైక్ ఉండాలని నిర్ణయించుకున్నా. అటు చదువుకుంటూనే, ఇటు బైక్ నడపడం నేర్చుకున్నా.. అంటోన్న టెంజిన్ బుల్లెట్ వంటి భారీ బైకులు, వేగంగా దూసుకెళ్లే స్పోర్ట్ బైక్‌లు నడవడంలో ప్రావీణ్యం సంపాదించుకుంది. ఆ రాష్ట్రంలోని దుకాటీ స్పోర్ట్స్ బైక్ నడపడంలో అనుభవజ్ఞురాలైన ఏకైక మహిళా బైకర్‌గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బైక్ నడపగలదు టెంజిన్.

**వ్యాపార ఆలోచన అలా....** ఇటలీ తన బైక్ రైడింగ్ నైపుణ్యాలతో మహిళా సాధికారతను చాటేలా పలు రేసుల్లోనూ పాల్గొన్న టెంజిన్.. గతేడాది మరో బైక్ యాత్రలో పాల్గొంది. ఇలా అనుభవజ్ఞులైన బైక్ రైడర్లతో పోటీ పడడం ఓ అద్భుతమైన అనుభూతి అని, ఫలితంగా వాళ్ల నుంచి మరిన్ని నైపుణ్యాలు నేర్చుకోగలుగుతున్నానని చెబుతోంది యువ బైకర్. అయితే తన బైక్ యాత్రల్లో భాగంగా ఓసారి అక్కడి గిరిజన గ్రామాల్ని సందర్శించింది టెంజిన్. ఈ క్రమంలో 'మోన్పా' తెగ ప్రజల్ని కలిసిన ఆమె.. వారి ఆచార వ్యవహారాల గురించి అడిగి తెలుసుకుంది. అంతేకాదు..వారి ఆహార్యాన్నీ దగ్గర్నుంచి గమనించింది. ఈ సమయంలోనే తన వ్యాపార ఆలోచనకు బీజం పడిందంటోంది టెంజిన్. 'మా రాష్ట్రంలోని ప్రముఖ గిరిజన తెగల్లో మోన్పా తెగ ఒకటి. వారి నిత్యం మెరూన్ రంగులో ఉండే సంప్రదాయ దుస్తులే ధరిస్తారు. అది చూసి నాకు విచిత్రంగా అనిపించడంతో.. అసలు ఎందుకిలా? అని మా అమ్మను అడిగాను. కానీ ప్రాచీన కాలంలో ఆ తెగలో నీలం రంగు దుస్తులు ధరించే వారని అమ్మ చెప్పింది. అప్పుడు అనిపించింది. మోన్పా తెగ వారకీ వారు ధరించే సంప్రదాయ దుస్తుల్ని విభిన్న రంగుల్లో అందించాలని! ఈ స్ఫూర్తి తోనే 2017లో 'ఒరోబూర్' పేరుతో దుస్తుల వ్యాపారం ప్రారంభించా.' అంటూ చెప్పుకొచ్చింది టెంజిన్.



**రంగులతో హంగులు...** షింకా అనే గౌన్, తో-డంగ్ అనే ఫ్రంట్ ఓపెన్ సిల్క్ స్కర్ట్, ఛుబా అనే వదులైన అవుట్‌ఫిట్.. ఇదీ మోన్పా తెగ మహిళల సంప్రదాయ వస్త్రధారణ. అయితే గత కొన్ని దశాబ్దాలుగా మెరూన్ కలర్‌నే ఎంచుకుంటోన్న ఆ తెగ మహిళల కోసం తన సంస్థ ద్వారా విభిన్న రంగుల్లో దుస్తులు రూపొందించడం మొదలుపెట్టింది టెంజిన్.

**యువతే.. మా లక్ష్యం .....** ఇలా దుస్తులే కాదు. కాలక్రమేణా హ్యాండ్‌బ్యాగ్స్, బెల్టులు, జ్యుయలరీ, ఇతర యాక్సెసరీస్‌కూ తన వ్యాపారాన్ని విస్తరించింది టెంజిన్. మా దుస్తుల తయారీలో ఆర్గానిక్ డైలు వాడుతున్నాం. స్థానికంగా ఉండే మహిళా నేత కార్మికులకు మా సంస్థ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం. కొంతమంది యువతులూ మా వద్ద డ్రస్ డిజైనింగ్ నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. వారికీ నైపుణ్యాలు నేర్పిస్తున్నాం. ఒక మా సంప్రదాయ దుస్తుల్ని మరింత విస్తరించడానికి వీటిని ఎగ్జిబిషన్లలో ప్రదర్శించడం, స్థానిక ఎన్జీవోలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం.. వంటి చేస్తున్నాం. త్వరలోనే మోన్పా సంప్రదాయ దుస్తులకు డిజిటల్ డిజైన్స్ ఎంబ్రాయిడరీతో హంగులద్దే ఆలోచనలో ఉన్నాం. ఇలా ఈ ఆధునిక హంగుల్ని జోడిస్తూ నేటి యువతను ఆకర్షించే ప్రయత్నం చేయాలన్నదే మా ఆశయం అంటూ చెప్పుకొచ్చిందీ ఫ్యాషన్ డిజైనర్. ❑

# గోళ్లనిలా కాపాడుకోండి !

అమ్మాయిలు తమ చేతులూ, గోళ్లూ.. కోమలంగా కనిపించాలని భావించినా, వాటిపై ఎలా శ్రద్ధ పెట్టాలో తెలియక సతమతమవుతుంటారు.



- నీళ్లల్లో ఎక్కువ సేపు నానినా, కఠిన రసాయనాలు, అధికవేడి వంటిచోట్ల పనిచేసినా త్వరగా విరిగిపోతుంటాయి. అందుకే ఈ పరిస్థితుల్లో కచ్చితంగా గ్లవుజులు వాడండి. గోళ్ల కొరికే అలవాటు ఉంటే మానుకోండి.
- గోరువెచ్చని నీళ్లల్లో కాస్త బేకింగ్ సోడా వేసి వేళ్ల తడిచేలా మునగనిస్తే.. మట్టితో పాటూ సూక్ష్మక్రిములూ పోతాయి.
- బేస్ కోట్ వేసి నెయిల్‌పాలిష్ వేసుకోవడం వల్ల రసాయనాల ప్రభావంతో మరకలు పడకుండా ఉంటాయి. రంగూ ఎక్కువకాలం మన్నికగా ఉంటుంది. మెరుపునీ ఇస్తుంది.
- చాలామంది నెయిల్‌పాలిష్‌ని పెచ్చులు పెచ్చులు కింద పీకుతుంటారు. దీనివల్ల గోళ్ల పైపొర దెబ్బతిని పాడవుతుంటాయి. రంగు పూర్తిగా తీశాకే.. మరో కోట్ వేయాలి తప్ప.. దానిమీదే మళ్లీ వేయొద్దు. ❑

# టమాటాలకు ప్రత్యామ్నాయంగా..

టమాటా వేయగానే కాస్త పులుపు తీపి మిక్సిర్‌లతో కూర రుచి అదిరిపోతుంది కదా. దాని ప్లేస్‌లో చింతపండును చక్కగా ఉపయోగించవచ్చు. అది టమాటకు బెస్ట్ ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు.

- అలాగే ఉసిరి కూడా మంచి పులుపు వగరుతో కూడిన స్వీట్‌ని అందిస్తుంది. దీనిలో ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. అంతేగాదు దీనిలో ఉండే ఎల్లాజిక్ యాసిడ్ కారణంగా క్యాన్సర్-నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఈ చిన్న ఆకుపచ్చ ఉసిరికాయ ఆకుపచ్చ టమాటాలను గుర్తుకు తెచ్చే పుల్లని రుచిని



కూడా కూరకు సరిపడగా పులుపు ఎక్కువ కాకుండా జాగ్రత్త పడితే ఆ కూర రుచి అదర్స్ అనే చెప్పాలి.

- మార్కెట్లో దొరికే టామాటో పేస్ట్‌తో కూడా ఆలోటును సులభంగా భర్తి చేసుకోవచ్చు. తాజా టమాటాలు అందుబాటులో లేనప్పుడూ, కొనలేని స్థితిలో ఇది మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి. ఇవి మార్కెట్లో కూడా సరసమైన ధరలోనే అందుబాటులో ఉంటాయి.
- ఇక రెడ్ బెల్ పెప్పర్ కూడా టమాటా మాదిరిగా కూరకు రుచిని ఇవ్వగలదు. పైగా కూడ మంచి కలర్‌ఫుల్‌గా కూడా ఉంటుంది.
- ఇంకోకటి ఆలివ్‌లు వీటిని ఉడికించి లేదా నేరుగా ఉపయోగించవచ్చు. పండిన ఆలివ్‌లు అయితే

అందిస్తుంది. గృహిణులు ఇలాంటి ప్రత్యామ్నాయ చిట్కాలతో టమాటాకు ప్రత్యామ్నాయంగా వాడటంతో పాటు కుటుంబసభ్యులందరికి ఆరోగ్యకరమైన భోజనం పెట్టినవాళ్లం అవుతాం. మహిళలు మేథస్సు మన సొంతం. తెలివిగా ఇలాంటి చిట్కాలతో పెరుగుతున్న ధరలకు చెక్ పెట్టేలా ఇలా ఇంటిని చక్కబెట్టుకోండి. ❑

# ముల్లంగి రోటీ

**నోటికి రుచిగా ఉండే ఆహారం కాకుండా పోషకాలు పుష్కలంగా ఉన్న ఆహారం ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది.** క్యాల్షియం శరీరానికి చాలా అవసరం, క్యాలరీలు కూడా అవసరమే, అయితే అవసరమైన దానికన్నా ఎక్కువైతే బరువు పెరుగుతారు. అందువల్ల క్యాల్షియం సమృద్ధిగా, క్యాలరీలు తక్కువగా ఉండే వంటకాలు ఎలా వండుకోవచ్చో చూద్దాం.



**ముల్లంగా నాచిన్ రోటీ : కావలసినవి :** ముల్లంగి తురుము- అరకప్పు, ముల్లంగి ఆకుల తురుము- అరకప్పు, రాగిపిండి-అరకప్పు, గోధుమపిండి- అరకప్పు, నువ్వులు-రెండు టీస్పూన్లు, వేయించిన జీలకర్ర - అరటీస్పూను, పచ్చిమిర్చి పేస్టు- టీస్పూను ఉప్పు-రుచికి తగినంత, నూనె-రోటీ వేయించడానికి సరిపడా.

**తయారీ :** ● నూనె తప్పించి మిగతా వాటన్నింటిని ఒక గిన్నె వేసి చపాతీ పిండిలా కలిపేసి పదినిమిషాలపాటు నానబెట్టుకోవాలి. ● నానిన పిండిని ఉండలు చేసుకుని రోటీల్లా వత్తుకోవాలి. ● బాగా వేడెక్కిన పెనం మీద పావు టీస్పూను నూనె వేసుకుంటూ రెండు వైపులా చక్కగా కాల్చుకోవాలి. ●.లైట్ బ్రైన్ కలర్‌లోకి కాలిన తరువాత వెంటనే సర్వ్ చేసుకోవాలి. ● ఇవి వేడిమీదే బావుంటాయి. చల్లారితే గట్టిబడతాయి. ❑

**చెలి చిట్కా**

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

**ఆధ్యాత్మికం**

# నిరుపమాన గురుభక్తి


వేద ధర్ముడనే ముని ఉండే వాడు. ఆయనకు ఎందరో శిష్యులుండేవారు. వారి గురుభక్తిని పరీక్షించాలని వేదధర్ముడు వారితో నా పూర్వ పాప ఫలంగా నేనొక కుష్టురోగిగా, కుంటివానిగా, గుడ్డివానిగా 21 సంవత్సరాలు జీవించాల్సి ఉంది. నేను కాశీలో ఆ కర్మను అనుభవించాలనుకొన్నాను. మీలో ఎవరు నాతోపాటు కాశీకి వచ్చి ఆ 21 సంవత్సరాలు నాతో ఉండి నాకు సేవచేయగలరు? అని ప్రశ్నించాడు. ఎవ్వరూ ధైర్యం చేయలేకపోయారు. దీపకుడనే ఒక శిష్యుడు మాత్రం సిద్ధమై ఆయన వెంట కాశీకి వెళ్ళాడు. వేద ధర్ముడు మణికర్ణికా ఘట్టంలో స్నానం చేసి కంబలాశ్వతర అను ప్రాంతంలో దీపకుడు నిర్మించిన కుటీరంలో నివశించసాగాడు. కుష్టురోగము, కుంటితనము, గుడ్డితనము ఆయనకు వచ్చాయి. శరీరమంతా పురుగులుపడి, కుళ్ళిపోయి కంపుకొట్టటం ప్రారంభించింది. దీపకుడు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆయనను శరీరాన్ని శుభ్రంచేసి, ఔషదాలను రాసేవాడు. భిక్షచేసి గురువుగార్కి ఆహారాన్ని తెచ్చి పెట్టేవాడు. ఎంతో ఆకలిగా ఉంది, ఎందుకురా ఇంత తక్కువ తెచ్చావు? అని గురువు విసుక్కొనేవాడు. ఎంత శ్రద్ధగా సేవలు చేసినా 'దుర్మార్గుడా! నీవు నన్ను నిర్లక్ష్యం చేస్తున్నావు. పీడిస్తున్నావు, వెళ్లిపో, అని కేకలు వేసేవాడు. అయినా దీపకుడు ఆ మాటల్ని లెక్కించక రెట్టింపయిన భక్తితో గురువును సేవించేవాడు. అతని గురుభక్తికి మెచ్చికాశీ విశ్వనాథుడే ప్రత్యక్షమై ఏదైనా వరం కోరుకో అన్నాడు. గురువుగార్ని సంప్రదించి కోరుతానన్నాడు దీపకుడు. గురువుగారూ! మీ వ్యాధి నయమయ్యేట్టు చేయమని కోరుదునా? అని గురువును అడిగాడు. వేదధర్ముడు కోపంతో, ఏమిరా నా సేవ చేయటం నీకు అంత కష్టంగా ఉందా? అని ప్రశ్నించాడు. అంతే దీపకుడు తన ప్రయత్నాన్ని విరమించుకొన్నాడు, విష్ణుమూర్తి ప్రత్యక్షమై నీ గురుభక్తికి మెచ్చాను. ఏదైనా వరం కోరుకో అన్నాడు. దీపకుడు ఆయనకు నమస్కరించి స్వామీ నా గురుభక్తి నిరంతరమూ వృద్ధి చెందేలా అనుగ్రహించు, అని కోరాడు, విషయం తెలిసి వేదధర్ముడు మెచ్చి చిరంజీవ నీవు కాశీలోనే నివశించు అష్టసిద్దులు నీకు వశమవుతాయి అని దీవించాడు. 'గురుర్బ్రహ్మా గుర్విష్ణు' అని శ్లోకాలు చెప్పి స్తుతించటం కాదు గురువుకు కావలసింది, నిజమైన సేవ. అదే నిజమైన గురుభక్తి.

-రాచమడుగు శ్రీనివాసులు.

# పెద్దవాళ్లతో అనుబంధాన్ని పెంచాలి..

**కొంతమంది మహిళలు ఇంట్లో** అత్తామామలతో మాట్లాడటానికి ఆసక్తి చూపించరు. తాను నిర్వర్తించాల్సిన బాధ్యతలను మాత్రం పూర్తి చేస్తారు. దీంతో పిల్లలు కూడా నాన్నమ్మ, తాతయ్యల దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు. ఇది సరైన పద్ధతి కాదంటున్నారు నిపుణులు. పెద్దవాళ్లతో పిల్లల అనుబంధాన్ని పెంచాలంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోంవర్క్, ట్యూషన్ అంటూ పిల్లలకు కనీసం ఆడుకోవడానికి సమయం దొరకడం లేదు. దీంతో నానమ్మ, తాతయ్యలతో ఎక్కువసేపు గడపడానికి ఆసక్తి చూపంచడం లేదు. ఇంట్లో అమ్మానాన్న పెద్దవారితో కలివిడిగా ఉండకపోవడంతో పిల్లలకూ ఆ అలవాటు రాదు. దీంతో పెద్దవాళ్లకు చేరువ కాలేరు.

**అనుబంధాన్ని..** పిల్లలకు ప్రతి రోజు ప్రత్యేకంగా ఉండేలా చూడాలంటే అమ్మానాన్నలు వారితో ఎక్కువ సమయం గడపాలి. అలాగే ఇంట్లో నాన్నమ్మ, తాతయ్యతో మాట్లాడటం అలవాటు చేయాలి. వయసుపైబడినవారి నుంచి పిల్లలకు ఎన్నో కొత్త విషయాలు తెలిసే అవకాశం ఉంది. వారి బాల్యంలోని విశేషాలు, జీవితానుభవాలను పిల్లలకు చెప్పించాలి. అవన్నీ వారికి వింతగా ఉన్నాకూడా సరదాగా అనిపిస్తుంది. వాళ్ల బిజీ రోజుల్లో పిల్లలకు పెద్దవాళ్ల ప్రేమ నుంచి దొరికే సాంత్వన మరెక్కడా లభించదు. అంతేకాదు, చిన్నారులు వారిని తమ స్నేహితులుగా భావించడం మొదలుపెడితే సమస్యలను స్వేచ్ఛగా నానమ్మతో పంచుకుంటారు. తాతయ్యకు తమ స్నేహితుల గురించి చెబుతారు. ఇవన్నీ పెద్దవాళ్లకి, పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. దీంతో పిల్లల మానసికా రోగ్యం మెరుగ్గా ఉంటుంది.



**వారెందుట..** తల్లిదండ్రులు తమ పెద్దవాళ్లతో ప్రేమగా నడుచుకోవాలి. వారి అవసరాలను తీర్చడంతోనే బాధ్యత తీరిందని భావించకుండా కాసేపైనా వారితో మాట్లాడటం అలవాటు చేసుకోవాలి. అలా వారిపట్ల అమ్మానాన్న వ్యవహరించే తీరుని పిల్లలు ఎప్పటికప్పుడు గుర్తిస్తుంటారు. దాంతో నానమ్మ, తాతయ్యలకు గౌరవమర్యాదలివ్వడం, ప్రేమించడం వంటివన్నీ నేర్చుకోవడం మొదలుపెడతారు. పెద్దవాళ్ల చిన్నచిన్న అవసరాలను పిల్లలకు అప్పజెప్పాలి. వారికి సమయానికి మందుల్వడం పిల్లల పనిగా అప్పజెప్పాలి. అలాగే అందరూ కలిసి కాసేపైనా మాట్లాడుకోవడం, ఇండోర్ గేమ్స్ ఆడుకోవడం వంటి ప్రోత్సాహపూరితమైన వాతావరణాన్ని పెద్దవాళ్లతో కల్పిస్తే చాలు. పిల్లలు వారితో కలిసిపోయి స్నేహంగా ఉంటారు. నాన్నమ్మ, తాతయ్యలపై ప్రేమనే కాదు, వారి మంచిచెడ్డల గురించి ఆలోచించడం మొదలుపెడతారు. ❑




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS: TELANGANA STATE: SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888, **AUTHORISED DEALERS: HYDERABAD: ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. All Loans & schemes are under the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.